ANDHRA JYOTI Vijayawada. Regd. No. M 543

★ · ★

Telephone 1743

122036
[redacted]

చందా రేట్లు

	పోస్టుద్వారా	పోస్టుద్వారా
	రు. న.పై.	రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఢిల్లీ "జూ" లో మరొక తెల్లపులి

న్యూఢిల్లీ, మార్చి 19...

ఢిల్లీ జంతుప్రదర్శనాలయానికి త్వరలో మరొక తెల్లపులి రానున్నది. దీనితో ఇక్కడి తెల్లపులుల సంఖ్య మొత్తం ఎనిమిది కాగలదు. మొత్తం ప్రపంచంలోనే తెల్లపులుల సంఖ్య డజనుకంటె ఎక్కువ లేదని అంచనా. త్వరలో రానున్న పులి తల్లిదండ్రుల పేర్లు మోహన్, సుకేశి.

సంపుటి 6 :: సంచిక 256 | విజయవాడ, మార్చి 20 1966 ఆదివారం | 10 పేజీలు :: 15 పైసలు

వ్యవసాయాభివృద్ధికి కావలసిన దిగుమతులకు ప్రాధాన్యం

వాణిజ్యమంత్రి శ్రీ షా వెల్లడి

వర్ధమానదేశాల వాణిజ్యాన్ని ప్రోత్సహించవలసిందిగా పాశ్చాత్య రాజ్యాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19—

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్ షా నేడిక్కడ ఏర్పాటుచేయబడిన ఎగుమతి, దిగుమతి సలహాసంఘ సమావేశంలో మాట్లాడుతూ పరిశ్రమలకు కావలసిన నిర్మాణ పరికరాలు, ముడిసరుకులు, విడిభాగాలు లభించగలవని అన్నారు. కాని వ్యవసాయం, తోటలపెంపకం, గనులు, మత్స్య పరిశ్రమకు కావలసిన పరికరాల దిగుమతికి ప్రత్యేక ప్రాముఖ్య మివ్వడం జరుగుతుందని అన్నారు.

మన ఎగుమతుల సంపాదన, విదేశవచ్చునని అయన అన్నారు. విదేశమారకసహాయం మేరకు దిగుమతులను అమలుకాన్ని వారేవారు దాంలో అత్యధికభాగం ఎగుమతులద్వారా సంపాదించాలిగి వుండాలని అయన అన్నారు. యుగోస్లావియాలో కూడా ఇదే విధానం అమలులో ఉందని అయన అన్నారు.

ప్రస్తుతం ఎగుమతులకు ఇచ్చిన అనేక అవకాశాలను ఉపయోగించుకోవాలనిఆయన విజ్ఞప్తి చేశారు. దేశం అత్యంత క్లిష్టపరిస్థితిలో వున్నదని. విదేశమారకం కొరత గొంతకాలం వరకు ఉంటుందని అయన అన్నారు.

ఒకవైపు అంత విశాలభాగం కలిగి అభివృద్ధిచెందుతున్న దేశాన్ని ఎదుర్కొనే సమస్యలు అంత తేలికగా పరిష్కారంకావని శ్రీ షా అన్నారు.

దేశంలోని అన్ని వర్గాలు సమైక్యంగా కృషిచేస్తే దారిద్ర్యం, వెనుకబడినతనంమీద యుద్ధం సాగించే యుద్ధంలో విజయం సిద్ధించగలదని అయన అన్నారు.

పాకిస్తాన్‌తో వచ్చిన యుద్ధంవల్ల అదేవిధంగా మనం చేస్తున్న ఎగుమతులలోనేగాక, అఫ్ఘనిస్థాన్, ఇరాన్, ఇరాక్ దేశాలకుమనం చేస్తున్న ఎగుమతులుకూడా స్థంభించిపోయాయని అయన అన్నారు.

వస్తువుల వారీగా ఈ క్రిందివాటి ఎగుమతులు తగ్గిపోయాయి: పంచదార, తేయాకు, కాఫీ, బియ్యం వస్త్రవాన్నాలు, ముడిపొగాకు, యూనె విత్తులు, వెజిటబుల్ ఆయిల్స్, అల్ సీల్క్ దుడికొయ్య, బొగ్గు, మాంగనీసు, పెట్రోల్ మాంగనీసు, చేనేత దుస్తులు మొదలైనవి.

అయితే కొన్ని వస్తువుల ఎగుమతి కూడా పెరిగిందని అయన అన్నారు. జనవనరవస్తువులు, సుగంధ ద్రవ్యాలు, జీవవస్తువు, నేత వస్త్రాలు, ఇనుము ఉక్కు వస్తువులు, ఇంజనీరింగ్ వస్తువులు, రసాయనిక, అనుబంధ ఉత్పత్తుల ఎగుమతులు పెరిగాయి.

అభివృద్ధిచెందిన దేశాలు వర్ధమాన దేశాలకు అత్యంత ముఖ్యమైన ఎగుమతులపై నిబంధనలు విధించవద్దని శ్రీ షా విజ్ఞప్తి చేశారు.

టారిఫ్ (ఎగుమతి-దిగుమతి) అడ్డుకులు తొలగించడానికి బహుళరాజ్య సమితి దోహదం చేయవలసిందిగా శ్రీ షా ఆభ్యర్థించారు.

వర్ధమాన దేశాలకు లాభదాయకంగా ఉండే ఎగుమతి నిబంధనలను ఏర్పరచవలసిన అవసరాన్ని త్వరగా పరిశీలించాలని అయన అన్నారు.

దిగుమతి చేసుకుంటున్నామని అయన అన్నారు.

వ్యతికల యజమానులే న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీలను స్థాపించడానికి ముందుకువస్తే ప్రభుత్వం హర్షించగలదని, అటువంటి వారికి మామూలు మార్గాలలో తగు సహాయాన్ని అందచేయడం జరుగుతుందని అయన అన్నారు.

అమెరికా దాడి జరుపవచ్చునని పీకింగ్ భీతి

వాషింగ్టన్, మార్చి 19— అణ్వాయుధాలతో అమెరికా తనపై మెరుపుదాడి జరుపవచ్చున్న భయంతోనే చైనా అణ్వాయుధాల ఉత్పత్తికి పూనుకొనడం జరుగుతున్నదని అమెరికన్ నిపుణుడు ప్రొఫెసర్ నార్టన్ హాల్వెరిన్ పేర్కొన్నారు.

చైనా అణ్వాయుధశక్తి అభివృద్ధిపట సమగ్ర పరిశీలన జరిపిన ప్రొఫెసర్ హాల్వెరిన్ సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం ఎదుట సాక్ష్యమిస్తూ అణ్వస్త్ర యుద్ధాన్ని చైనా కోరక పోయినా, అమెరికా దాడి జరుపవచ్చున్న భీతితోనే అణ్వస్త్రశక్తిని పెంపొందించుకుంటున్నదని అన్నారు.

నియంత్రణం యుద్ధం పరిణతంగా అమెరికా చైనాపై దాడి జరపడం అత్యంత సంభవమని చైనావారు భావిస్తున్నట్టు ఈయన పేర్కొన్నారు



ఢిల్లీలో లేడీహార్డింజ్ మెడికల్‌కాలేజీ స్వర్ణోత్సవాలను ప్రారంభించడానికి వస్తున్న రాష్ట్రపతి రాధాకృష్ణన్

జూన్ నాటికి ఎనిమిది నూలుమిల్లులప్రారంభం

తృతీయప్రణాళికా కాలంలో 21 లైసెన్సులు జారీచేసినట్టు ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

రాబోయే సంవత్సరం మధ్యకాలంనాటికి మరి ఎనిమిది నూలుమిల్లులు ఉత్పత్తి ప్రారంభించగలవని భావిస్తున్నట్టుగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనసభలో నేడు చెప్పారు.

మూడవ ప్రణాళికాకాలంలో నూలుమిల్లు ప్రారంభించడానికి 21 లైసెన్సులు జారీ చేయడం జరిగిందని, ఏడు మిల్లులు అప్పుడే ఉత్పత్తిచేయడం ప్రారంభించాయని శ్రీ వి ఓ సత్యనారాయణరాజు ప్రశ్నకు సమాధానం చెప్పుతూ అయన అన్నారు. మరి ఎనిమిది మిల్లులు ఈ సంవత్సరం ఉత్పత్తి ప్రారంభించగలవని భావిస్తున్నట్టుగా కూడా అయన చెప్పారు ఒక లైసెన్సు లైసెన్సుదారులు వదలుకున్నారని, రెండు లైసెన్సులను రద్దుచేయవలసిందిగా కేంద్రానికి ప్రభుత్వం సిఫారసుచేసిందని అయన అన్నారు.

పై మూడింటి స్థానే నెల్లూరు జిల్లాకు రెండు, తూర్పుగోదావరి జిల్లాకు ఒకటి చేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిందని ముఖ్యమంత్రి చెప్పారు. శ్రీ బి ఎస్ వెంకటరామ్ (మద్రాసు), శ్రీ విజేతానంద, శ్రీ జి. పెంకటరెడ్డి, దరఖాస్తులను సిఫారసు చేయడం జరిగిందన్నారు.

సిమెంటు ఫ్యాక్టరీలకు అనుమతి

కడప జిల్లాలో సిమెంటు ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి ఇద్దరు దరఖాస్తుదారులకు అనుమతిఇవ్వడం జరిగిందని శ్రీ వి. రాజగోపాల్ నాయుడు తదితరులు అడిగిన ప్రత్యేక ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హిందూస్థాన్ సుపర్స్ లకు ఈ అనుమతి ఇవ్వడం జరిగింది. వీటి మొత్తం ఉత్పత్తిశక్తి రెండు లక్షల టన్నులు.

ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో 17 పరిశ్రమలు ప్రారంభమైనాయని, మరి 15 పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించవచ్చునని ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానం చెప్పారు. పరిశ్రమల జాబితాను అయన సభవారి యెదుట వుంచారు.

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పనందినవారు అమెరికన్ సంస్థతో తమ సహకారానికి సంబంధించిన ఒప్పందానికి త్వరలోనే తుదిరూపు ఇవ్వగలమని తనకు హామీ ఇచ్చినట్టు అనుబంధప్రశ్నలకు సమాధానంగా శ్రీబ్రహ్మానందరెడ్డి చెప్పారు కంపెనీ యజమాని శ్రీ భూపాల్ ప్రసాద్ త్వరలోనే అమెరికా వెళుతున్నారని అయన చెప్పారు.

హైదరాబాద్‌లోని నేషనల్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులకు తక్కువ రకం ప్రత్తి కొనడం వల్ల 1962-63 సంవత్సరంలో 4 లక్షల రూపాయలకు పైగా నష్టం వచ్చిందని శ్రీ కె రామచంద్రారెడ్డి, శ్రీ పూల సుబ్బయ్యలకు ముఖ్యమంత్రి చెప్పారు.

పైవ్యవహారానికి స్పిన్నింగ్ మాస్టర్ బాధ్యుడని వివరంగా తేలినట్టుగా అయన చెప్పారు. నిర్వాకి బాధ్యుడయిన స్పిన్నింగ్ మాస్టర్‌పైన, బాధ్యతగల తదితరులపైన చర్యతీసుకోవడం జరగుతుందని కూడా అయన చెప్పారు.

ఇండియాకు ఆస్ట్రేలియా గోధుమలు

మార్చిలో 70 వేల టన్నులు దిగుమతి అయినట్టు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19—ఆస్ట్రేలియా రాయబార కార్యాలయం నేడిక్కడ విడుదలచేసిన ఒక పత్రికాప్రకటన ప్రకారం మార్చి నెలలో 70 వేల టన్నుల గోధుమలు ఆస్ట్రేలియా నుంచి ఇండియాకు దిగుమతి అయినట్టు తెలుస్తున్నది.

మిగిలిన 30,40 వేల టన్నుల ఆస్ట్రేలియా గోధుమలు కప్పు నెలలో ఓడలకు నింపడం జరగుతుందని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఇండియాకు అత్యవసర ఆహార సహాయంక్రింద అంతర్జాతీయంగా జరుగుతున్న కృషికి ఆస్ట్రేలియా చేస్తానన్న 4.25 కోట్ల రూపాయల గోధుమల సహాయంలో పెద్ద మొత్తం వచ్చినట్టేనని తెలుస్తున్నది.

యర్రగుంట్లలో మరొక సిమెంటు ఫ్యాక్టరీ

చతుర్థ ప్రణాళికలో స్థాపన జరుగగలదని కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

చతుర్థ ప్రణాళికా కాలంలో దక్షిణాదిన ప్రభుత్వరంగంలో స్థాపించదలచిన రెండు సిమెంట్ ఫ్యాక్టరీలలో ఒకదానిని కడప జిల్లా యర్రగుంట్లలో స్థాపించడం జరుగుతుందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య నేడిక్కడ అన్నారు.

రెండవ ఫ్యాక్టరీని మైసూరు రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లాలోవున్న నెడెం వద్ద నెలకొల్పడం జరుగుతుందని కూడా శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

చతుర్థ ప్రణాళికా కాలంలో మొత్తం నాలుగు సిమెంటు ఫ్యాక్టరీల స్థాపన జరుగగలదని, సిమెంటు కార్పొరేషన్‌కు 80 కోట్ల కేటాయింపు లభించగలదని ఆశించినా ప్రస్తుతం 20 కోట్లు మాత్రమే లభించే సూచనలు కన్పిస్తున్నాయని అయన పేర్కొన్నారు. ఈ నాలు సిమెంటు ఫ్యాక్టరీలను సిమెంటు కార్పొరేషన్ నిర్మించగలదని అయన అన్నారు.

ఈ సంవత్సరంలో సిమెంటు పై నియంత్రణ తొలగించినప్పటినుంచీ దాని ధర విషయంలో కాని, సంపత్తి విషయంలో కాని సిమెంటు వంటి సామాగ్రులు రాలేదని వంజీ, ధరల విషయాలను క్రమబద్ధం చేయడానికి సిమెంటు పరిశ్రమలే ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నారని, మూడు నెలల అనంతరం పరిస్థితిని సమీక్షించడం జరుగుతుందని అయన అన్నారు. ప్రస్తుతం సాలీనా 120 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతున్నదని, వచ్చేసెప్టెంబర్ నాటికి మరొక పదిలక్షల టన్నులమేరకు ఉత్పాదక శక్తి పెంపొందడంతో సిమెంటు సరఫరా మెరుగుపడగలదని అయన అన్నారు.

న్యూస్‌ప్రింటు ఉత్పత్తి

ప్రభుత్వం ఏర్పాటుచేయనున్న పేపర్ పల్ప్ కార్పొరేషన్ వచ్చేఏప్రిల్ ఒకటవతేదీన ఏర్పడుతుందని కూడా సంజీవయ్య అన్నారు. ఈ కార్పొరేషన్ ప్రారంభ పెట్టుబడి 45 కోట్లు వుండగలదని దేశంలో న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీల స్థాపనావకాశాలను పరిశీలించిన అమెరికన్ నిపుణుల ఉత్తరప్రదేశ్‌లో కాని, మధ్యప్రదేశ్ కాని ఒక ఫ్యాక్టరీని నిర్మించవచ్చునని సిఫారసుచేశారని సంజీవయ్య అన్నారు.

దేశంలో న్యూస్ ప్రింటు అవసరాలు నానాటికి పెరిగి పోతున్నవని, చతుర్థ ప్రణాళికాంతం నాటికి సాలీనా 3 లక్షల టన్నుల న్యూస్ ప్రింట్ అవసరం కాగలదని అయన అన్నారు.

ప్రస్తుతం నేపా మిల్సులో 30 వేలటన్నుల న్యూస్ ప్రింటు మాత్రం ఉత్పత్తి అవుతున్నదని సుమారు 9 కోట్ల రూపాయల ఇచ్చుతో లక్ష టన్నుల న్యూస్‌ప్రింటును శ్రీ సంజీవయ్య వివరించారు.

"ఎన్నికలు దగ్గిరపడుతున్నాయిగా, మరి! ఆ!"

నవీన పద్ధతులద్వారా అధికోత్పత్తికి కృషి

తణుకులో జరిగిన రైతులసభలో కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) తణుకు, మార్చి 19—

రైతులు సాంప్రదాయక వ్యవసాయ పద్ధతులకు స్వస్తిచెప్పి, నవీన పద్ధతులను అవలంబించడం ద్వారా అధికోత్పత్తికి కృషి చేయవలసిందిగా కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడిక్కడ రైతులకు ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సత్వర వ్యవసాయ విప్లవం కొనసాగుతున్నదని, యువజనులు విప్లవ ద్వజాన్ని చేబూని ఆహార రంగంలో త్వరితగతిని విజయం సాధించాలని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ఉద్బోధించారు.

విద్వంసక కార్యకలాపాలవల్ల సమస్యలను పరిష్కరించజాలమని, రాజకీయ పక్షాలు, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించుకొని సంఘటితంగా దేశాభివృద్ధికి కృషి చేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

అమెరికా మన దేశానికి ఎల్లకాలం ఆహారధాన్యాలను సరఫరాచేస్తుందని భ్రమించడం శ్రేయస్కరంకాదని, ఇంకాఅయిదారు సంవత్సరాల కాలానికి అమెరికాలో కూడా ఆహారధాన్యాలు మిగులు వుండకపోవచ్చునని అయన సూచించారు. అప్పటికి కూడా మన దేశం ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించకుండా ఆహారధాన్యాలకు అమెరికాపై ఆధారపడివుంటే దేశంలో విషమ పరిణామాలు సంభవించగలవని శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

కావున మన రైతులు సాంప్రదాయక వ్యవసాయ పద్ధతులకు స్వస్తిచెప్పి, ఆధునిక పద్ధతులు నవలంబించి అధికోత్పత్తికి కృషి చేయవలసిందిగా శ్రీ సుబ్రహ్మణ్యం రైతులకు విజ్ఞప్తిచేశారు.

రైతుల మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా అన్నారు. శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు ప్రభుత్వంలో మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యానికి స్వాగతం చెప్పారు సభికులకు శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్ స్వాగతం చెప్పారు. శ్రీ పట్టాభి రామారావు ప్రభృతులు సభకు హాజరయ్యారు.

అధికోత్పత్తి నిచ్చే మేలిరకం వంగడాలు తైచుంగ్ నేటివ్-1 సాగుబడి చేసిన పొలాలను రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి వెంటరాగా కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పరిశీలించారు.

పానిపట్‌లో ప్రశాంత పరిస్థితి

సామరస్య స్థాపనకు అన్ని పార్టీల హామీ

పానిపట్, మార్చి 19— పానిపట్ పట్టణంలో నిన్న పూర్తి ప్రశాంత పరిస్థితులు ఏర్పడ్డాయి.

అన్ని పార్టీల ప్రతినిధులు అంబాలా డివిజన్ కమిషనర్ శ్రీ ఎ. యన్. కాళ్యన్‌ను కలుసుకొని పట్టణంలో సామరస్య పరిస్థితులను నెలకొల్పడానికి తమ సహకారాన్నిస్తామని హామీ ఇచ్చారు!

ఈ ప్రతినిధులందరూ పట్టణంలోని బజార్లన్నీ తిరిగి దుకాణాదారులను కొట్లు తెరవవలసిందిగా ప్రోత్సహించారు. వీరిలో జనసంఘ కార్యకర్తలు కూడా ఉన్నారు.

పంజాబ్ గవర్నర్ శ్రీ ఉజ్జల్ సింగ్ కూడా నిన్న దుర్ఘటనలు జరిగిన ప్రాంతాలను సందర్శించారు. పరిస్థితులను స్వయంగా తెలుసుకోడానికి అయన అనేక మంది ప్రముఖ పౌరులను కలుసుకొని సంప్రతించారు.

శ్రీశైలం ప్రాజెక్టు కింద మునిగేభూములసమస్య

రైతులకు ప్రత్యామ్నాయపు ఏర్పాట్లను కనిపెట్టి పరిశీలిస్తున్నదని మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

శ్రీశైలం ప్రాజెక్టు కింద నీట మునిగే భూములకు కర్నూలు జిల్లా తుమ్మలూరు గ్రామస్తులకు తగిన నష్టపరిహారం ఇవ్వకపోతే వారు సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగలరని నేషనల్ డెమొక్రాట్ సభ్యుడు శ్రీ పి వెంకటకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని నేడు హెచ్చరించారు.

శాసనసభలో పై విషయానికి సంబంధించిన కాల్ అటెన్షన్ తీర్మానంపై అయన వివరించారు. తగు విధంగా లేనందున ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారాన్ని స్వీకరించడానికి రైతులు నిరాకరించడం జరిగిందని అయన అన్నారు.

ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఆ నష్టపరిహారం నిర్ణయించారని ముఖ్యమంత్రికి బదులుగా శ్రీ ఎ. బలరామరెడ్డి సమాధానం చెప్పారు, భూమి నీటమునగనున్న రైతులకు ప్రత్యామ్నాయ భూములను చూపించే సమస్యను ఒక సంఘం పరిశీలిస్తున్నదని అయన అన్నారు.

మరింత సమాచారం అందచేయడానికి సభలో ముఖ్యమంత్రి ఉండాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు, శ్రీతెన్నేటి విశ్వనాథం కోరారు. గ్రామస్తుల సాధకబాధకాలను కూడా వివరించడానికి అవకాశం ఉండేదన్నారు.

సరకుల విడుదలకు పాకిస్తాన్ సమ్మతి

న్యూఢిల్లీ మార్చి 19—గత సంవత్సరం జరిగిన ఇండో-పాక్ పోరాట సమయంలో తాను స్వాధీనం చేసుకున్న ఇండియా సరకులను విడుదలచేయడానికి పాకిస్తాన్ అంగీకరించినట్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న వెల్లడించారు.

ఈ సరకుల విడుదలకు సంబంధించిన వివరాలను దూరపెట్టడం జరుగుతున్నదని అయన అన్నారు.

1966 మార్చి 20 ఆదివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ చతుర్దశి
చతుర్దశి: పూర్తి. శతభిషం: రా॥ 10.48
వర్జ్యం: తె॥ 5.55 మంచి

● ● ●

1966 మార్చి 21 సోమవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ చతుర్దశి
చతుర్దశి: ఉ॥ 8.08 పూర్వాభాద్ర: రా॥ 1.30
శేష వర్జ్యం: ఉ॥ 7.42 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

పంజాబ్ విభజన

పంజాబ్ సమస్యపై పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫారసు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసినదానికంటె విస్పష్టంగా, నిర్ద్వంద్వంగా వుంది. పంజాబ్‌ను భాషాప్రయుక్త ప్రాతిపదికపై విభజించడం ఆ రాష్ట్ర ప్రజలకు, దేశానికి కూడా ప్రయోజనకరమని పార్లమెంటరీ కమిటీ సూచించింది.

అంతేకాకుండా, విభజన ఏ విధంగా జరగాలో కూడా అది స్పష్టంగా నిర్వచించింది. దీని ప్రకారం అధిక సంఖ్యాకులు పంజాబీ భాష మాట్లాడే జిల్లాలతో, ప్రాంతాలతో పంజాబీ రాష్ట్రాన్ని ఏక భాషారాష్ట్రంగా నిర్మించాలి. అలా పోగా మిగతా ప్రాంతంలో కొన్ని కొండజిల్లా లున్నాయి. ఇవి హిమాచలప్రదేశ్‌ను ఆనుకొని వుండడమేకాక, దానితో భాషా సంస్కృతులరీత్యా సన్నిహితత్వం కలిగివున్నాయి. వాటిని హిమాచల ప్రదేశ్‌లో కలిపివేయాలి. ఇకపోతే మిగిలిన హిందీ భాషా ప్రాంతాలతో, జిల్లాలతో హరియానా రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలి.

పంజాబీ రాష్ట్రంలో ఏయే జిల్లాలు, ప్రాంతాలు చేరాలి అనేది నిర్ణయించడం కష్టమేమీ కాదు. పంజాబీ, హిందీ ప్రాంతాలుగా పంజాబ్ ఇదివరకే రెండు భాగాలుగా వ్యవహరిస్తున్నది. రెండు ప్రాంతాలకు రెండు ప్రాంతీయ సంఘాలిదివరకే ఏర్పడి పనిచేస్తున్నాయి. ఇదే ప్రాతిపదికపై పంజాబీ ప్రాంతాలను విడదీయాలని పార్లమెంటరీ కమిటీ సూచించింది. ప్రాంతీయ సంఘాల ప్రాతిపదిక ఇదివరలో అందరు అంగీకరించినదే కనుక, దీనికి కొత్తగా ఎవరూ అభ్యంతరం చెప్పవలసిన పనిలేదు. ఇంకా సరిహద్దులను సర్దుబాటు చేసుకోవలసివుంటే దానికై నిపుణుల బృందాన్ని నియమించాలనికూడా కమిటీ సూచించింది.

కమిటీ చేసిన సిఫారసులు ఏ విధంగా చూసినా హర్షించదగినవే. భాషాప్రాతిపదికపై పంజాబును విడిగొట్టవలసిన అవశ్యకతను కమిటీ స్పష్టతకరంగా రూపించింది. దేశంలో దాదాపు రాష్ట్రాలన్నిటికి భాషా ప్రాతిపదిక వుండగా పంజాబీకిమాత్రం ఎందుకుండరాదు? పంజాబును పునర్విభజించడంవల్ల దేశ రక్షణ బలహీనపడుతుందనే వాదంలో పసలేదని, కొత్తగా ఏర్పడే రెండు రాష్ట్రాలు ఆర్థికంగా స్వయంపోషకం కాజాలవనే వాదంకూడా అంతేనని కమిటీ త్రోసిపుచ్చింది.

పంజాబీ మాట్లాడేవారిలో శిక్షులే అధిక సంఖ్యాకులు కనుక, పంజాబీ రాష్ట్రంలో వారిదే పైచెయ్యి కాగలదన్న మాట నిజమే. అయినా, అంతమాత్రాన భయపడవలసిన దేమీలేదు. దేశభక్తిలో శిక్షులు మరే మత వర్గానికి తీసిపోరని ఇదివరలో పెక్కుసార్లు నిరూపితమైంది; ఇటీవలి ఇండో-పాక్ యుద్ధంలో మరొకసారి రుజువైంది. అందుచేత కొత్త రాష్ట్ర నిర్మాణంవల్ల దేశరక్షణకు కొత్తగా సంభవించే బలహీనత ఏమీ లేదు. అలాగే ఆర్థిక స్వయంపోషకత్వ విషయం కూడా. దేశంలో ఏ రాష్ట్రం కేంద్రంపై ఆధారపడకుండా స్వయంపోషకంగా లేదు. ఇది పంజాబుకుకూడా వర్తిస్తుంది. అంతేకాక ఆర్థికంగా మిగతా రాష్ట్రాలకంటె చాలా అభివృద్ధి చెందివున్న పంజాబును విభజించినా, దాని ఆర్థిక సౌష్ఠవం భగ్నమవుతుందని ఆందోళన పడనవసరంలేదు.

ఏమైనా, ఇవన్నీ కేవలం వాదంకోసం చేసే వాదాలే. ఇవన్నీ అలావుంచినా, ప్రస్తుతం పంజాబ్ విభజన దేశ శ్రేయస్సుకు అత్యవసరం కావడంవల్లనే, దాన్ని మరి వాయిదావేయడానికి వీలులేకపోవడంవల్లనే ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. ఇప్పటి వరకు ఈ సమస్య ప్రధానంగా భాషా విభేదాల సమస్యగానే వుంది. జనసంఘ్ మినహా మిగతా రాజకీయ పక్షాలన్నీ దీన్ని ఆ దృష్టితోనే పరిగణిస్తున్నాయి. దీన్ని వాయిదా వేస్తే, లేదా నిరాకరిస్తే, తప్పక మత విభేదాల సమస్యగా మారిపోయే ప్రమాదం ఏర్పడింది. దాన్ని వారించడానికే ఇటువంటి నిర్ణయం తీసుకోవలసి వచ్చింది.

కేంద్ర ప్రభుత్వంకూడా త్వరలో కొత్త రాష్ట్రాల నిర్మాణంపై నిర్ణయం ప్రకటిస్తుందని ఆశించవచ్చు. ఈలోగా పంజాబ్‌లో ఏర్పడిన ఉద్రిక్తత తొలగాలి. ఇప్పటికే చాలా జనష్టం, ఆస్తుల నష్టం జరిగిపోయాయి. పాని పట్‌లో ముగ్గురు కాంగ్రెసువాదుల సజీవ దహనం దేశాన్ని విభ్రాంతపరచింది. ఇదే ఉద్రిక్త పరిస్థితి కొనసాగితే మరెన్ని దుష్పరిణామాలు వాటిల్లుతాయో ఎవరూ చెప్పలేరు. కొత్తరాష్ట్రాన్ని సత్వరమే నిర్మించాలంటూ సంత్ ఫతేసింగ్ పైకి బింకంగా ఏ ప్రకటనలు చేసినా ఆయన ఆసలుకోర్కె నెరవేరుతున్నందున ఆయనవర్గం మొత్తంపై సంతృప్తి పడింది. కాని జనసంఘ్ నాయకుడు శ్రీ యజ్ఞదత్ శర్మ ఇంకా నిరాహారదీక్ష కొనసాగించడం ఆందోళనకర మవుతున్నది. ఉభయ భాషా వర్గాలకు, మతవర్గాలకుకూడా న్యాయం చేస్తున్న నిర్ణయాన్ని అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా సమర్థిస్తుండగా, ఒక్క జనసంఘ్ మాత్రమే ఎందుకు వ్యతిరేకించాలో బోధపడడంలేదు. దేశంలో మత సామరస్యం దృష్ట్యా ఆ పార్టీకూడా తన అసమ్మతిని ఉపసంహరించుకోవడం శ్రేయస్కరం.

మద్రాసులో ఆంధ్ర బియ్యం

నిరుడు అనుకొన్న ప్రకారం సప్లయి కాలేదట

మద్రాసు, మార్చి 19— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కిందటి సంవత్సరం మద్రాసు రాష్ట్రానికి ఒక లక్ష టన్నుల బియ్యాన్ని సప్లయి చేయడానికి అంగీకరించి, 58,000 టన్నుల సరకును మాత్రమే అందజేసిందని ఆహార మంత్రి శ్రీ వి రామయ్య నేడు మద్రాసు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

అనావృష్టికి గురికావడంవల్ల మిగిలిన బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సప్లయి చేయలేక పోయిందని ఆయన అన్నారు.

అనుకున్నమేరకు బియ్యం సప్లయిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడిచేయడం ఒప్పుకుమని భావించి, అంతటితో ఆ వ్యవహారాన్ని మద్రాసు ప్రభుత్వం ముగింపజేసిందని శ్రీ రామయ్య వివరించారు.

రైస్‌మిల్లింగ్ నిబంధనలను శక్తివంతంగా అమలుపరచడానికి ప్రభుత్వం తగుచర్యలను తీసికొంటున్నదని ఆయన తెలిపారు.

పీరంపల్లి ప్రాజెక్టు

హైదరాబాద్, మార్చి 19—నిజామాబాద్ జిల్లా, ముదునూరు తాలూకాలో పీరంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పనుల నిమిత్తం 9,20,800 రూపాయల ఇన్పుక ప్రతిపాదన మంజూరు చేసింది.

సుబాంద్రియోస్థానంలో డాక్టర్ ఆడమ్‌మాలిక్

ఇండోనేసియా తాత్కాలిక విదేశాంగమంత్రిగా నియామకం: జనరల్ సుహార్తో ప్రకటన

సింగపూర్, మార్చి 19—

డాక్టర్ సుబాంద్రియో స్థానంలో డాక్టర్ ఆడమ్‌మాలిక్

ఇండోనేసియా తాత్కాలిక విదేశాంగ మంత్రిగా నియమితులైనట్లు సైనిక నాయకుడు జనరల్ సుహార్తో ప్రకటించారు.

డాక్టర్ ఆడమ్‌మాలిక్ ఉపప్రధాన మంత్రి కమ్యూనిస్టు వ్యతిరేకి అని ప్రతీతి. ఒప్పరాత్రి జనరల్ సుహార్తో అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం డాక్టర్ మాలిక్ నియామకం వార్తను సుహార్తో ప్రెసిడెంట్ సుకర్నో తరపున ప్రకటించారు.

ఇండోనేసియాలో సర్వాధికారాలను జనరల్ సుహార్తో స్వీకరించిన సూచనలు కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. అయితే జకార్తాలో వార్తాసంబంధాలు విచ్ఛిన్నమైన పరిస్థితిలో దీనికి సంబంధించిన వివరాలు తెలియరావడం లేదు.

పర్యవసానంగానికి వచ్చిన మంత్రులలోని ముఖ్యులతో సమావేశం జరిపి తాత్కాలిక మంత్రివర్గాన్ని జనరల్ సుహార్తో నియమించారు. దీనిలో డాక్టర్ ఆడమ్‌మాలిక్ డిప్టీ ప్రధాని గా, విదేశీవ్యవహారాల శాఖ మంత్రిగా, ఉపప్రధానులు డాక్టర్ జహ్రీ, డాక్టర్ ఫారిడ్, తోగ్గజకార్తా మేయర్ వున్నారు.

అయితే ఈ సమావేశంలో ప్రెసిడెంట్ సుకార్నో పాల్గొన్న, లేదు తెలియరాలేదు.

చండీఘర్‌లో పడగడ్లవాన

చండీఘర్, మార్చి 19— నిన్న మధ్యాహ్నం చండీఘర్, పరిసర ప్రాంతంలో పెద్ద వడగండ్లవాన కురిసి ది. తరువాత విపరీతంగా వర్షం కురిసింది.

పల్లపు ప్రదేశాలన్నీ జలమయమయ్యాయి.

ప్రధానివద్దకు యూనివర్సిటీ బోర్డు ప్రతినిధివర్గం

యూనివర్సిటీల స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19— భారత, సింహళ అంతర్ యూనివర్సిటీ బోర్డు తరపున ఒక ప్రతినిధివర్గం నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని యూనివర్సిటీల స్వయంనిర్ణయ ప్రతిపత్తినివరిరక్షించవలసిన ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక మెమోరాండాన్ని సమర్పించింది.

ఈ ప్రతినిధి వర్గంలోఅయిదుగురు వైస్ ఛాన్సలర్లు డాక్టర్ సి పి. రామస్వామి అయ్యర్ (అన్నామలై) డాక్టర్ పి డి. దేశ్‌ముఖ్ (ఢిల్లీ) డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి ముదలియార్, డాక్టర్ ఫాకర్‌సే (ఎస్. ఎన్. డి. టి. బొంబాయి). డాక్టర్ టి. ఎస్. రెడ్డి (ఉస్మానియా). వీరితోపాటు అంతర్ యూనివర్సిటీ బోర్డు కార్యదర్శి డాక్టర్ అమరిక్ సింగ్ కూడా ఉన్నారు.

వివిధ రాష్ట్ర శాసన సభలలో యూనివర్సిటీల చట్టాలను మార్చడానికి గత కొద్ది మాసాలలో జరిగిన ప్రయత్నాల దృష్ట్యా ఈ విషయం ప్రాముఖ్యాన్ని వహించిందని ఆ మెమోరాండంలో వారు తెలియపరచారు. కొన్ని సందర్భాలలో ఈ యూనివర్సిటీ సవరణ చట్టాలు యూనివర్సిటీల స్వతంత్ర ప్రతిపత్తికి భంగం వాటిల్లజేసి అది పరిపక్వతంగా పనిచేయడానికి అవరోధాలు కల్పించగలదనే ఒక భావం ప్రబలిందని వారు అన్నారు. దీనికి ఉదాహరణగా ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు తెచ్చిన బిల్లులను వారు పేర్కొన్నారు.

గత కొద్ది సంవత్సరాలలో యూనివర్సిటీ చట్టాలను తరచుగా సవరణ చేయడం జరిగిందని, ఈ సవరణలు విద్యా సంబంధమైన విషయాలను పురస్కరించుకొనిగానీ తగినటువంటి ఇతర కారణాలను పురస్కరించుకొనిగానీ చేయబడలేదని వారు అన్నారు

అంతర్ యూనివర్సిటీ బోర్డు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆమోదించిన మోడల్ ఆక్ట్ కమిటీ సిఫారసుల దృష్ట్యా వాటిలో కొన్నింటిని మార్చాలనివారు ప్రధానమంత్రికి తెలియజేశారు.

ఇతర విషయాలతోపాటు యూనివర్సిటీకి చెందిన బయటి అధికారులంచే నివారణ జరిపింది వైస్-ఛాన్సలర్లను తొలగించడం, యూనివర్సిటీకి ఇన్కొకరు ఆచేలాన వంపించడం, మంత్రులను ఎక్స్ అఫీషియో ప్రొ ఛాన్సలర్స్‌గా నామినేట్ చేయడం వైస్ ఛాన్సలర్ల సంప్రతించుకుండా ప్రొ-వైస్‌ఛాన్సలర్లను నియమించడం లాంటి యూనివర్సిటీ స్వయక్త ప్రతిపత్తికి భంగం కలిగించే అనుబంధాలను తొలగించడానికి సహాయపడవలసిందిగా వారు మెమోరాండంలో తెలియ పరచారు.

ఈ ప్రతినిధివర్గం తరువాత కేంద్రవిద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాను కూడా కలుసుకుంది.

బీహారు పరిపాలనా శాఖపై రాష్ట్రపతి విచారణ

అడ్వొకేట్ జనరల్ అభిప్రాయాన్ని నందాకు పంపిన్నట్టు ముఖ్యమంత్రి వివరణ

పాట్నా, మార్చి 19— బీహారు ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ నిన్న శాసనసభలో మాట్లాడుతూ, తన శాఖమీద రాష్ట్రపతి విచారణ జరపడానికి వ్యతిరేకంగా బీహార్ అడ్వొకేట్ జనరల్ ఇచ్చిన అభిప్రాయాన్ని కేంద్ర హోంమంత్రి శ్రీ నందాకు పంపినట్టు చెప్పారు.

ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ సిబ్బంది పరిశీలిస్తున్నారని, వారు గనుక రాష్ట్ర అడ్వొకేట్ జనరల్‌తో ఏకీభవించకపోతే కేంద్ర నిర్ణయానికి బద్ధులై ఉండగలనని ఆయన అన్నారు.

1966-67 సంవత్సరపు పరిపాలన పద్దుపై రెండు రోజులపాటు జరిగిన చర్చ సందర్భంలో ఆయన పైవిధంగా అన్నారు. ఈ పద్దు కింద 8.19 కోట్ల రూపాయలు అర్థపరుచుకుంటుందని అంచనా వేశారు. ఈ సందర్భంలో కేంద్ర విచారణను వ్యతిరేకిస్తూ మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహకారాన్ని కోరుతూ తాను ఉత్తరాలు వ్రాశానే ఆలోచనను శ్రీ సహాయ్ ఉటంకించారు. పరిపాలనా పద్దును సభ ఆమోదించింది.

ప్రారంభంలో పి ఎస్. పి సభ్యుడు శ్రీ కామదేవ్ ప్రసాద్‌సింగ్ తెచ్చిన కోత తీర్మానాన్ని సభ త్రోసిపుచ్చింది.

అధికార, అనధికార స్థాయిలో శ్రీమతి ఇందిరాగాంధి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 19— పంజాబ్‌లో శాంతి, భద్రతలు, రాజకీయ అంశాలను గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న అధికార, అనధికార స్థాయిలలో చర్చలు జరిపారు.

శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఉదయం పంజాబ్ గవర్నర్ శ్రీ ఉజ్జక్‌సింగ్‌తో చర్చలు జరిపారు. ఆ తర్వాత కేంద్ర హోం మంత్రి శ్రీ జి ఎల్. నందా, సైన్ మంత్రి శ్రీ జె. ఎన్. కౌశిక్, ఇతర కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు.

"ప్రభుత్వ సహనాన్ని పరీక్షించవద్దు"

మతవాదులకు ముఖ్యమంత్రి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ మాట్లాడుతూ నగరంలో మత శక్తులు ఉద్రేకపూరిత ఉపన్యాసాలు చేయవద్దని హెచ్చరిక చేశారు ప్రభుత్వ సహనాన్ని పరీక్షించి, తమమీద చర్యలు తీసుకునే విధంగా వ్యవహరించవద్దని ఆయన వారికి సలహా ఇచ్చారు

శాసనసభలో శ్రీ రామచంద్రరావు దేశపాండే తెచ్చిన తక్కువ వ్యవధి ప్రశ్నకు సమాధానంగా మత విద్వేషాన్ని రెచ్చగొట్టుతున్నందుకు హైదరాబాద్‌లో ఇస్మాయిల్ జబీర్ అనే ఒక వ్యక్తిని రక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

తరువాత అతన్ని చెరలోమీద విడుదల చేయడం జరిగిందని. అదుపు వ్యక్తిగతంగా అతని వద్ద ఒక హామీ తీసుకోవడం జరిగిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

తాను ఇచ్చిన హామీలను ఉల్లంఘించడాన్ని పోలీసులు గమనించారని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానంగా ఇతడు హాదుల్ ముసల్‌మాన్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ ఒవైసీ చేసినట్టు పత్రికలలో వచ్చిన ఉపన్యాసాలను ప్రభుత్వం గమనించిందని, అయినప్పట్ల పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మహబూబ్‌నగర్‌లో ఆహార పరిస్థితి

రానున్న మాసాలలో దెబ్బతినగల సూచన

మహబూబ్‌నగర్, మార్చి 19— మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె కె రెడ్డి మొన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో ఇంతవరకు ఆహార పరిస్థితి దెబ్బతినలేదని, కాని రానున్న మాసాలలో గడ్డు స్థితిని ఎదుర్కొనవలసి రావచ్చునని, వర్షాభావం వల్ల దిగుబడులన్నీ ఎండి పోయాయని, ఇంగేవన్ జాబులుకూడా ఒట్టి పోగల ప్రమాదం వున్నదని తెలిపారు.

అచ్చంపేట తాలూకాలోని అయిదు గ్రామాలు, రెండు నీవార్లు తీవ్రమైన నీటి ఎద్దడికి గురి అయ్యాయని, రోజూ 20 మైళ్ళ దూరంనుంచి బస్సుద్వారా ఆ గ్రామాలకు నీటిని సప్లయి చేయడానికి ఏర్పాట్లు జరిపామని ఆయన చెప్పారు.

రెన్యూ బోర్డు అయిదవ సభ్యుడు శ్రీ ఆస్కార్ హుస్సేన్ అధ్యక్షతన ఇటీవల శ్రీశైలం ప్రాజెక్టు పునరావాససంఘం సమావేశం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మించినప్పుడు జలమయంకాగల గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించే నిమిత్త జిల్లాలో మొత్తం 30 వేల ఎకరాలను ప్రత్యేకించాలన్న ప్రతిపాదన పరిశీలనకు వచ్చింది. దాని ప్రకారం దిద్దర్తప్పు, తదితర గ్రామాలలో అయిదువేల ఎకరాల ఇటీవలి భూములను, ఎనిమిది వేల ఎకరాల ఇతర భూములను సేకరించడానికి వీలు గలుగుతుందని శ్రీ రెడ్డి చెప్పారు

మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 60 గ్రామాలు జలమయమై 40 వేల ఎకరాల భూములు నీట మునిగిపోగలవని ఆయన తెలిపారు.

మణిపూర్ ప్రాంతంలో హింసా సంఘటనలు

త్వరలో నాగ శాంతిసంఘం పరిశీలక బృందంచే పరిశీలన

ఇంఫాల్, మార్చి 19— నాగభూమి శాంతి సంఘానికి చెందిన పరిశీలకుల బృందం సమావేశం త్వరలో ఇంఫాల్‌లో కాని, మణిపూర్‌లోకాని జరుగగలదని తెలుస్తున్నది.

ఈ బృందంలో మణిపూర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సైనిక శాఖ ప్రతినిధి ఒకరు, నాగభూమి శాంతిసంఘ ప్రతినిధి మిన్‌మార్లో రీసైట్, నాగ అంతర్జాతీయానికి చెందిన మరి ఇద్దరు సభ్యులు.

మణిపూర్ ప్రాంతంలో పోరాట విరమణ ఏర్పాట్లు ఉల్లంఘన సంఘటనలపై దీనిచ్చిన కాల్ ఆధారంగా తీర్మానం పై చర్చ జరిగిన సందర్భంలో శ్రీ వాజ్‌పాయ్ పైవిధంగా చెప్పారు.

అపురూప జాతికి చెందిన పాము

పిలిడిల్ఫియా, మార్చి 19— ప్రాచీన గ్రంథాలు ఏ రకం జంతువైతే వుండదని ఘోషిస్తున్నవో అట్టి జంతువు వున్నదన్న విషయాన్ని శాస్త్రజ్ఞులు చిట్టివరకు ధ్రువపరచారు.

తన శరీరాన్ని వెనక్కు ముంచుకునే శక్తిగల సర్పం లేదని ఇంతకాలం భావించారు, కాని అ జాతికి చెందిన పాము వున్నదని ఇప్పుడు రుజువైంది.

అది ప్రాణిజంతువులకు, స్తనాలు గల ప్రాణికోటికి మధ్య వారధివంటిదు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

రోడ్ ఐలెండు యూనివర్సిటీకి చెందిన డాక్టర్ పీటర్ హచిన్‌సన్, న్యూయార్క్ జూలాజికల్ పార్కుకు చెందిన శ్రీ హెచ్. డౌలింగ్, శ్రీ ఆడెన్ విసెగార్లు అమెరికన్ అసోసియేషన్‌కు చెందిన "సైన్స్" అను పత్రికలో ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ పాము బరువు 30 పౌనులు. పొడవు రెండున్నర అడుగులు. ఇది అరపాము. దానిపేరు ఇండియన్ వైపర్.

'విద్యార్థులు ఆందోళనకు దూరంగా వుండాలి'

పంజాబ్ విద్యార్థులకు చాగ్లా విజ్ఞప్తి

న్యూ ఢిల్లీ, మార్చి 19— కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న ఇక్కడ మాట్లాడుతూ, ప్రస్తుతం పంజాబ్‌లో జరుగుతున్న ఆందోళనతో విద్యార్థులు ఎట్టి సంబంధం పెట్టుకోవలదని విజ్ఞప్తి చేశారు.

అఖిల భారత విద్యార్థుల సమాఖ్య నిన్న తనవద్దకు పంపిన ప్రతినిధివర్గానికి ఆయన పైవిధంగా చెప్పారు. ప్రస్తుతం పంజాబ్‌లో జరుగుతున్న దుష్పరిణామాలలో విద్యార్థులను కావాలని ఇరికించుచున్నారని వారు శ్రీ చాగ్లాతో చెప్పారు.

విద్యార్థులను రాజకీయ ఆందోళనకు ప్రేరేపించే విద్యాసంస్థలైన, రాజకీయ పార్టీలైన గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ప్రస్తుతం ప్రపంచంలో అనేక దేశాలలో విద్యార్థులు ప్రభుత్వాలకు ఆందోళన ఇస్తున్నారని, ప్రభుత్వాలను మారుస్తున్నారని ఆయన అన్నారు. ఇటువంటి సంఘటనలు మన దేశంలో జరగడానికి మనం ఇష్టపడమని ఆయన అన్నారు.

యజ్ఞదత్ శర్మ మరణిస్తే పంజాబ్‌లో అల్లర్లు తప్పవట

రాజ్యసభలో వాజ్‌పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19— పంజాబీ సుబాకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహారదీక్ష కొనసాగిస్తున్న శ్రీ యజ్ఞదత్ శర్మ మరణించిన పక్షంలో పంజాబ్‌లో తలెత్తి అల్లర్లు లూటీలు చెలరేగగలవని నిన్న రాజ్యసభలో జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ హెచ్చరించారు.

పంజాబ్‌లో అల్లర్లు గురించి శ్రీ ఎం. పి భార్గవ మరి ఇద్దరు గురు సభ్యులు ప్రతిపాదించిన కాల్ ఆటెన్షన్ తీర్మానం పై చర్చ జరిగిన సందర్భంలో శ్రీ వాజ్‌పాయ్ పైవిధంగా చెప్పారు.

సుబాపై పార్లమెంటరీ ఉపసంఘం నివేదిక

అకాలీల హర్షం

అమృత్‌సర్, మార్చి 19— పంజాబీ సుబా నిర్మాణానికి సంబంధించి పార్లమెంటు ఉపసంఘం సమర్పించిన "విశేషవంతమైన, న్యాయమైన, రాజ్యాంగబద్ధమైన" నివేదికకు అకాలీదళ్ (సంత్ గ్రూప్) కార్యదర్శి శ్రీ అర్జున్‌సింగ్ బదౌరియా హర్షం ప్రకటించారు.

అనేక సంవత్సరాల నుంచి పంజాబ్, హరియానా, కొండప్రాంత ప్రజలు కోరుతున్న కోర్కెలు పూర్తి చేయబడ్డాయని ఆయన అన్నారు.

గురుద్వారా ప్రబంధక కమిటీ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ ఉపసంఘ నిర్ణయాన్ని హర్షించారు.

శ్రీ గురుద్వారా ప్రబంధక కమిటీ సీనియరు ఉపాధ్యక్షుడు శ్రీ హరచరణ్ పార్లమెంటరీ ఉపసంఘం తన విశేషవంతమైన నిర్ణయంద్వారా దేశంలో ప్రజాస్వామిక శక్తులను బలపరచిందని అన్నారు.

పంజాబ్ ప్రభుత్వంపై జనసంఘ్ కార్యదర్శి విమర్శ

అమృతసర్, మార్చి 19—అఖిల భారత జనసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ పేరుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో పంజాబ్ ప్రభుత్వం, పంజాబ్ కాంగ్రెస్ పంజాబ్ ప్రజలకు ద్రోహంచేయాలని ఆరోపించారు.

పంజాబ్‌లో వాస్తవంగా పోలీసుపాలన అమలులో ఉందని ఆయన అన్నారు.

పెన్సార్ నిబంధనలతో పత్రికల నోళ్ళు మూతబడ్డాయని ఆయన అన్నారు. రక్షణ నిబంధనల కింద విచక్షణారహితంగా అరెస్టులు జరిగాయని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితులలో రక్షణ నిధి ధనం ఉపయోగించబడవని, కేంద్రహోంమంత్రిఇచ్చినహామీ పూర్తిగా ఉపేక్షించడం ఆశ్చర్యంగా ఉందని ఆయన అన్నారు.

పానిపట్టులో జరిగిన దురదృష్టకర సంఘటనలు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి బాధకలిగించినవని ఆయన అన్నారు. ముగ్గురుకాంగ్రెస్ వ్యక్తులను సజీవంగా తగు బెట్టిన సంఘటనకు సంబంధించి న్యాయవిచారణ జరిపించాలని ఆయన అభ్యర్థించారు.

హోంమంత్రినందాతో జనసంఘ్ నాయకుల సంప్రతింపులు

తన దీక్షా విరమణకు తోడ్పడవచ్చునని శ్రీ శర్మ ఆశాభావం

అమృతసర్, మార్చి 19— పంజాబు విభజన నిర్ణయానికి వ్యతిరేకంగా ఆమరణ నిరాహారదీక్ష పూనిన శ్రీ యజ్ఞదత్తశర్మ నిన్న యిక్కడ మాట్లాడుతూ ప్రస్తుతం ఢిల్లీలో హోంమంత్రి జనసంఘ నాయకుల మధ్య జరుగుతున్న సంప్రతింపులు నిరాహారదీక్షను విరమింపచేసేందుగా ప్రధానమంత్రి పంపిన విజ్ఞప్తిని తాను గౌరవించడానికి కోహదం చేయగలవనే ఆశాభావాన్నివ్యక్తం చేశారు.

శ్రీ శర్మ నిన్న సాయంత్రం ఇక్కడి ఒక ప్రకటనద్వారా ప్రధాన మంత్రి విజ్ఞప్తిని ఉచితరీతిని పరిశీలించడం జరుగుతుందని అన్నారు. శ్రీ నందా ఆహ్వానంపైన సహచరులు ఢిల్లీ వెళ్ళారు. వారు జరిపే సంప్రతింపులు ప్రధానమంత్రి విజ్ఞప్తిని తాను పాటించడానికి దోహదం చేయవచ్చునని ఆయన అన్నారు.

ప్రధాని సందేశాన్ని అమృతసర్ డిప్యూటీ కమిషనర్ నిన్న శ్రీ యజ్ఞదత్ శర్మకు అందజేశారు

పంజాబ్, బెంగాల్ ప్రాంతాలలో హింసాత్మక చర్యలు

వినోబా భావే ఖండన

పురులియా (పశ్చిమబెంగాల్), మార్చి 19— పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాలలో జరిగిన హింసాత్మక సంఘటనలను ఆచార్య వినోబా భావే నిరసించారు.

అంతరంగికంగాను, అంతర్జాతీయంగాను హింస ప్రమాదకరమని భూదాన నాయకుడు అన్నారు. అందువల్ల ఎట్టి పరిస్థితులలోనూ మనం హింసాత్మక చర్యలకు దిగకూడదని ఆయన అన్నారు.

ఎరువుల ఉత్పత్తిలో విదేశ సహకారం

ప్రభుత్వవిధానం ఉదారంగా వున్నదనడం నిజంకాదట

న్యూఢిల్లీ, మార్చి 19— రసాయనిక ఎరువుల పరిశ్రమలో విదేశీయుల సహకారాన్ని పొందడానికి ప్రభుత్వం విధించే షరతులు అతిఉదారంగా వుంటున్నవని చెప్పడం సమంజసమని విన్నరాజ్యసభలో పెట్రోలియం, రసాయన పదార్థాల శాఖమంత్రి శ్రీ ఎ. పి. అలగేశన్ చెప్పారు.

దేశ ప్రయోజనాలు విరుద్ధంగా, ఆహారోత్పత్తికి భంగకరంగా విదేశీయులనుంచి సహాయాన్ని పొందడానికి ఎట్టి ప్రయత్నం జరగబోదని శ్రీ భూపేష్ గుప్తాకు మంత్రి తెలియజేశారు.

ప్రశ్నోత్తర సమయంలో శ్రీ గుప్తాతోపాటు శ్రీ గుప్తాల్, శ్రీ అర్జున్ అరోరాలు కూడా ప్రభుత్వం ఎరువుల విధానంపై ప్రశ్నల వర్షం కురిపించారు.

విపక్ష వర్గాలు ఆందోళన వ్యక్తపరచిన దృష్ట్యా ఎరువుల విధానాన్ని సవరిస్తారా అని వారు అడిగారు.

చతుర్థ ప్రణాళికాంతానికి విదేశీయుల సహకారంలో కొన్ని ప్రాజెక్టులను నిర్మించడం పూర్తి అయినప్పుడు ఎరువు ఉత్పత్తిలో మూడింట రెండువంతుల భాగం పబ్లిక్ రంగం కిందనే వుంటుందని శ్రీ అలగేశన్ వివరించారు.

మిజోహిల్స్ జిల్లాలో యథాపూర్వ పరిస్థితి

అస్సాం ముఖ్యమంత్రి వెల్లడి

షిల్లాంగ్, మార్చి 19— మిజో హిల్స్ జిల్లాలో ఎదిస్థితి బాగా అదుపులోకి వచ్చినదని అస్సాం ముఖ్య మంత్రి శ్రీ బి. పి. వలిహా పేర్కొన్నారు.

వారంరోజులపాటు రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆయన జవాబిస్తూ మిజోహిల్స్ జిల్లాలో సైనిక పాలనం ఎత్తివేయ జరుగుతుందని, శాంతి భద్రతలను పునరుద

ఆంధ్రజ్యోతి

ఆదివారం అనుబంధం

బిటిష్ ఎన్నికలు: పార్టీల ధోరణి

బ్రిటన్‌లో జనరల్ ఎన్నికల సంరంభం అధికమైనది. ఇప్పటి సూచనలనుబట్టి చూస్తే వచ్చే అయిదారేళ్ళ వరకు కూడా శ్రీ విల్సనే నెం. 10 డౌనింగ్ స్ట్రీట్‌లో తిష్ఠవేయగలరని అనిపిస్తున్నది.

ఈ ఎన్నికలలో పెద్ద అల లేకపోయినా, కష్టపడి పనిచేస్తున్నట్టిది లిబరల్ పార్టీ. ఎన్నికలలో ఏ పార్టీ గెలిచినా, తాము చేర మాడే పరిస్థితిలో వుండాలో ఈ పార్టీ తాప త్రయం.

అధికారాన్ని నిలుపుకొనడానికి విల్సన్ గట్టిగా కృషిచేస్తున్నప్పటికీ, ఎన్నికలు జరిగే రోజుకల్లా ఏవైనా మార్పులు జరగడానికి అవకాశం లేకపోలేదు. కొత్త కామన్సులో ఇప్పటివలె మూడు పక్షాల మెజారిటీ లేకుండా పోతే మెజారిటీ బాగా పెరగగలదని లేబరు రాజకీయవేత్తలు ఆశిస్తున్నారు. కనీసం తమ పార్టీకి 60 ఓట్ల మెజారిటీ వుండగలదని వీరు అతిజాగ్రత్తగా వేసే అంచనా.

క్రికెట్ అంపయిరే బ్రిటిష్ రాజకీయాలు కూడా చాలా అస్థిమితంగా వుంటాయి. టోరీ నాయకుడు శ్రీ హీత్‌కూడా తన బలాన్ని సమీకరిస్తున్నారు. అయినప్పటికీ, గత కొన్ని వారాలుగా బ్రిటన్‌లో జరుగుతున్న పరిణామం ఏ పార్టీ గెలుస్తుందనికాదు - లేబర్ పార్టీకి ఎంత మెజారిటీ వస్తుందనే!

ఉభయ పార్టీల ఎన్నికల యంత్రాంగాల నిర్వాహకులను ఇప్పుడు వేధిస్తున్న ప్రశ్న ఒక్కటే. కిందటిసారి లిబరల్ పార్టీకి వోటు చేసిన 30 లక్షల మంది వోటర్లు ఈసారి ఎటు వోటు వేస్తారు? ఇటీవల జరిగిన "గ్యాలప్ పోల్"ను బట్టి ఈ 30 లక్షలమంది టోరీలకో, లేబర్‌పార్టీకో తిరిగి వోటు చేయగలరని తేలింది.

ఇటీవల హల్ నియోజకవర్గం ఉప ఎన్నికల ఫలితాన్నే ప్రమాణంగా తీసుకుంటే, వీరిలో చాలామంది లేబర్‌పార్టీ వైపుకు రాగలరని భావింపవచ్చు.

ఎన్నికలనగానే వీధిలో సమస్యలు తలెత్తుతాయి. ఆర్థిక పరిస్థితి, యూరపియన్ కామన్ మార్కెట్ మొదలైన సమస్యలపైన లేబర్ పార్టీని కన్సర్వేటివ్‌లు నిశితంగా విమర్శిస్తారు.

ఇది ఇలావుండగా, ఈ ఎన్నికలను గురించి బ్రిటన్‌లోని పత్రికలు చేస్తున్న వ్యాఖ్యలు గమనార్హమైనవి. ఓటర్లకు విపరీతమైన వాగ్దానాలు చేయవలదని "ది టైమ్స్" విల్సన్, హీత్‌లను హెచ్చరిస్తున్నది. ఎన్నికలంటే వేలంపాటగా రాజకీయవేత్తలు భావించరాదని, ఉభయ పార్టీల నాయకులు ఉత్తమ రాజనీతిజ్ఞులుగా వ్యవహరించాలని ఈ పత్రిక సలహానిచ్చింది.

టోరీల నాయకుడు శ్రీ హీత్, లేబర్ నాయకుడు శ్రీ విల్సన్ ఒక్క విషయంమీద ఏకాభిప్రాయానికి వచ్చారని చెప్పవచ్చు- ఏపార్టీ అధికారానికి వచ్చినా, ఇప్పటి విల్సన్ ప్రభుత్వంకంటె దానికి హెచ్చు మెజారిటీ వుండాలని!

ఈ ఎన్నికలను గురించి "మాంచెస్టర్ గార్డియన్" ఒక సంపాదకీయం వ్రాస్తూ ఇది సోషలిజం ఎంత ఎక్కువ కావాలనే సమస్యపైన ఎన్నిక కాదని, ప్రభుత్వం స్వరూప స్వభావాలు, దాని పద్ధతులు, ఆశయాలను నిర్ణయించే ఎన్నికలని పేర్కొన్నది.

కేవలం పార్టీ ప్రయోజనాలకోసమే శ్రీ విల్సన్ ఇప్పుడు ఎన్నికలను తెప్పించాడని "డెయిలీ టెలిగ్రాఫ్" విమర్శించింది.

ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడానికి టెల్లిప్రింటర్లు ప్రదర్శించడానికి బి. బి. సి. ఏర్పాటు చేసింది. టెలివిజన్‌లో విల్సన్, హీత్‌ల మధ్య ముఖాముఖి చర్చలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. 1964 ఎన్నికలలో ఇలాంటి సూచనలు అప్పటి ప్రధాని హ్యూమ్ తిరస్కరించాడు. ఈ ప్రతిపాదన తన కిష్టమేనని శ్రీ విల్సన్ అప్పుడే ప్రకటించాడు. ఆయన సూచన ఇప్పుడు కార్యరూపం దాల్చింది.

ఎన్నికలను గురించి సాధారణ ఓటరుకు కావలసిన సమాచార మంతా అందజేయబడుతున్నది. తనకు సమాచారం అందడంలేదని అతడు ఫిర్యాదుచేయడానికి వీలులేదు.

ఈ ఎన్నికలలో జాతి విద్వేష సమస్యకూడా పైకిరావచ్చు. ఈ సమస్య రెండు పార్టీలకు తలకాయనొప్పే. ఎందువల్లనంటే, ఇటీవల చాలామంది విదేశీయులు బ్రిటన్‌కు వలస వస్తున్నారు. పడిహేడు మాసాలక్రితం స్మెథ్‌విక్ నియోజకవర్గంలో ఇదే సమస్యపై లేబర్‌పార్టీ ఓటమిపాలైంది. కాని, ఇప్పుడు ఈ సమస్యపై కూడా పరిస్థితి దానికే అనుకూలంగా వున్నది.

కవిత

గుంటూరు బ్రాడీపేట నుంచి వెలువడుతున్న ఈ సాహిత్య మాసపత్రికి తొలి సంచికకు కార్యాలయానికి చేరినది సంపాదకులు శ్రీ ఎ. విజయభాస్కరరెడ్డి, యజమాని శ్రీ జువ్వుల రామిరెడ్డి. ఉప సంపాదకులు శ్రీ ఎం. వి. రమణారెడ్డి, విడి ప్రతి వెల 00 పైసలు ప్రముఖుల కథలు, గేయాలు, నవలలు, వ్యాసాలతో, వివిధ శీర్షికలతో; ముఖచిత్రంతో సంచిక ఆకర్షణీయంగా వుంది.

ఒక రాజకీయ విలేకరి

కేరళలో మూడువారాలు-3

వాణిజ్య పంటలకు నిలయం

కేరళలోని టీ తోటలో తేయాకు కోస్తున్న కార్మికులు

కేరళలో భూమి సారవంతమైనది. వర్షం పుష్కలంగా కురుస్తుంది. క్రమ చేసే మనుషులకు లోటులేదు అందుచేతపొలాలలో పనిని పండుతుందంటే అతిశయోక్తికాదు. యదార్థానికి కేరళరాష్ట్రంలో అనేకభాగంలో పనిని కూర్చిపెట్టేవేగాని పొట్టనింపేవి కావు. అందుచేతనే కేరళను "ది లాండ్ ఆఫ్ కోకో నట్స్" అని, "ది లాండ్ ఆఫ్ స్పైసెస్" అని అంటారు. (అంటే కొబ్బరి తోటలు భూమి మసాలా దినుసుల భూమి అని అర్థం)

వ్యవసాయానికి అనుకూలమైన కేరళ భూమి మూరు భాగాలుగా విభజించబడింది. ది రుపేల అడుగుంతైనబడి బదుపేల అడుగులవరకు ఎత్తుగావున్నకొండ ప్రాంతాలు ఒకటి. రెండుపేల అడుగులకంటె తక్కువ ఎత్తుగా ఉన్న లోయలు, గుట్టలుగల ఎత్తుప్రాంతం రెండవది. సముద్రతీరంనుంచి 5, 6 మైళ్ళ వెడల్పున సమతలంగా ఉండే తీరప్రాంతం మూడవది. ప్రాంతాలనుబట్టి పంటలు వుంటాయి.

తీరప్రాంతాలలో ప్రధానంగా పండే పంటలు కొబ్బరి, పోకచెట్లు, వరి, కర్రపెండలం. ఎత్తు ప్రాంతాలలో కొబ్బరి, వరి, పోక, కర్రపెండలం, మిరియాలు, జీడిమామిడి, అల్లం, రబ్బరు, అరటి, వనస, మామిడి అవుతాయి. కొండ ప్రాంతాలలో కాఫీ, టీ, ఏలకుల తోటలు వున్నాయి.

కేరళలో వరి ప్రాంతాన్నిబట్టి సంవత్సరానికి రెండు పంటలు, మూడు పంటలు కూడా పండుతాయి. మే నుంచి అక్టోబర్ వరకూ పండే మొదటి పంటను "విరుపు" అంటారు. సెప్టెంబర్-ఫిబ్రవరి మధ్యపండే పంటను "ముండకిన్" అంటారు. ఈ వరి. మే నెల మధ్య పండే పంటను "పుంజ" అంటారు. ఈ పుంజ సేద్యం ఆ సమయంలో నీరు దొరికే కొద్ది ప్రాంతాలలో మాత్రమే చేయబడుతుంది.

"విరుపు" సేద్యానికి పొలం తయారైన తర్వాత వరి విత్తనాలు జల్లుతారు. నారువళ్ళు పోసి, ఉత్పన్నాలు ఈ సేద్యానికి లేవు నాలుగైదు నెలలో "విరుపు" కోతకు వస్తుంది. ఆ తర్వాత రెండవపంట "ముండకిన్"కు పొలాలు సిద్ధచేస్తారు. ఈ ముండకిన్ సేద్యానికి ముందుగా నారు పోసి ఆ నారు నాటుతారు. ఇది డిసెంబర్-జనవరిలో కోతకు వస్తుంది. ఆతర్వాత పల్లపు ప్రాంతాలలో, దాగా నీరు లభించే చోట్ల మాత్రం మూడవసారి "పుంజ" వరి సేద్యం జరుగుతుంది. "ముండకిన్" సేద్యం అయిపోగానే కొబ్బరిచెట్ల మధ్య, పెసర, నువ్వు పంటలు ఆ పొలాలలోనే పండిస్తారు.

వరి పంట

వరిపంటకు భారతదేశంలో ఎక్కువ లేని ఒక ప్రత్యేక పరిస్థితి కేరళలో కొబ్బరిచెట్లు ఉంది. బాక్‌వాటర్స్ సరస్సుల ప్రాంతాలలో సంవత్సరం పొడుగునా నీరుంటుంది. వరాలు తగ్గగానే ఈ ప్రాంతాలల్లో గట్లుపేసి నీటిని ఎలక్ట్రిక్ పంపులు, నీటి చక్రాలు సహాయంతో బయటకతోడి ఆ మళ్ళలో నాటుతారు. "కట్టదాన్" అనే ప్రత్యేక రకమైన వరిపంగడం ఈ ప్రాంతాలలో ఉపయోగిస్తారు. ఈ పంగడం కాండ గట్టిగా వుండి కంకిని ఎప్పుడూ నీటి లెవెల్‌కంటె పైన ఉంచుతుంది ఈ "కట్టదాన్" పొలాలు ఎప్పుడూ నీటిలో మునిగివుంటాయి. ఒక్కొక్కప్పుడు నీరు నీటిలోనికి ఎక్కువగా వచ్చేస్తే పడవల్లో వెళ్ళి పంటను కోస్తారు. త్రిచూరు జిల్లాలో 20 వేల ఎకరాల్లో ఈ విధంగా వరి పంట పండిస్తున్నారు. మొత్తంమీద కేరళలో వరి 20 లక్షల ఎకరాలలో పండుతోంది. ఎంత ఎక్కువ పంట సాయం తీయడానికి వీలుంటుందో అంతగానూ ప్రయత్నిస్తున్నారు.

వరి తర్వాత ప్రధానమైన ఆహార పంట కర్రపెండలం. ఈ కర్రపెండలం ఆరు లక్షల ఎకరాలలో పండిస్తున్నారు అనుదినం చెట్టువలె కర్రపెండలం చెట్టు పైకి ఎదుగుతుంది భూమిలో దుంప తయారౌతుంది. ఇది తీరప్రాంతాలలోను, ఎత్తుప్రాంతాలలోను కూడా అవుతుంది. ఇళ్ళ పెరళ్ళలోకూడా కర్రపెండలం పండిస్తారు. దీనిని పేదవారి తాపిండం మొదటిలో పోర్చుగీసువారు మలబార్ ప్రాంతంలో ప్రవేశపెట్టారు. నిత్యం ఆహారం లోటుతో బాధపడే కేరళకు ఈ కర్రపెండలం దక్కిన మొదటిగా దక్కిం

లవణం

తుంది కేరళలో రోజూ ఒకపూట క్రింది తరగతి, మధ్యతరగతివారు కర్రపెండలం, వనస గింజలు తినిపుటికి దుమునితి టారు

కేరళలో ప్రధానమైన వ్యాపారపంట కొబ్బరి. కొబ్బరి కేరళ కలవృక్షం కొబ్బరి ఆకులు ఇంటికప్పుకు వేస్తారు. కొబ్బరి వ్యవసాయంకంగానే కాక, పారిశ్రామికరీత్యాకూడా ప్రధానమైనది. కొబ్బరి పీచు తాడు పరిశ్రమ కేరళలో ముఖ్యమైనది కొబ్బరినూనె తయారీలోకూడా చాలామంది పని చేస్తున్నారు. 11 లక్షలకు పైగా ఎకరాలలో కొబ్బరితోటలున్నాయి. భారతదేశం మొత్తం మీద నూటికి 70 వంతుల కొబ్బరి ఉత్పత్తి కేరళలోనే జరుగుతుంది. సంవత్సరానికి సుమారు 60 కోట్ల రూపాయల విలువ గల కొబ్బరికాయ పండుతుంది.

మిరియాలు

కొబ్బరి తర్వాత లభ్యమైనది మిరియాలు. మనకు విదేశీమారకాన్ని మిరియాలు ఎక్కువగా సంపాదిస్తున్నాయి. దేశం మొత్తంమీద పండే మిరియాల పంటలో నూటికి 90 వంతులకు పైగా కేరళలోనే పండుతుంది. మిరియం తమలపాకు వంటిలత. దీనికి దాని ప్రాకిస్తారు. అకులు కూడా మందు తమలపాకులు వలె వుంటాయి. అందుచేత మిరియపు తీగను మొదటిసారిగా చూచేవారు తమలపాకు ఏమోనని భ్రమపడడం కూడా జరుగుతుంది పేదవాళ్ళు కూడా తమ పెరళ్లో దుంపగా, పోక, కొబ్బరిచెట్లకు మిరియం తీగ పాకించి శ్రమలేకుండానే కొంత సంపాదిస్తుంటారు. ఒకసారి ఈ తీగనేస్తే నాలుగు సంవత్సరాలకు పంటప్రారంభించి 20 సంవత్సరాల వరకు అదే తీగ నుంటుంది. సుమారు రెండు లక్షల యాభైవేల ఎకరాలలో మిరియం పండుతోంది.

విదేశీయులు మూరులను, పోర్చుగీసువారిని, డచివారిని, ఆంగ్లేయులను భారతదేశంపైకి పురికొలిపి ఆకర్షించింది ఈ మిరియాలే అందుచేత మిరియాల పంటకు చాలా చారిత్రాత్మక ప్రాధాన్యతకూడా ఉంది.

కేరళలోని మరొక ప్రధాన పంట పోకచెట్లు. దేశంమొత్తం మీద పోకచెట్ల సేద్యంలో నూటికి 60 వంతులు కేరళలోనే జరుగుతుంది. సుమారు ఎనభైవేల ఎకరాలలో పోక తోటలున్నాయి.

జీడిపప్పుకూడా కేరళలో ఒక ప్రధానమైన పంట. మన దేశంనుంచి విదేశాలకు ఎగుమతయే జీడిపప్పులలో కేరళలోతయారైనదే. పరిమాణంలో అన్ని అయితే మొత్తం జీడిపప్పులో నూటికి 90 వంతులు కేరళ సరఫరా చేస్తుంది. జీడిపప్పు. జీడి నూనెతయారీ ముఖ్యమైన పరిశ్రమలలో ఒకటి. కేరళలో జీడితోటలు ఎనభైవేల ఎకరాలలో ఉన్నాయి.

అల్లంకూడా ప్రధానమైన పంట. దేశం మొత్తంపై అల్లం ఎక్కువగా పండేది కేరళలోనే. 30 వేల ఎకరాలలో అల్లం సాగు జరుగుతోంది. అల్లాన్ని పొలంలోచేసి ఎగుమతి చేస్తారు.

ఆసియా మొత్తంలో దాల్చినచెక్క పండేది ఎక్కువగా కేరళలోనే. పెరిగిన చెట్టు చెరకు దాల్చినచెక్క. ఇది మసాలా దినుసులలో ముఖ్యమైనది. కన్నూరు జిల్లాలో దాల్చినతోటలు ఎక్కువగాఉన్నాయి

పండ్లతోటలలో మామిడి, అరటి ప్రధానమైనవి. లక్షయాభైవేల ఎకరాలలో మామిడి. లక్ష పదివేల ఎకరాలలో అరటి తోటలున్నాయి. కర్రపెండలతోపాటు అరటి కూడా కేరళ ప్రజలకు ముఖ్యమైన ఆహారం ఒకరకమైన అరటిపండును ఉడికించి కేరళవాసులు ఎంతో ఇష్టంతో భుజిస్తారు. వనస కూడా ఒక ప్రధాన పండు వృక్షం. అనాసతోటలు ఎక్కువగా వుంటాయి.

రబ్బరు తోటలు

తీరప్రాంతం ఎత్తుప్రాంతం దాటి సుమారు ఎత్తున కొండలపైన కర్రపెండలం పంట వస్తుంది. సుమారుగా రబ్బరుతోటలు పనిచేస్తాయి. దేశం మొత్తం మీద ఒక్క కేరళలోనే రబ్బరు తోటలున్నాయి ఎత్తుగా ఎదిగిన రబ్బరు చెట్లకు మొదట్లో కన్నం పొడిచి రబ్బరు పాలుతీస్తారు. ఆ పాలను వండితే రబ్బరు తయారౌతుంది. సుమారు లక్ష అరవైవేల ఎకరాలలో రబ్బరు తోటలున్నాయి సంవత్సరానికి ఏడెనిమిది కోట్ల రూపాయల రబ్బరు ఉత్పత్తి అవుతోంది. కాలికట్, వాల్టాన్, కొట్టాయం, కుయిలోన్ జిల్లాలలో రబ్బరుతోటలున్నాయి.

రబ్బరుతోటల దాటి మూడువేల అడుగుల ఎత్తుకు వచ్చేసరికి టీ, కాఫీ, ఏలకుల తోటలు కనిపిస్తాయి. అయిదువేల అడుగుల ఎత్తువరకు కొండలపైన ఈ తోటలు పెరుగుతాయి. ఒక లక్ష ఎకరాలలో టీ తోటలు, 41 వేల ఎకరాలలో కాఫీ తోటలు, 71 వేల ఎకరాలలో ఏలకుల తోటలు ఉన్నాయి. ఈ మూడురకాల తోటలు కోట్టయం, కోయిలోన్ జిల్లాలలోని పశ్చిమ కనుమలలో వున్నాయి. అస్సాం, పశ్చిమ బెంగాలుకంటె కేరళలో తేయాకు కోత సగటున తక్కువ అయినా, ఇక్కడ తేయాకు తోటలలో ఒక ప్రత్యేకత ఉంది. అది ఇక్కడ సంవత్సరం పొడుగూ తేయాకు కోయవచ్చు. కాని, అస్సాం-బెంగాల్ ప్రాంతాలలో ప్రత్యేక ఋతువులలోమాత్రమే అకు కోతకు వస్తుంది.

పశ్చిమ కనుమలలో పండే నిమ్మగడ్డి మనకు విదేశీ మారకాన్ని ఆర్జిస్తుంది. తొర్పడుతోంది. 40 వేల ఎకరాలలో నిమ్మగడ్డి వేయబడుతుంది. ప్రతి సంవత్సరం ఏడువేల టన్నుల నిమ్మనూనె తయారవుతోంది దేశం మొత్తంపై కేరళలోమాత్రమే భారీఎత్తున నిమ్మగడ్డి సేద్యం జరుగుతోంది.

ఈ విధంగానే కేరళలో ఆహారపంటలకంటె వ్యాపారపంటలే ప్రధానం. అందుచేతనే ఎప్పుడూ కేరళ బియ్యాన్ని ఇతర ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకుంటుంది కేరళలో సంవత్సరానికి వ్యవసాయోత్పత్తి సుమారు రెండువందల యాభై కోట్ల రూపాయలు వుంటుంది.

కేరళ జనాభాలో నూటికి 53 మంది వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. కేరళ విస్తీర్ణం 96 లక్షల ఎకరాలలోను సుమారు 55 లక్షల ఎకరాలు సాగుకు లాయకైన భూమి. అందులో 45 లక్షల ఎకరాలకుపైగా సాగులోవుంది. భూకమతాలలో నూటికి 88 వంతులు ఐదు ఎకరాలకు లోపు. మొత్తంలో నూటికి 55 వంతులు ఒక ఎకరంకంటెకూడా తక్కువ. 25 ఎకరాలకంటె ఎక్కువ కమతాలు నూటికి రెండు కూడా లేవు. కాని విశేషం ఏమంటే, నాలుగులక్షల భూస్వాముల చేతులలో 50 శాతం భూమి కేంద్రీకరించుకునివుంది. దీన్నిబట్టి భూమి యాజమాన్యంలో వున్న తీవ్రమైన అసమానతను మనం గుర్తించవచ్చు కొద్దిమంది భూస్వాములవద్ద ఎలాలేమంది వ్యవసాయకూలీలు కూలికి పనిచేస్తున్నారు. జనసాంద్రత ఎక్కువ ఉన్న కేరళలో భూమియాజమాన్యంలోని ఈ విపరీతమైన అసమానత

(మిగతా 8 వ పేజీలో)



పి. చీ. దాస్

అంతర్జాతీయ ఖ్యాతివహించిన ఆంధ్ర న్యాయశాస్త్రవేత్త

డాక్టర్ కె. కృష్ణారావు

ఆంధ్ర ప్రముఖులు పెక్కుమంది అత్యున్నత పదవులలో వుండడం ఆంధ్రులకు గర్వకారణం. వీరిలో కొందరు అంతర్జాతీయంగా నయితం పేరు ప్రఖ్యాతులను గడించడం మరింత హర్షదాయకం అట్టి వారిలో డాక్టర్ కె కృష్ణారావు ఒకరు.

ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ న్యాయ సలహాదారుగా పనిచేస్తున్న శ్రీ కృష్ణారావు శాంతియుత సహజీవనంపై సమితి ప్రత్యేక సంఘానికి అధ్యక్షులుగా మొన్న ఎన్నికైనారు.

వివిధ దేశాలమధ్య వుండవలసిన స్నేహ సంబంధాలను నిర్వచించడానికి ఈ కమిటీ నియమించబడింది. ఈ కార్యక్రమానికి గల ప్రత్యేక ప్రాధాన్యతనుబట్టి, దానిలో పనిచేసేవారు న్యాయశాస్త్ర వేత్తలుగా వుండాలనిసమితి నిర్ణయించింది. 31 వర్తమానరాష్ట్రాలు ఈ కమిటీలో ఇండియా, రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా వగైరాలు వున్నాయి.

ఈ కమిటీ అధ్యక్షుడుగా ఒక భారతీయ ప్రతినిధిని ఎన్నుకొనడం ద్వారా మన దేశంవల్ల ఈ దేశాలన్నీ విశ్వాసాన్ని ప్రకటించినవంటే, శాంతియుత సహజీవనం విషయంలో మనం చేసినస్థిరపట్ల వాటి గౌరవమే కారణం.

1964 లో ఈ కమిటీ మెక్సికోలో సమావేశమయినప్పుడు శ్రీ కృష్ణారావు ఇద్దరు సహాధ్యక్షులలో ఒకరుగా పనిచేశారు. ఇన్నర్ టెంపుల్‌నుంచి బారిస్టర్ పట్టాను స్వీకరించిన శ్రీ కృష్ణారావు లండన్ యూనివర్సిటీ నుంచి ఎమ్ ఏ డిగ్రీని పొందారు. అంతకు పూర్వం ఆయన 1943లో మద్రాసు యూనివర్సిటీ నుంచి ఆర్థికశాస్త్రం ప్రధానంగా చరిత్ర రాజకీయాలతో బి. ఏ. డిగ్రీని పొందారు. 1945 లో బొంబాయి యూనివర్సిటీ నుంచి ఎల్.ఎల్.ఎమ్. డిగ్రీ తీసుకున్నారు లండన్ యూనివర్సిటీ వున్నప్పుడు ఇండియాలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య శాసన నిర్మాణాధికారాలపై ఆయన పరిశోధన జరిపారు.

ఉన్నత ప్రతిభా విశేషాలు ప్రదర్శించినందుకు న్యూయార్క్ యూనివర్సిటీ నుంచి ఆయనకు "డాక్టర్ ఆఫ్ సర్టిఫికెట్" లభించింది.

శ్రీ కృష్ణారావు రెండేళ్ళపాటు ఇండియాలో న్యాయవాదిగా ప్రాక్టీసుచేశారు. 1947-49 మధ్య ఆయన ప్రిసిడెన్సీ అడ్వకేట్ శ్రీ పి. వి. సత్యనారాయణతోను, అంతకు పూర్వం శ్రీ పి. లింగయ్య చౌదరితోను కలిసి పనిచేశారు. ప్రఖ్యాత రాజ్యాంగ న్యాయవాది, ఆ తరువాత బ్రిటిష్ మంత్రి అయిన సర్ వాల్టర్ మాంక్టన్‌తోకూడా ఆయన కలిసి పనిచేశారు.

డాక్టర్ కృష్ణారావు సమితికిచెందిన న్యాయ విభాగంలో విధేయ పనిచేశారు. అప్పుడు ఆయన సమితికి చెందిన "అర్బిట్రేటివ్ ట్రిబ్యునల్" ముందు సమితి ప్రధాన కార్యదర్శి తరపున హాజరైనారు. ఆట్రిబ్యునల్‌కు ఆయన తాత్కాలికంగా ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగాకూడా పనిచేశారు.

1957 మార్చినుంచి శ్రీ కృష్ణారావు ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ న్యాయ సలహాదారుగా వున్నారు. అంతర్జాతీయ న్యాయశాస్త్రానికి సంబంధించిన అన్ని అంశాలపైన ఆయన ఇండియా ప్రభుత్వానికి సలహాలిస్తూ వుంటారు.

పెక్కు అంతర్జాతీయసమావేశాలలో ఆయన ఇండియాకు ప్రాతినిధ్యం వహించారు. 1943 లో పారిస్‌లో జరిగిన సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి ఆయన హాజరైనారు. 1962 లో జెనీవాలో జరిగిన నిరాయుధీకరణసంఘ సమావేశానికి ఆయన ఇండియా ప్రతినిధిగా వెళ్ళారు. 1962 ఏప్రిల్‌లోను, జూన్‌లోను భద్రతాసంఘ సమావేశంలో కాశ్మీర్ సమస్యపై పాల్గొన్న భారతీయ ప్రతినిధివర్గంలో ఆయనసభ్యులు. 1962లో రోడేసీ

సమస్యల పరిశీలనకు జరిగిన సమితి న్యాయశాస్త్ర సంఘంలో ఆయన భారతీయ ప్రతినిధిగా పాల్గొన్నారు. 1961 లో దౌత్య సంబంధాలపై వియన్నాలో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో పాల్గొన్న భారతీయ ప్రతినిధి వర్గానికి ఆయన తాత్కాలిక నాయకులుగా వ్యవహరించారు. 1963లో వియన్నాలో జరిగిన "కాన్సులర్‌రిలేషన్స్" మహాసభకు ఆయన భారతీయ ప్రతినిధి వర్గం నాయకుడుగా వెళ్ళారు. ఆ సమావేశంలో ముసాయిదా రచన సంఘానికి ఆయన అధ్యక్షులుగా ఎన్నికైనారు కూడా. ఇంకా పెక్కు అంతర్జాతీయ, ప్రాంతీయ సమావేశాలలో ఆయన భారతీయ ప్రతినిధిగా పాల్గొన్నారు.

1964లో కయిరోలో జరిగిన ఆసియన్ రాష్ట్రాల సభలో సయితం ఆయన పాల్గొన్నారు. 1966 ఫిబ్రవరిలో జెనీవాలో జరిగిన లా ట్రిబ్యునల్ సమావేశంలో ఆయన ఇండియా డిప్యూటీ ప్రెజెంటుగా పాల్గొన్నారు.

శ్రీ కృష్ణారావు అమెరికన్ సొసైటీ ఆఫ్ ఇంటర్నేషనల్ లా లో సభ్యుడు. "మారైజేమ్ లా"కు చెందిన ఇండియన్ ఇయర్ బుక్ సంపాదక వర్గంలో ఆయన సభ్యులు. "ఇండియన్ సొసైటీ ఆఫ్ ఇంటర్నేషనల్ లా"కు ఆయన ఉపాధ్యక్షులు. ఇండియన్ జర్నల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లా సంపాదక వర్గంలో కూడా ఆయన సభ్యులు.

అంతర్జాతీయ న్యాయశాస్త్రానికి సంబంధించిన అనేక వ్యాసాలను ఆయన రచించారు. పెక్కు అమెరికన్ న్యాయశాస్త్ర పత్రికలలో ఆయన వ్యాసాలు ప్రచురించబడ్డాయి.

ఇండియా-చైనా వివాదంపై ఆయన వ్రాసిన పెక్కు వ్యాసాలు ఇతర దేశాలలోని పెక్కు పత్రికలలోకి అనువదించబడ్డాయి. 1962లో దౌత్య సంబంధాలపై వియన్నాలో జరిగిన సభలైన, 1963 లో "కాన్సులర్ రిలేషన్స్"పైన జరిగిన సభపైన ఆయన పాఠ్యగ్రంథాలను తయారు చేస్తున్నారు.

1964 లో కయిరోలో జరిగిన ఆసియన్ రాష్ట్రాల మహాసభ విహారసు చేసిన సూత్రాల ప్రాతిపదికపై శాంతియుత సహజీవనానికి సంబంధించిన కొన్ని సిద్ధాంతాలను రూపొందించడం శ్రీ కృష్ణారావు అధ్యక్షుడుగల సమితి సంఘం కర్తవ్యం.

ప్రఖ్యాత న్యాయశాస్త్రవేత్త అయిన శ్రీ రావు సారథ్యంలో ఈ కమిటీ తరపున అప్పగించబడిన కార్యక్రమాన్ని ఆయ ప్రదంగా నెరవేర్చగలదని విశ్వసించేందుకు ఆశించవచ్చు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 12

Applications are invited for undermentioned posts. Age as on 1.1.66 must be within the prescribed age limits but is relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 18th April, 1966 (3rd May, 1966 for applicants from abroad). Treasury receipts not acceptable.

Post at S. No. 7 permanent. Post at S. No. 5 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 1 and 8 temporary. Post at S. No. 4 temporary but likely to continue. Posts at S. Nos. 2, 3 and 6 temporary but likely to be made permanent.

One post at S. No. 1, post at (A) in S. No. 6 and post at S. No. 4 reserved for Scheduled Castes candidates. Post at S. No. 2 reserved for Scheduled Tribes candidates. If no such suitable candidates are available, all the posts to be treated as unreserved.

1. TWO DIVISIONAL ENGINEER CONSULTANTS (MECHANICAL), MINISTRY OF TRANSPORT & AVIATION. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering of a recognised University or equivalent. (ii) Must have served as an apprentice in Mechanical Engineering works. (iii) About 5 years' experience in a responsible capacity in the running and maintenance of Mechanical construction equipment on big projects. (iv) Experience in large scale repair work and handling of stores.

2. ONE DEPUTY DIRECTOR (SCHOOL HEALTH EDUCATION), CENTRAL HEALTH EDUCATION BUREAU, DIRECTORATE GENERAL OF HEALTH SERVICES, NEW DELHI. Pay Rs. 1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) At least second class Master's degree in Arts or Science from a recognised University. (ii) Degree/diploma in Teaching/Education. (iii) About 12 years' experience in education of which about 7 years should be in planning, coordinating, organising and supervising work related to School Health Education and teacher training. (iv) Administrative experience.

3. ONE DEPUTY DIRECTOR (RESEARCH), CENTRAL HEALTH EDUCATION BUREAU, D.G.H.S. Pay Rs. 1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) At least second class M[illegible] degree in Anthropology, Psychology, Sociology or a recognised [illegible] (i) About 12 years' experience in applied or field research in social science on problems related to rural development, of which about 7 years' should be in behavioural research related to health and health education problems. (iii) Teaching experience in a recognised Public Health Institute.

4. ONE SCIENTIFIC ASSISTANT (CHEMICAL), NATIONAL TEST HOUSE, BOMBAY, D.G.S.&D., MINISTRY OF INDUSTRY & SUPPLY. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: M.Sc. degree in Pure or Applied Chemistry or a Degree in Chemical Engineering or Technology or equivalent. Number of posts likely to increase.

5. ONE DEPUTY KEEPER (ARCHAEOLOGY), NATIONAL MUSEUM, MINISTRY OF EDUCATION. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 45 years and below. Qualifications essential (i) Master's or equivalent Honours degree of a recognised University in Indian History or Sanskrit or Pali or Prakrit or Persian or Arabic or Archaeology. (ii) Diploma in Museology and 3 years' experience in a Museum of standing or a comparable institution. *OR* 5 years' experience in a Museum of standing or a comparable institution. (iii) Research experience with evidence of published research work. (iv) Field experience and practical training in Archaeology.

6. THREE LECTURERS IN FOREIGN LANGUAGES [ONE EACH FOR (A) CHINESE (B) FRENCH AND (C) RUSSIAN] INDIAN MILITARY ACADEMY DEHRA DUN, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Degree of a recognised University or equivalent. (ii) Degree or diploma of a recognised University/Institution or equivalent in Chinese/French/Russian. (iii) Proficiency in English.

**7. ONE LECTURER IN THE DEPARTMENT OF COAL MINING & MINING MACHINERY, INDIAN SCHOOL OF MINES, DHANBAD, MINISTRY OF EDUC

'దేశభక్త' శ్రీ కొండా వెంకటప్పయ్య

"సమాజంలో కలుపుగోలు శక్తి అంటూ ఒకటున్నది. ఈ శక్తే లేకుంటే మానవ సమాజం ఏనాడో విచ్ఛిన్న మయేది" "అనే ఎం.ఎన్. రాయ్ ప్రవచనాన్ని అక్షరాలా అవగాహనం చేసికొన్నది కొండా వెంకటప్పయ్య పంతులుగారే అనుకుంటాను. కొన్ని ఉద్యమాలకు ఆయనే ప్రధాన కర్త అయినా, ఆయనే మూలవిరాట్టు అయినా, దానిపై కేవలం తమ ఒక్కరి స్వంత ముద్రను మాత్రమే వేయక, తనతో పాటు నలుగురిని కలుపుకోపోవటం, ఏ ఉద్యమం ఏ ఒక్కరి సొత్తు కాదు, అది సమష్టిది అని ఆయన ప్రతిసారి గుర్తి చేస్తూపోతుండేవారు. అనేక ఒడుదుడుకుల నుంచి, క్లిష్ట స్థితి నుంచి కాంగ్రెస్‌పార్టీని, దేశాన్ని ఆయన ఈ విధంగానే ప్రభావితం చేస్తుండేవారు.

ఆధునిక ఆంధ్రదేశానికి చైతన్యం కలిగించిన తొలి మహానాయకులలో శ్రీ కొండా వెంకటప్పయ్య ఒకరు. ఈనాడు ఆంధ్రత్వం సజీవం కావడానికి ఆనాడు ఆయన సల్పిన అకుంఠిత కృషే కారణం. ఆయన బ్రిటిష్ సామ్రాజ్య తత్వాన్ని అసహ్యించుకున్నారేకాని, బ్రిటిషర్లను ఏవగించుకోలేదు. దానినత్వంనుంచి దేశాన్ని విముక్తి చేయ పూనారేకాని, తెల్లదొరతనానికి బదులు నల్లదొరకనాన్ని ఆయన కోరలేదు. ఆర్థికంగా, సామాజికంగా సంపూర్ణస్వేచ్ఛ లేకుంటే ఈ జాతి ప్రజల మోక్షం లేదని ఆయనకు తెలుసు. ఈ విషయంలో ఆయనకు వరిదులు లేవు. అందుకే తమకు తాముకాక నలుగురిని తమతోపాటు ముందుకు నడిపించేవారు. అది మంచికే దారితీస్తుందనుకుంటే నలుగురినీ ముందువుంచి తాము మాత్రం వెనుక మేధనరీక్షకులై నిలిచేవారు. స్థూలంగా ఆయన రాజకీయ, సాంఘిక జీవితం ఇలా గడిచింది.

గుంటూరు పురపాలక సంఘం వ్యవహారాలనుంచి ఢిల్లీలో గల కాంగ్రెస్ వీధుల వరకుగల అన్ని రాజకీయాలలో ఆయన పాత్ర వున్నది. సంఘ సంస్కరణ, పత్రికారచన, జాతీయ విద్యావిధానం, ఆంటీనాన్ హరిజనోద్ధరణ, గ్రంథాలయోద్యమం తదితర అన్ని రంగాలలోను శ్రీ వెంకటప్పయ్య ప్రముఖ పాత్ర వహించారు. కేవలం రాదకీయంగానే కాక, ఈ అన్ని రంగాలలో సయితం స్వాతంత్ర్యం కావలెనని ఆయన ఎలుగెత్తి చాటారు. నిజానికి, దేశాన్ని పీడించినది వరపాలన మాత్రమే కాదు, మన సాంఘిక అసమానతలు, అవిద్య, భావ దారిద్ర్యంకూడ. కనుక, వరాయి పరిపాలనతో పాటు వీటిని ఆయన సమూలంగా, సామూహిక శక్తితో తొలగించ యత్నించారు.

గ్రంథాలయోద్యమం

దేశ స్వాతంత్ర్యోద్యమానికి గ్రంథాలయోద్యమం పాఠశాల వంటిది. 1900 సంవత్సరంలో గుంటూరులో ఎంగ్‌మెన్స్ లిటరరీ అసోసియేషన్ అనే ఒక సమితిని స్థాపించారు. ఈ సమితి స్థాపకులు కొండా వెంకటప్పయ్య. ఉన్నవ లక్ష్మీనారాయణ, స్వామి సీతారాం, వెలగపూడి సుబ్బారావు వభృతులు ఇందుకు తోడ్పడ్డారు. ఈ సమితినే ప్రథమాంధ్ర మహాసభకు ఆహ్వాన సంఘం ఏర్పడినది.

● 1918 నవంబర్ 16 వ తేదీన మద్రాస్‌లో జరిగిన అరవ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభలో శ్రీఅయ్యంకి వెంకటరమణయ్య కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా కాశీనాథుని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కొండా వెంకటప్పయ్య తదితరులు అరుగురిని నియమించారు.

లార్డ్ వెల్లింగ్డన్ గవర్నర్‌గావున్న 1937 ప్రాంతంలో 18 నెలలపాటు మద్రాస్ అసెంబ్లీలో కొండా వెంకటప్పయ్య సభ్యులుగా వుంటూ. అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగా వుంటూ, గ్రంథాలయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయవలెనని, అందుకు ఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయించవలెనని తీర్మానం ప్రతిపాదించారు. అది నెగ్గడానికి కృషి చేశారు. రాజకీయ గ్రంథాలు గ్రంథాలయాలలో వుండరాదనే వరతులు విధించినా ప్రభుత్వం ఆ తీర్మానాన్ని అంగీకరించింది ఆ యేడు రు. 20 వేలు కేటాయించవచ్చు కూడా. ఈ విధంగా గ్రంథాలయాలకు ప్రభుత్వం ఆదరణం లభించడానికి ఆయన కారకులయారు.

హిందీ వ్యాప్తి

భారత జాతీయ భాషగా హిందీని గాంధీజీ 1918 లోనే గుర్తించారు. మరుసటేడే పండిత హృషికేశ శర్మద్వారా ఇందరు ఆంధ్ర జాతీయ కళాశాలలో హిందీ భాషా బోధనకు పాఠశాలలు కల్పించారు. 1936లో విజయవాడలో ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సంఘం స్థాపించారు. ఇందుకు కృషి చేసిన కొండా వెంకటప్పయ్యనే తొలి అధ్యక్షులుగా నియుక్తుని చేశారు. ఉపాధ్యక్షులు వట్టాలి సీతారామయ్య, కార్యదర్శి పీరుపాటి వెంకటనుర్నారావు, కోశాధిపతి ఎర్నేని లక్ష్మీనారాయణ. దేశభక్తుని అధ్వర్యంలో, విశ్వనాథ దౌర్యంతో విజయవాడలో కార్యాలయాన్ని స్థాపించారు. ప్రచురణాలయం ప్రారంభించారు. చిత్రకళాలయం కూడా ఏర్పాటుచేశారు.

ఖాదీ ఉద్యమం

ఇద్దరు ఉద్యమ వ్యక్తిత్వాలుగా గాంధీజీ నెలకొల్పిన అఖిలభారత సాంఘిక సంఘం ఒకటి. దానికి 1929 వరకు కొండా వెంకటప్పయ్య ఏజెంట్‌గా, స్వామి సీతారాం (గొల్లపూడి సీతారామశాస్త్రి) ఆంధ్రశాఖకు కార్యదర్శిగా, గుంటూరు ప్రధాన కేంద్రంగా ఖద్దరు ప్రచారం చేశారు. ఏడవ వట్టాలి సీతారామయ్య ఏజంట్ కావడంతో కార్యస్థలం బందరుకు మారింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఉన్నత విద్యాభ్యాసానికి మాతృభాష వికాసానికి ఆంధ్రులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం కావలెనని ఆయన ఆంకాంక్షించారు. అందుకు హరిసర్వోత్తమరావు ప్రభృతి ఆంధ్ర నాయకులు తీవ్రకృషి సల్పారు. ఫలితంగా 1926లో ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపించారు. ఆంధ్రోద్యమంలో ఇదొక ముఖ్య ఘట్టం.

ఉమెన్ రిఫైజాన్స్

వితంతు శ్రీ పునర్వివాహోద్యమం బందరులో ప్రథమంగా 1906 లో ప్రారంభమయింది. శ్రీ బోడపాటి జగన్నాథరావు వితంతును చరణయమాడారు. కొండా వెంకటప్పయ్యపంతులు అధ్వర్యాన చెన్నాప్రగడ భానుమూర్తి, సుబ్బారావు కృష్ణారావు తదితరుల నాయకత్వాన ఆ వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది.

మహిళలు పాఠశాలకు వెళ్ళలేకపోయినా, నేడుగా మెట్రికీకు హాజరయే ఏర్పాటుచేయ దండ్యారా శాసనసభ్యులుగా కొండా వెంకటప్పయ్య శ్రీ విద్యావ్యాప్తికి తోడ్పడ్డారు.

వారిజనోద్యమం

అర్థశతాబ్దిపాటు కొనసాగిన ఆయన కాంగ్రెస్ రాజకీయ జీవితలో హరిజనోద్యమానికి సయితం అత్యధిక ప్రాధాన్యత విచ్చారు. గుంటూరులో ఉన్నవ లక్ష్మీనారాయణ కారదానికేతన్ నెలకొల్పడానికి ప్రోదిచేసినది ఆయన. ఆ రోజులలోనే ఒక హరిజన నాయకుడు తన కుమారుని పాఠశాలలో చేర్పించి, ఆగ్రకులంవారి ఆగ్రహానికి లోనై, వసతి సౌకర్యం కల్పించవలసినదిగా ఉన్నవవారిని కోరారు. ఇది సీతారామయ్య ఆలయాలకు ఒక పరీక్షవంటిది. లక్ష్మీనారాయణ ఈ సమస్యను వెంటనే కొండా వెంకటప్పయ్య పంతులు దృష్టికి తెచ్చి, సమస్యను పరిష్కరించవలసినదిగా కోరారు. వెంటనే ఆ సమస్యను పరిష్కరించారు, ఆ కుర్రను ఆయన తమ ఇంట్లోకే చేర్చుకున్నారు.

రాయలసీమకు చెందిన తాడిపత్రినుంచి హరిసర్వోత్తమరావు "మాతృసేవ" పత్రికను ప్రచురిస్తున్నారోజులవి. 1924 ఏప్రిల్ 13 వ తేదీ సంచికలో ఒక పిలేరివలసిన వార్తను బట్టి, అంతకు ఒక వారోజుల క్రితం వెంకటప్పయ్యపంతులు, హరిసర్వోత్తమరావు పెనుగొండ వెళ్ళారు. అక్కడి "యూనియన్‌బోర్డ్"వారు "అంటరాని వారైన మెంబరు మహారాజులగు" దళిత బాబన్న అధ్వర్యాన స్వాగతపత్రం సమర్పించారు ఆ సందర్భంలో "దేశభక్త" అని సన్నిహితులు లిరి: "దేశంలో అంటరానితనం వున్నంతవరకు స్వరాజ్యం స్వరాజ్యం కాదు"

రాయలసీమ కరవు నివారణకు 1943 లో ఆంధ్ర మహాసభ కృషి సేసినది. బొంబాయిలో కూడా సహాయక కమిటీ ఏర్పడినది. ఆంధ్ర మహాసభ కరవున "దేశభక్త" బొంబాయి వెళ్ళి అక్కడి కమిటీవారికి తోడ్పడ్డారు. ఆ కమిటీకి సుప్రసిద్ధ చిత్రకారులు చావలి నాగేశ్వరరావు కార్యదర్శి. మొత్తం అక్కడ సు 1 30 000 నగదు, 3 200 ధోవతులు వెయ్యి చీరలు మొదలైనవి సేకరించుకు వచ్చారు.

గుంటూరు పురపాలక సంఘానికి చైర్మన్ డెలిగేట్‌గా వెంకటప్పయ్యపంతులు 1916 జనవరి 18 నుంచి 31 వ తేదీవరకు; తిరిగి ఆ సంవత్సరమే మే నెల 15 నుంచి 22 వ తేదీ వరకు వ్యవహరించారు. కేవలం వివాదాలను పరిష్కరించడానికే ఆయన ఇందుకు అంగీకరించారు.

"కృష్ణాపత్రిక" స్థాపన

బందరు ఆంధ్ర జాతీయ కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి కాదు, "కృష్ణాపత్రిక"ను ప్రారంభించడంలో కూడా ఆయన ప్రధాన పాత్రిక వహించారు. ప్రజలలో జాతీయ భావాలవ్యాప్తికి 1912 లో బందరులో "కృష్ణా డిస్ట్రిక్ట్ అసోసియేషన్"ను నెలకొల్పాయనే స్థాపకులు కొండా వెంకటప్పయ్య పంతులు, వేమూరి సుబ్బారావు, కిట్టమూడి చిరంజీవరావు, కెపి హనుమంతరావు దాసు నారాయణరావు, పురాణం వెంకటప్పయ్య, కొడాలి శివరామకృష్ణరావు ముట్నూరు కృష్ణారావు, వేమవరపు రామదాసుపంతులు ప్రభృతులు. ఈ అసోసియేషన్ తరపున "కృష్ణాపత్రిక"ను ప్రారంభించారు దీనికి ప్రథమ సంపాదకులు కొండా వెంకటప్పయ్య, దాసు నారాయణరావు కాగా, పదవ వేమవరపు రామదాసుపంతులు ముట్నూరు కృష్ణారావు సంపాదకత్వ బాధ్యత వహించారు. ఈ అసోసియేషన్ తరపున "కృష్ణాపత్రిక"తో మాత్రమేకాక మ్యూటిక్ లాంటర్లు, దేశపటాలు, చరిత్ర, ప్రకృతి శాస్త్రాలు మొదలయినవాటితో పాఠశాల సంవత్సరాల పాటు ఈ రూపాన్ని ఏకంచేస్తూ రాజకీయ విజ్ఞానం ఎనజల్లారు.

రైతు సమస్యలు

కృష్ణా డెల్టాలో తాటి రూములు, గాలి తూములు వివాదం సమయంలో గుంటూరు వచ్చిన మద్రాస్ గవర్నర్‌కు పౌరసంఘం తరపున ఆయన సన్మానపత్రం సమర్పిస్తూ డెల్టాలో మాగాణి రైతులకు కలుగుతున్న నష్టనష్టాలను నిర్భయంగా వివరించారు.

ఆదవి పుల్లరి వసూలుచేయడంలో అధికారులు అవలంబిస్తున్న నైచ్యాన్ని సయితం ఆయన ఉపన్యాసం ఎడుట నిస్సంకోచంగా బయటపెట్టారు.

1916లో కృష్ణాజిల్లా రైతులకు రూపాయకు పావలా వంతున నీటిపన్ను హెచ్చించడానికి ప్రభుత్వం ప్రయత్నించినప్పుడు వెంకటప్పయ్య పంతులు అధ్వర్యాన రివిజనల్ కాంగ్రెస్ పెద్ద యెత్తున ఆందోళన సల్పింది. ఈ విషయంలో 1917 నవంబర్‌లో మాంటేగ్‌వద్దకు రాయబారం పంపడానికి ప్రత్యేక ఆంధ్ర మహాసభ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతన అధ్యక్షులుగా విజయవాడలో జరిగినది. కొండా వెంకటప్పయ్య, న్యాపతి సుబ్బారావు, పట్టాభి సీతారామయ్య, మోదర్ల రామచంద్రరావు ప్రభృతులతో ఆ రాయబారవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఆంధ్రోద్యమం

1904లో జరిగిన బెంగాల్ విభజనను 1911 డిసెంబర్‌లో లార్డ్ హార్డింజ్ రద్దు చేసి, బీహార్ రాష్ట్రాన్ని భాషా ప్రయుక్త సిద్ధాంతంపై ఏర్పరచడంతో 1908 నుంచి లోన తుకతుకలాడుతున్న ఆంధ్రోద్యమం ఒక్కసారిగా పెల్లుబడింది. నిజానికి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నినాదం 1874నుంచే వున్నది. ఆ యేడు గుంటూరులో జరిగిన కృష్ణాజిల్లా కాంగ్రెస్ మహాసభలో ఇది వ్యక్తమయింది. తిరిగి 1912లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ మహాసభ నిడదవోలులో జరిగినప్పుడు ఇది చర్చనీయాంశమయింది. గుంటూరు జిల్లా ఇండియాలోనే ప్రథమ జిల్లాసభ ఆంధ్రమహాసభ తొలి సమావేశం బి. ఎల్ శర్మ అధ్యక్షతన బాపట్లలో జరిగింది. 1917 లో నెల్లూరులో జరిగిన అయిదవ మహాసభకు వెంకటప్పయ్య పంతులు అధ్యక్షులు.

భారత రాజ్యాంగంలో మార్పు చేసే సందర్భంలో 1921లో ఇండియా కార్యదర్శి మాంటెగ్, లార్డ్ చెమ్స్‌ఫర్డ్ మద్రాస్ వచ్చినప్పుడు ఆంధ్రరాష్ట్ర నిర్మాణం నిమిత్తమై కొండా వెంకటప్పయ్య ప్రభృతులతో వెళ్లిన ప్రతినిధి వర్గం విజ్ఞప్తి సమర్పించింది. ఫలితంగా రాష్ట్ర నిర్మాణం జరగకపోయినా శాసన సభలలో అధిక సంఖ్యాకులు ప్రత్యేక రాష్ట్రం కోరితే ప్రభుత్వం అంగీకరించవచ్చునని చట్టంలో పేర్కొన్నారు.

1916 నవంబర్ 30 వ తేదీన లక్నోలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం కానుండగా వెంకటప్పయ్య పంతులు మరి 40 మంది సంతకాలతో మద్రాస్‌లో తెలుగు జిల్లాల విభజన, ప్రత్యేక రాష్ట్రాలను కోరుతూ విజ్ఞప్తి పంపారు. 1917 లో ఆంధ్ర రాష్ట్ర కోసం కాంగ్రెస్‌లో ప్రత్యేక ఉద్యమం ప్రారంభ మయినది. అనీబిసెంట్ అధ్యక్షతన 1917 డిసెంబర్‌లో జరిగిన కలకత్తా కాంగ్రెస్‌లో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాదు, ఆ సభలలోనే తిరిగి నాలుగవసారి ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రులు న్యాపతి సుబ్బారావును ఎన్నుకున్నారు. 1918 జనవరి 20 వతేదీన విజయవాడ టౌన్‌హాల్‌లో ఏర్పడిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం తొలి అధ్యక్షులు న్యాపతి సుబ్బారావు పంతులు, కార్యదర్శి కొండా వెంకటప్పయ్య. 1923 వరకు అయిదుసార్లు కొండా వెంకటప్పయ్య అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు కార్యదర్శులుగా వరుసగా జొన్నవిత్తుల గురునాథం, సిద్ధబోట్ల సూర్యనారాయణ, స్వామి సీతారాం, అయ్యదేవర కాళేశ్వరరావు వ్యవహరించారు.

బిపిన్ చంద్రపాల్ 1907లో ఆంధ్రలో పర్యటించారు. ఆ సమయంలోనే లాలా లజపతిరాయ్, అజిత్‌సింగ్‌లను ప్రభుత్వంపిర్యాదించి ప్రవాసానికి వ పిరది అసంతృప్తిపరిచే కృష్ణాజిల్లా రాజకీయ, సాంఘిక మహాసభలు నందిగామలో జరిగాయి. రాజకీయ మహాసభ వల్లురు సూర్యనారాయణరావు, సాంఘిక మహాసభకు కొండావెంకటప్పయ్య అధ్యక్షులు. ఈమహాసభ సందర్భంలో జరిగిన రెండు సంఘటనలు సభలోని సనాతనులకు కలవరపాటునేకాక దేశంలోనే సంచలనం కలిగించాయి. కొండా వెంకటప్పయ్య అధ్యక్షతన హరిజనులను తీసుకువచ్చి వేదికపై కూర్చోనబెట్టారు. వితంతు వివాహం చేసికొన్నవారితో కలిసి ఆ రాత్రి సహపంక్తి చావకూడు తిన్నారు.

ఉప్పు సత్యాగ్రహం

1930 జనవరి 26వ తేదీ భారత దేశ చరిత్రలో స్వర్ణాక్షరి లిఖితం. సంపూర్ణ స్వాతంత్ర్యం కావలెనని కాంగ్రెస్ తీర్మానించినది ఆ రోజునే.

ఆ సంవత్సరం మార్చి నెలలో మహాత్మా గాంధి 80 మంది అనుచరులతో సబర్మతి ఆశ్రమం నుంచి ఉప్పు సత్యాగ్రహం చేయడానికి దండికి పాదయాత్ర జరిపారు. ఆ సందర్భంలో ఆంధ్రలో ఉద్యమంప్రారంభించ వలసినదిగా కోరడానికి గాంధిజీ కొండావెంకటప్పయ్యను పిలిచారు. వెంకటప్పయ్య, సాంబమూర్తి, దండు నారాయణరాజు, కాళేశ్వరరావు బార్సాల్ వద్ద గాంధిజీని కలుసుకొన్నారు.

గుంటూరులోని తమ ఇంటి ఆవరణలో సందిళ్ల చేయించి, సత్యాగ్రహులను ఆహ్వానించి, ఉప్పు చేయించారు కొండా వెంకటప్పయ్య. ఈ సందర్భంలో ఇందరుకు ఎనిమిదిమైళ్లలోగల చిన్నాపురం సమీపం నాలుగు మైళ్లలో నిర్వహించిన సత్యాగ్రహ చరిత్ర ప్రసిద్ధిగాంచినది. ఏప్రిల్ పదవ తేదీన వెంకటప్పయ్య, ప్రకాశం, నాగేశ్వరరావుపంతులు ఆ క్షేత్రం సందర్శించి గుప్పెడుతో ఉప్పు తెచ్చారు. వారిని దారిలో పోలీసులు అడ్డాయించారు, మార్చి 31వ తేదీన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ గుంటూరులో సమావేశమై శాసనోల్లంఘనం జరపడానికి తీర్మానించినది.

వ్యాపకీకరణ దీక్షకు ఆ ఉద్యమాన్ని కాని, ఇతర ఉద్యమాలనుకాని వివరించడం లేదుకాని, నాడు ప్రజాశక్తి ఎలా పెల్లుబికినదో, వారిలో చైతన్యం ఎలా తొణికిసలాడినదో, మహోద్యమాలకు మన నాయకులన్నయంగా పారభ్యం వహించి అప్రతిహతంగా ఎలా ముందుకు నడిపారో "వీరగంధము తెచ్చినారము వీర లెవ్వరో చెప్పుడీ! పూసిపోతము మెకను పైకము పూలదండలు భక్తితో" మొదలయినవీ వీరపదాల ద్వారా తెలిసికొనవచ్చు.

కాంగ్రెస్ అధ్యక్షులు

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కార్యదులు హాజరయారు. కలకత్తా, నాగపూర్, అహమ్మదాబాద్, గయ, ఢిల్లీ కాంగ్రెస్‌లలో అంగీకరించిన అసహాయోద్యమ తీర్మానాన్ని తీవ్ర భేదాభిప్రాయాల మధ్య ఇక్కడ ఆమోదించారు. అప్పుడు వెంకటప్పయ్య పంతులు "అచ్చారావు మెమోరియల్" (శాసనసభ బహిష్కారవాది). నాగపూర్‌లో అంగీకరించిన నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించ సభ నిశ్చయించినది. వెంకటప్పయ్యపంతులు నిర్మాణ కార్యవాది.

అనేక విషయాలలో ఈ మహాసభ అతి కీలకమయినది. కాంగ్రెస్ అగ్రనాయకులలో కల భేదాభిప్రాయాలను అది తగ్గించినది. వినాయక సావర్కార్ నిరంతర నిర్బంధాన్ని ఖండించింది. "దేశబంధు" దాస్ అభిప్రాయాలు ఈ వారం బంధుమిత్రులతో తెగాదాలు వస్తవి. మీరు ఎవరికోసం ఎంతడబ్బు ఖర్చు పెట్టినా, మీ సుఖ, లాభాలను ఎంతగాత్యాగం చేసినా మీకు తృప్తి కలుగదు. ఈ శ్రమ, ఖర్చు అంతా వ్యర్థంగా కనబడుతవి. ఈ వారం స్థిరాస్తి లేదా దేనాలలోకి దిగవద్దు. చిక్కులు వస్తవి. ఈ వారం సాంఘిక కార్యకలాపాలలో జోక్యం కలిగించుకొనవలసి వస్తుంది. విద్యా వ్యాసంగాలలో అనుకూలత వుంటుంది. 25, 26 తేదీలలో అనారోగ్యం. పెద్ద ఖర్చుతో దూరపు ప్రయాణాలు.

మకరం : (ఉ. ఆషాఢ 2.పా. పా శ్రవణం, ధనిష్ఠ 1,2 3.)

గతవారంకన్నా ఈ వారం ఇంకా ఎక్కువ ప్రోత్సాహవంతంగా ఉంటుంది. నాల రోజుల నుంచి అశాంతి కలిగిస్తూవచ్చిన స్థిరాస్తి వివాదాలు ఈ సమయంలో కొంత పరిష్కారం అవుతవి. ఆరోగ్యం విషయంలో ఈవారం బాగా శ్రద్ధ తీసుకొనండి. అజీర్తి వంటి చికిత్సా వరకు పోవచ్చు. ఇకముందు పెద్ద అనారోగ్య ఉపద్రవాలభయం ఉండదు. వ్యాపారాలు లోగడ కన్నా లాభకరంగా సాగుతవి. ఉద్యోగంలో ఆదాయం పెరిగే అవకాశం ఉంది. విద్యాప్రయత్నాలలో విజయం కలుగుతుంది. 20, 21 తేదీలలో పైకి తెలియని పెద్ద ఖర్చులు, పుణ్యకార్యాలు.

కుంభం : (ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.)

మీరు ఈ వారం డబ్బును గురించిన చిక్కులను ఎదుర్కొనవలసివస్తుంది. ఒకదరిన చేసి మొత్తాలు న్యాయపరదవలసిన స్థిరాస్తి వివాదాలు కార్యక్రమాలపాలవుతాయి. ఈ సమయంలోనే ధైర్యతతో నిర్వహించవలసివున్న శుభకార్యాలు అందివస్తవి. ఇవి ఇలా ఉండగా మీకు తెలియకుండా కుటుంబంలో పెద్ద మొత్తాల ఖర్చులు వచ్చినవి, సుడిగుండంలోని గిరిపోలుమాదిరిగా మన్లు తిరుగుతారు. అందువల్ల కొంత దృఢ చిత్తంతో, అన్ని రంగాలలో హెచ్చరికతో మెలగవలసిఉంటుంది. వృత్తికి సంబంధించిన సమస్యలు కూడా కలుగుతవి. 24, 25 తేదీలలో స్వజనంతో వివాదాలు; నిత్యకొత్తవ్యాధులకు లోటు.

మీనం : (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారం అనేక బాధ్యతలు పైన పడుతవి. ఒక గ్రహపు పూర్తిగా తీరక ముందే మరొక బరువువచ్చిపడుతుంది. సన్నిహిత ఆప్తవర్గంలోని వారి చిక్కులు, మీ అనారోగ్యం, పిల్లలతోటి వ్యవహారపు గొడవలు అన్ని వైపులా చికాకు పెట్టుతవి, డబ్బు ఖర్చు పెరుగుతుంది. అకస్మాత్తుగా స్థిరాస్తి మొదలయిన విలువగల ధరంకన్నా వస్తు అయ్యేవారులు కూడా కనబడుతవి. ఈ వారం రెండవ సగంలో పుణ్యక్షేత్ర ప్రయాణాలు చేస్తారు. వారం మొదటి సగంలో పెద్దమొత్తాల వ్యవహారాలలో విశేషంగా డబ్బు నష్టగుతుంది. లోగడ చేసిన శుభకార్యాలకు సంబంధించి కొన్ని చికాకులు వచ్చిపడుతవి. వృత్తి వ్యాపారాలు సాధారణంగా ఉంటుంది. 25, 26 తేదీలలో ప్రయాణాలు, అధికారులవల్ల అశాంతి, అనారోగ్యం.

పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147.11 వి. కాలాతీవగర్, మద్రాసు.14.

దేశచిత్రాలను, లేఖలను రేడియో ఫొటోవలె టెలిఫోన్‌ద్వారా ప్రసారం చేసే పద్ధతిని నిశ్శబ్దమనీ ప్రవేశపెట్టింది. మామూలు టెలిఫోన్‌కు "ఫేసిమైల్ రైటర్" సాధనాన్ని అమర్చడం ద్వారా ఇది సాధ్యపడుతుంది

రాశిచక్రం

బుధ రవి కుజ		గురు రాహు	
శని	రాశిచక్రం		
శుక్ర			
	కేతు		

20-3-66 మొదలు 26-3-66 వరకు

గ్రహస్థితి : వృషభంలో రాహువు; గురువు 24 తేదీ సాయంత్రంవరకు వృషభంలో తరువాత మిథునంలో; వృశ్చికంలో కేతువు; మకరంలో శుక్రుడు; కుంభంలో శని; మీనంలో సూర్య, బుధ, కుజులు; చంద్రుడు కుంభ, మీన, మేష, వృషభాలలో.

* * *

వేరుశనగ వర్తకులకు ధరలు ఈ వారం తగ్గక, పెరగక నిలకడగా ఉంటవి. క్రమంగా పెరగవచ్చు అనే రోజులు కనబడుతుంది.

* * *

మేషం : (అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం మీ చేతినుంచి చాలా డబ్బు ఖర్చు అవుతుంది. ఇల్లో శుభ, సంతోష ప్రయోజనాలు జరుగుతవి. సాటివారిలో గౌవ గౌరవం పొందగలుగుతారు. మీకు సుఖంగాని మనశ్శాంతిగాని ఉండదు. ప్రతిరోజు ఏదో ఒక కారణం గురించి చాలా చికాకు పడవలసివస్తూ ఉంటుంది. ఆరోగ్యం సరిగా ఉండదు. కొన్ని సమయాలలో పెద్ద ఉపద్రవాలు తలెత్తవచ్చు. కోర్టు వ్యవహారాలకై డబ్బు విశేషంగా ఖర్చు అవుతుంది. ఇందువల్ల మీకు పొందగల లాభం తక్కువ. వృత్తి, ఉద్యోగాలలో క్రమఎక్కువ 24 25 తేదీలలో స్థిరాస్తి సంబంధమైన లేదాదేనాలలో అసుఖాలకు; బంధు, మిత్రులతో సమావేశం.

వృషభం : (కృత్తిక 3 పా. రోహిణి మృగశిర 2 1, 2 పా.)

చాలా రోజులనుంచి పరిష్కారం కాకుండా ఉన్న కోర్టు వ్యవహారాలు ఈసమయంలో పరిష్కారం అవుతవి. వీటివల్ల, మీకు మొదట లాభం పొందగలమని అనుకొని వుంటారు. కొత్తగా ఆలోచించుకొని చూస్తే "కరిమింగిన వెలగపండు" గా తెలుస్తుంది. ఈ వారం ఇన్ని రోజులనుంచి నిరుపయోగంగా వున్న యంత్రాలను, స్థిరాస్తిని ఉపయోగంలోకి తెచ్చుకోడానికి డబ్బు ఖర్చుపెట్టుతారు. పిల్లల శుభకార్యాల ఆలోచనలు ఒక నిర్ణయానికి వస్తవి. ఉద్యోగంలో హోదా పెరిగే అవకాశం వుంది. 20, 21 తేదీలలో వ్యాపారాలవల్ల లాభం, దూరపు ప్రయాణాలు.

మిథునం : (మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3, పా.)

చాలాకాలం నుంచి మీతో కలిసి ఉండని కష్టసుఖాలలో భాగం పంచుకొని ఆత్మీయుడైన ఆప్తులు మీకు దూరంగా పోతారు. ఈ సందర్భంతో మీరు విపరీతంగా డబ్బు ఖర్చుపెట్టడం జరుగుతుంది. కుటుంబ విషయాలలో తలెత్తిన వివాదాలు, వ్యవహారాలు పరిష్కారం అవుతవి. ఈ సమయంలో మీరు విశేషమైన సహనం, త్యాగబుద్ధి పూనడం అవసరం. ఆరోగ్యం విషయం శ్రద్ధతో చూసుకొంటూ ఉండండి. పుణ్యకార్యాల నిర్వహణ సందర్భంలో బంధువులతో కలిసిమెలిసి నడవండి. వృత్తిలో శ్రమ యెక్కువగా ఉంటుంది. లాభం పొందగలుగుతారు. 22, 23 తేదీలలో కుటుంబంలో పెద్ద మొత్తాలుగా ఖర్చులు, కలతలు.

కర్కాటకం : (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

కాలం చాలా విచిత్రంగా నడుస్తుంది. మీ ప్రయత్నాలు ఎంతో సుఖంగా నెరవేరేట్టు పైకి కనబడుతూ ఉంటవి. మీమీద ఆదరాభిమానాలన్న అప్పుడు సహాయంచేయడానికి సర్వసిద్ధంగా ఉన్నట్టు కనబడుతూ ఉంటారు. ఆ అభిమానం, ఆదరత మాటలలో మాత్రమే మీకు అందుతుంది చేతలలో రవ్వంతయినా లాభం ఉండదు. విద్యావ్యాసంగాలలో అంతగా ప్రోత్సాహం కనబడదు. ఉద్యోగ, వ్యాపారాలలో చికాకులు ఎక్కువ. లాభంకన్నా వ్యయం ఎక్కువ. 20,21 తేదీలలో కలిగి ఉపద్రవాలు; నిందలు, తిట్టులు.

సింహం : (మఘ, పుబ్బ, ఉత్తర 1పా.)

ఈ వారం కూడా అశాంతిగా నే ఉంటుంది. డబ్బు విషయంలో మీవల్ల సహాయం పొందినవారు మిమ్మలను వ్యవహారపు చికాకులలోకిలాగి వేధిస్తారు. లోకులు యెదుట మీమీద నేరాలు మోపడానికి ప్రయత్నిస్తారు. మీరు అతిముఖ్యంగా ఎంచుకొని నెరవేర్చడానికి తలపెట్టిన కార్యక్రమాలపాలు ముందుకు సాగనివ్వరు. దీనికితోడు అడుగడుగునా అనారోగ్యం చేస్తూ ఉంటుంది. ఈ చిక్కులలో అస్తవ్యస్తపులను గురించి ప్రయాణాలు చేయవలసివస్తుంది. ఒక ఆప్త మిత్రుని ఆలోచనలతో, ఈ చిక్కులలో నుంచి బయటపడడానికి దారులు కనబడతవి. 25, 21 తేదీలలో వ్యాపారాలవల్ల నష్టపోవడం; ఖర్చులు ఎక్కువ.

కన్య : (ఉత్తర 2, 3 4 పా. హస్త, చిత్త 1, 2 పా.)

జీవిత స్వరూపంలో కొన్ని ముఖ్యమైన మార్పులు వస్తవి. చీకటిలోనుంచి వెలుతురులోకి వచ్చినట్టుగా ఉంటుంది. కొత్త సహాయం, ఆలంబనం లభిస్తుంది. మీ జీవిత బాధ్యతలు, భారాలు మీరే పైన వేసుకొని తృప్తిగా నిర్వహించగలిగి పోగలుగుతారు. ఇన్నాళ్ళవరకు ఇతరులు మీకు సహాయం చేస్తన్నామని చెప్పుకొనవలసిన అవసరం ఉండదు. ఈ విధమైన మార్పులో మీరు కొంత శ్రమపడడం జరుగుతున్నా అది క్రమంగా తోదదు. ఈ వారంకూడా ఖర్చుఎక్కువ, వ్యాపారాలలో లాభం కనబడదు. నౌకర్లవంటి వారితో తగాదాలు కలుగుతవి. 20, 21 తేదీలలో ఉద్యోగం కలిగి ఉపద్రవాలు; నిందలు.

తుల : (చిత్త 3, 4 పా. స్వ

రాజకీయరంగంలో కరణ్ సింగ్ ప్రవేశం?

శ్రీనగర్ రాజభవనం, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్ర గవర్నర్ అధికారనివాసం.

ఆ రాజభవనం ఒకనాడు అధికారానికీ, కాశ్మీర్ రాజవంశీయుల దర్పానికీ, ఆడంబరానికీ ఆటపట్టు.

ఆ రాజభవనం, కాశ్మీర్ చరిత్ర కంతటికీ సాక్ష్యంగా నిలచివుందో లేదోచెప్పలేముగాని, కొన్ని శతాబ్దాల సంఘటనలకు తదేకంగా తలికించిందనడం నిజం.

ఈ భవనంలో కూర్చుని కొన్ని సంవత్సరాల క్రితం మహారాజా హరిసింగ్ ఎన్నో కోర్టు జవాబులైన, ఎన్నెన్నో ఉత్తర్వులపైన అధికారముద్రలు వేశాడు. 1948 లో ప్రజాస్వామ్యమనే నినాదం చెలరేగడంతో ఈ భవనంనుంచి ఆయన నిష్క్రమించాడు. అంటే పదవిని త్యజించి, రాష్ట్రాన్ని వదలి వెళ్ళిపోయాడు.

కాశ్మీర్ లేఖ

ప్రస్తుతం రాష్ట్రగవర్నర్ శ్రీ కరణ్‌సింగ్ ఆ మహారాజు కుమారుడే; రాకుమారుడు గవర్నరై. నేడు ఆ భవనంలోనే నివసిస్తున్నాడు, అయితే, రాష్ట్రస్థితిగతులు, ప్రభుత్వ వ్యవహారాలు ఆయనకు చికాకును కలిగిస్తున్నాయి; వదవి అనేది ఆయనకు "ముళ్ళకిరీటం"గా వుంది. ఆ జీవనం ఒక కత్తులబోనుగా అయిందట. కారణం, రాష్ట్రవ్యవహారాలలో కల్పించుకోడానికిగాని, స్థితిగతులు విమర్శించడానికిగాని ఆయన హోదా అవరోధంగా వున్నది. తత్కారణంగా ఆయన గవర్నరు పదవికి రాజీనామా ఇచ్చి రాజభవనంనుంచి బయటపడి రాజకీయరంగంలో ప్రవేశించాలని ఆత్రుతపడుతున్నాడు.

ముప్పైమూడేళ్ళ రాకుమారుడు డాక్టర్ కరణ్‌సింగ్ తన నిర్ణయాన్ని డోగ్రా నాయకులకు, డోగ్రా సంస్కృతీ, పత్రికా సంస్థలకు తెలియజేశాడు.

నిజం చెప్పాలంటే ఆ డోగ్రా నాయకులు శ్రీ కరణ్‌సింగ్ నాయకత్వాన్ని ఆపేక్షిస్తూ ఎంతో కాలంగా నిరీక్షిస్తున్నారు.

శ్రీ కరణ్‌సింగ్ చాలా చిన్నతనంలోనే రాజకీయాలలోను, పాలనా వ్యవహారాలలోను ప్రవేశించడం తప్పని సరైంది. షేక్ అబ్దుల్లా వర్గం అధికారాన్ని చేజిక్కించుకోవడంవల్ల 1948 లో మహారాజా హరిసింగ్ రాష్ట్రం నుంచి నిష్క్రమించడం జరిగింది. నాటికి యువరాజు కరణ్‌సింగ్ స్వేచ్ఛాదృష్టిని, వ్యక్తిగత అభిప్రాయాన్ని అలవరచుకోలేక ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆయనను ఆయన తండ్రి ఆదర్శాలకు, ఆశయాలకు విరుద్ధంగా రీజెంట్‌గా నియమించారు. తర్వాత ఆయన జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికి "సదర్-ఇ-రియాసత్" కావడం జరిగింది. అయితే, ఈ విషయంగా ఆయనకు, ఆయన తండ్రికి మధ్య అగాధమే ఏర్పడిందని, తండ్రిని దూరం చేసుకోడానికి కుమారుడు నిశ్చయించాడన్న విషయం పాఠకులకు తెలియనిదికాదు.

నాటినుంచి శ్రీ కరణ్‌సింగ్ మౌనంగా రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలను తిలకిస్తున్నాడు.

కారణాలేమిటి?

అయితే రాజీనామాకు గల కారణాలేమిటి?

ఈ ప్రశ్నకు సమాధానం ఆయన చెప్పడంలేదు. ఆయన సహచరులైన డోగ్రా నాయకులు, వారి వారి అనుచరులు చెబుతున్న మాటలనుబట్టి, కొన్ని నిర్ణయాలకు రావలసి వస్తున్నది. ఆయన కూడా చేరుతేగాని, పాలనలో ఆయన పెత్తనం ఏమీ లేదని. రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య జరిగే నిర్ణయాలలో ఆయనను మరచిపోవడమే జరుగుతున్నదని. పాలనావ్యవహారాలలో కూడా ఆయనను సంప్రతించడమనే మాటే లేదని వారు అంటున్నారు.

అయితే, గవర్నర్ పదవికి రాజీనామా ఇవ్వదలచుకున్న డాక్టర్ కరణ్‌సింగ్ రాజకీయ కార్యక్రమ మేమిటి? కేవలం జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికే పరిమితమై వుంటుందా, లేక అఖిలభారత స్థాయిలో వుంటుందా? ఈ ప్రశ్నలకు సమాధానాలు రావడంలేదు.

అయితే, ఒక విశేషం గమనించదగ్గది, డాక్టర్ కరణ్‌సింగ్ భవిష్యత్, రాజకీయ జీవితం. మాజీ సంస్థానాధీశ్వరుల మధ్య ఆయన పలుకుబడిమీద ఆధారపడి వుంటుందని వినబడుతున్నది, ఉత్తర భారతదేశంలోని మాజీ సంస్థానాధీశ్వరులలో ఆయనను ప్రముఖ వ్యక్తిగా పరిగణించడం నేటికీరద్దు. ఈనాటికి కూడా ఉత్తర భారతంలోని మాజీ సంస్థానాధీశ్వరులు ఆయనను కలుసుకొని, రాజకీయాలను గురించిన సలహాలు తీసుకొనడం జరుగుతున్నదంటే సందేహం లేదు. మాజీ సంస్థానాధీశ్వరులందరు చేరి దేశంలో రాకుమారుల పార్టీ నొకదాన్ని స్థాపించే యోచన ఇటివలే వుండేది.

సుమారు ఒక నెలక్రితం ఆయనను గురించిన విపరీత అభిప్రాయాలతో పత్రికా ప్రపంచంలో విశేష ప్రచారమే జరిగింది. అయితే అది ఆయన తప్పుగాదు. పత్రికల తప్పుకాదు. అది లండన్ దినపత్రిక "టైమ్స్" విలేకరి తంతు. జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాన్ని భాషాప్రాతిపదికతో విభజించాలని ఆయనకోరుతున్నట్టు, డోగ్రాలు అధికంగాగల హిమాచల్‌ను జమ్మూతో విలీనం చేయాలని ఉద్దేశిస్తున్నట్టు "టైమ్స్" ప్రచురించింది.

ఈ విషయంలో శ్రీ కరణ్‌సింగ్ ఎటువంటి వ్యాఖ్యానాలు చేయడానికిగాని, సమాధానాలు చెప్పడానికిగాని నిరాకరించాడు. అయితే, పై అభిప్రాయాన్ని జమ్మూ డోగ్రా నాయకులు బహిరంగంగా వ్యక్తం చేయడం, జమ్మూకాశ్మీర్ న్యూఢిల్లీలోని అధికారవర్గాలు, రాజకీయవర్గాలు తీవ్రమైన అసమ్మతిని తెలపడంమాత్రం జరిగింది.

పరిస్థితులను పరిశీలిస్తే శ్రీ కరణ్‌సింగ్ రాజకీయ రంగంలో ప్రవేశించడం నిజమనే తోస్తున్నది.

ఈ విషయాన్ని డోగ్రా నాయకులు బలపరుస్తున్నారు.

అయితే, కాశ్మీర్ గవర్నర్ శ్రీ కరణ్‌సింగ్ ఎప్పటికప్పుడు న్యూఢిల్లీలోని కేంద్ర నాయకులతో సంప్రతింపులు జరపడం జరుగుతునే వుంది; తరచు న్యూఢిల్లీకి వెళ్ళడం, కాశ్మీర్ పరిస్థితులను గురించి ముందాలోచన జరపడం చూస్తే, ఆయన వైఖరికి, ఆశయానికి ఇంత వైరుధ్యమా అనిపిస్తుంది.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య గత సంవత్సరం వాటిల్లిన సాయుధ పోరాటకాలంలో, రక్షణ కార్యక్రమాలలో ఆయన పాల్గొని, సరిహద్దులో ఎక్కడచూచినా తానై, ప్రజలలో చైతన్యాన్ని కలిగించాడు. చైతన్యంగా వారు ఉన్నత ప్రమాణాలను చేరుకోడానికి కారకుడయ్యాడు.

క్రింద రివ్వున దూసుకుపోయే శుపాకీగుళ్ళ మధ్యగా, పైనుంచి బాంబుల వానకురుస్తుండగా ఆయన సైనిక స్థావరాలను సందర్శించి, వారికి మరింత ఉత్సాహాన్ని కలిగించాడు. ఆ అసాధారణ పరిస్థితిని ఎదుర్కొనడానికి, మహిళా సంఘాలను నెలకొల్పడం కోసం తన సతీమణిఅయిన రాణి యశోరాజ్యలక్ష్మిని శ్రీనగర్‌కు పంపాడు.

జమ్మూ-కాశ్మీర్ రాజకీయరంగానికి చెందిన భారత వ్యతిరేక వాదులకు, అనుకూలవాదులకు డాక్టర్ కరణ్‌సింగ్ రాజకీయ రంగ ప్రవేశం చర్చనీయాంశమే అయింది,

ఆయన గవర్నర్ పదవికి రాజీనామా ఇవ్వడమే జరిగితే, డోగ్రా నాయకుల అభిప్రాయాన్ని అనుసరించి "మహారాజా" బిరుదును దాల్చకతప్పదు. గవర్నర్‌గా వున్నంతకాలం తనను బిడుదులో సంబోధించవద్దని ఆయన డోగ్రా నాయకులను కోరాడు. ఏమైనా రాకుమారుడు రాజకీయ రంగంలో రేపో, మాపో ప్రవేశించడం సత్యం.

ఆక్రమిత కాశ్మీర్‌లోని పరిస్థితులు

ఆజాద్ కాశ్మీర్ అనే ప్రత్యేక ప్రభుత్వం లేదని, అది పాకిస్తాన్ జరుపుతున్న తంతని, కుట్రంగా వెల్లడైంది.

కాశ్మీర్‌పై దౌర్జన్యం జరిపి. అన్యాయంగా కొంతభాగాన్ని ఆక్రమించుకొని, తీరా భారతసేనలు రంగంలోకి దూకేసరికి, యుద్ధవిరమణ నినాదాన్ని రేపింది పాకిస్తాన్. అయితే ఆపై కాశ్మీర్‌పై దౌర్జన్యం జరిపిన సేనలుగాని, ఆక్రమిత ప్రాంతంలో ప్రభుత్వాన్ని నెలకొల్పిన వారుగాని తన వారని పాకిస్తాన్ ఒప్పుకోవడం లేదు. అదంతా ఆజాద్ కాశ్మీర్ అని, ఆజాద్ కాశ్మీర్ సేనలని, ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వమని, తనకుఏమీ తెలియదనిఅంటుంది. తీరా ఆ ఆక్రమిత ప్రాంతానికి రాజధాని అని పిలవబడే ముజఫరాబాద్‌కు వెళ్ళి చూస్తే, ప్రభుత్వ కార్యాలయాలపైన పాకిస్తాన్ జెండాలు ఎగురుతున్నవి, ఇక స్థానిక పాలనా వ్యవహారాలు చూస్తే ఉద్యోగులు, పాకిస్తాన్ ప్రభుత్వానికి చెందినవారే.

కాని, ఆజాద్ కాశ్మీర్‌కు, తనకుఏమీ సంబంధం లేదని ప్రపంచాన్ని మభ్య పెట్టడానికి పాకిస్తాన్ ఎన్నో ఎత్తులు వేస్తున్నది; తిప్పలు పడుతున్నది. ఆజాద్ కాశ్మీర్ అనేదిప్రత్యేక వ్రతిప్రత్తిగల స్వేచ్ఛా ప్రభుత్వమని నమ్మించడానికి విదేశాల వారు వెందరినో ముజఫరాబాద్‌కే ఆహ్వానించింది; భారత దేశంపై వారికి విచిత్రమైన అభిప్రాయాలను కల్గించడానికి పాకిస్తాన్ చేసిన ప్రయత్నం తన కుట్రలను తాను బయట పెట్టుకోడానికే తోడ్పడింది.

ఆజాద్ కాశ్మీర్ అనే పేరుతో తెరవెనుక నుంచి నాటకమాడడంలో పాకిస్తాన్ పెద్ద ఎత్తుగడ వేసింది, ఒక ప్రక్క పాకిస్తాన్ పేరు బయటకు రాకుండా ఆజాద్ కాశ్మీర్ పేరు మీదుగా భారత దేశంపై విష ప్రచారం జరుగుతుంటుంది, మరోప్రక్క కాశ్మీర్‌పై తనకు హక్కులున్నాయంటూ పాకిస్తాన్ బహిరంగంగా వ్రగల్భాలు పలుకుతుంటుంది. అంటే తన స్వప్రయోజనం కోసం ప్రపంచంలో భారత దేశాన్ని నికృష్టంగా చిత్రీకరించడానికి ఆజాద్ కాశ్మీర్ అనే పేరును ఉపయోగించుకుంటున్నదన్నమాట.

తన స్వార్థం కోసం పాకిస్తాన్ మరొక పనుగడకూడా పన్నింది. ఆక్రమిత ప్రాంతాలలోని స్థానిక నాయకులకు అధికారాన్ని ఎరచూపి, తాను గీసిన గీటులో నిలచి, తాను చెప్పిందంతా వారి పరంగా చేయమని అదేశించింది. కారణం మొదట తెలుసుకోలేక పోయారు; మతమనే పేరుతో కొంత, వారి వారి స్వార్థం కొంత, పాకిస్తాన్‌ను బలపరచడానికి నిర్ణయమయ్యారు. కాని పాకిస్తాన్ ఎత్తుగడల వెనుకున్న దాని నగ్నస్వరూపం వారిని భయభ్రాంతులను చేసింది. 1960 లో చాలామంది పారిపోయి శ్రీనగర్ చేరుకున్నారు.

కాశ్మీర్ వాసులపై జరిపిన అమానుష కృత్యాలను తెలుసుకున్న కొందరు పాకిస్తాన్‌ను తీవ్రంగా ప్రతిఘటించారు. ఫలితంగా నిర్బంధంలోకి తీసుకోబడి పలు కష్టాలే పొందారు. వారిలో ఆజాద్ కాశ్మీర్ ప్రెసిడెంట్ అనిచెప్పబడే ఛౌదరి ఇబ్రహీం, బారిస్టర్ గులామ్ అబ్బాస్, ఖుర్దల్‌లుకొందరు. వీరు పాకిస్తాన్‌ను వంతకాడుతూ, ఆజాద్ కాశ్మీర్ వాసులపట్ల వారి క్రూరవిధానాన్ని ఆమోదిస్తూ, కాశ్మీర్‌పై వారి వాదనను సమర్థిస్తున్నంత కాలం చాలా మంచివాళ్ళే అయ్యారు. సుఖాలూ అనుభవించారు. కాని తమను నామక్తమైన పాలకులనుచేసి, అంటే దిష్టి బొమ్మలను చేసి ముజఫరాబాద్‌లో తిష్ట వేసుకుని తమకంటె సర్వ సౌఖ్యాలు అనుభవిస్తూ, ప్రజలను క్రూరంగా హింసిస్తున్నారంటే, భరించలేక ఎదురు తిరిగారు. ఆ మాట వినరాగానే పాకిస్తాన్ మహోగ్రమైంది. ఆజాద్ కాశ్మీర్ ప్రెసిడెంట్ పదవినుంచి వారిని క్రిందకు దించి, కదల నివ్వకుండా, మెదల నివ్వకుండా మాట్లాడ నివ్వకుండా నిఘా పెట్టింది. (యు.పి.ఎస్)

పంచాయతీ వ్యవస్థ: కొన్ని ముఖ్యసూచనలు

పరిపాలనా నిర్వహణలో జాప్యాన్ని తొలగించడానికి ఆయా శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి సలహాలు కోరి, వాటిలో ఆచరణయోగ్యమైనవాటిని పాటించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు చేసిన నిర్ణయం ప్రశంసనీయం.

ఈ రంగంలో నాకు గల అనుభవాన్ని పురస్కరించుకొని, గ్రామపంచాయతీల పరిపాలనలో ప్రవేశపెట్టదగు ఈ దిగువ సూచనలు చేస్తున్నాను.

కార్యనిర్వాహకోద్యోగి లేకుండా ఏ పంచాయతీ వుండరాదు. పంచాయతీ ఆదాయం తక్కువగా వుంటే అట్టివాటిని రెండు, లేక మూడు పంచాయతీలను కలిపి గ్రూపుగా ఏర్పాటుచేసి ఒక కార్యనిర్వాహకోద్యోగిని నియమించాలి. ఆ ఉద్యోగి జీతాన్ని ఆయా పంచాయతీలు, ప్రభుత్వంవారు నిర్ణయించే ప్రకారం భరించాలి. ప్రస్తుత గ్రామ పంచాయతీలలో ఎక్కువచోటిలో అభిప్రాయ భేదాలదృష్ట్యాను, చాలామంది ప్రస్తుత సర్పంచ్‌లకు గవర్నమెంట్ విధులు తెలియనందున, కొంతమంది సర్పంచ్‌లు తమ, తమ స్వంతపనులు చూచుకుంటూ గౌరవమైన తమ పదవులకు గల బాధ్యతలు నెరవేర్చలేకపోతున్నందువల్ల ఈ మార్పు చాలా అవసరం, ఇందుకు ప్రస్తుతం పంచాయతీలలో చాలాకాలంనుంచి గుమాస్తాలుగా పని చేస్తూ అనుభవం గడించినవారిని ఎన్నుకోవాలి.

కార్యనిర్వాహకోద్యోగి సెలవుపైగాని, బదిలీపైనగాని వెళ్ళినప్పుడు అదనపు బాధ్యతలను సర్పంచ్‌పై వుంచరాదు. అట్టి సందర్భాలలో తిరిగి కార్యనిర్వాహకోద్యోగి వచ్చేవరకు ఆయా పంచాయతీలలోని సీనియర్ గుమాస్తాలకు చెక్కు "డ్రా" చేసే అధికారం ఒక్కటితప్ప, మిగిలిన అధికారం ఇవ్వాలి

అట్టి సందర్భాలలో చెక్కు "డ్రా" చేసే అధికారం పంచాయతీల విస్తరణాధికారికి దఖలుపర్చాలి. పంచాయతీ సమితులలో తహసిల్‌దార్‌లకు అధికారం ఇచ్చినా, కార్యనిర్వాహకోద్యోగి వున్నా, ఆఫీసు టైనందిన (రొటీన్) కార్యక్రమాలు గుమాస్తాలే చేస్తున్నందున ఇందువల్ల నష్టమేమీ వుండదు.

ప్రస్తుతం సుమారు 50 గ్రామాలకు కలిపి ఒక పంచాయతీ సమితి ఏర్పడింది. లోగడ 50 గ్రామాలకు కలిపి రెండు పంచాయతీ సమితులుండేవి. అందు ఒక్కొక్కదానిలో ఒక్కొక్క పంచాయతీల విస్తరణాధికారి వుండేవారు. అప్పట్లో 25 గ్రామాలను నెలకొక పర్యాయం చొప్పున ప్రతి గ్రామ పంచాయతీని తనిఖీచేసి, లోటుపాట్లు తెలపడానికి వారికి వీలుగాను. ఆలోటుపాట్లు తిరిగి పునరావృత్తం కాకుండా చూచుకొనడానికి పంచాయతీవారికి వీలుగానువుండేది. అట్టి 50 గ్రామ పంచాయతీలకు ఒక్క విస్తరణాధికారిని నియమించినందున అలా చేయడానికి వీలుకలగడంలేదు. అందుచేత లోగడవలె ప్రతి పంచాయతీ సమితికి ఇరువురు విస్తరణాధికారులను నియమించి, సమితిలో కొంతభాగం ఒకరు, మరికొంత భాగం వేరొకరి అజమాయిషీలో వుంచాలి.

బి. డి. ఓ. ల అజమాయిషీ

ఇందుకు కావలసిన అదనపు అధికారులను పంచాయతీ కార్యనిర్వాహకోద్యోగిగా ఎక్కువ సర్వీసు కలిగి, అనుభవం సంపాదించినవారిని నియమించాలి. వారిపై పంచాయతీ సమితి అధ్యక్షుడు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ల సరాసరి అజమాయిషీ తీసివేయాలి. లేనిచో వీరు ఆ అధికారులలేక వుండరానికిగాని ఎలా అనర్హులనిగా నిర్ణయించారో. అలాగే పంచాయతీకి ఏవిధమైన పన్ను చెల్లించనవసరం లేదని వ్యక్తిని కూడా అవర్గునిగా ప్రకటించాలి. అట్టివారికి పంచాయతీ రికార్డులు పరిశీలించే అధికారమివ్వరాదు, అలాచేస్తే పన్నుచెల్లించేవ్యక్తులు తాము చెల్లించిన పన్నులు సక్రమంగా ఎలా వినియోగించుకోవాలో ఆలోచిస్తారు. లేదంటే సత్యులలో "మనకేమిలే" అనే నిర్లక్ష్య భావం ప్రబలుతుంది.

గ్రామ పంచాయతీ సభ్యుల నుంచి, సర్పంచ్‌ల నుంచి పూచికత్తులు తీసుకోవాలి. వారిపరిపాలనలో ఏమైనా పంచాయతీకి నష్టం చేకూరే పనులుచేస్తే అట్టి నష్టాన్ని ఆ పూచీకత్తులనుంచి రాబట్టుకొనడానికి వీలు కలుగజేయాలి. ప్రస్తుతం పంచాయతీ ఉద్యోగస్తులనుంచి పూచికత్తులు తీసుకొనే విధంగా చేస్తే పంచాయతీవారు పంచాయతీకి నష్టం చేకూర్చే తీర్మానాలుగాని, పనులుగాని చేయక పంచాయతీ అభివృద్ధికి తగు ప్రోత్సాహకరంగా వుంటారు.

శ్రీ ఆర్.వి.ఎల్. నరసింహారావు

"శ్రీరాములూ!" అంటూ పిలిచారు బయటనుంచి ఎవరో. ఎవరేమిటి. ఆ గొంతును చూస్తేనే తెలిసింది అది తాతయ్యదని. తాతయ్యగారంటే ఎవరోకాదు. మా ఊరి పెద్ద, మా అందరి యోగక్షేమాలు వివారించేది ఆయనే. తలుపు తియ్యిరాజా. అంటూ పురమాయించారు నన్ను నాన్ననే వెళ్ళి తలుపు తీశాను. ఆయన్ని చూడగానే అక్కడ కూర్చున్న అమ్మ లేచి నుంచుంది. నాన్న లేచి నమస్కరించి సాదరంగా ఆహ్వానించారు. "ఏమయ్యా! రాములు ఏంచేస్తున్నావ్" అంటూ దుబ్బుగా పెరిగిన మీసాల లోవలనుంచి నవ్వుతూ నాన్నని పలకరించి నాన్న ప్రక్కనే నేల మీద చతికిలపడ్డారు తాతయ్య. అదేమిటండి, అలా క్రింద కూర్చున్నారు. ఇలా కుర్చీలో. . "ఎందుకయ్యా! పొలం గట్లవెంట దేకే మాకు ఎక్కజైతేనేం" అంటూ నాన్నను వారించారు. "ఏమిటో రాములూ! రోజూ పీడగ్గరకు వచ్చి విశేషాలు వింటేగాని తోచదు" అంటూ అక్కడ కూర్చున్న ఆయన తీరుచూస్తే అప్పుడే కదిలేలా కనబడలేదు. ఆయనమీద భలే కోపం వచ్చింది. కాని చేసేది లేక అక్కడనుంచి అడుకోవడానికి వెళ్ళిపోయాం.

మరి కోపంరాదూ! నెలవుమీద నాన్న వచ్చి ఇంక నాలుగు రోజులేగా అవుతా! అసలు రోజంతా నాకు బడి. సాయంత్రం బడినుంచివచ్చి అమ్మపెట్టిన టిఫిన్ తిన్నగానైనా తినకుండా, చెల్లెలు బుజ్జికో వంతపరి నాన్నచెప్పే విషయాలు వింటున్నా నాన్న ఒడిలో కూర్చొని వింతగా తిరిగిన నాన్న మీసాలు చూస్తూ. అమ్మ మా మాటలకు నవ్వుతోంది. ఇంతలో తాతయ్య వచ్చాడు. మరి కోపంరాకుండా ఏమౌతుంది. మళ్ళీ రాత్రి అయితే అన్నంతిని హోమ్‌వర్కు చేసుకునేసరికి రాత్రి రొమ్మిదిన్నర అవుతుంది. నిద్ర వచ్చేస్తుంది. అప్పుడు కబుర్లు చెప్పడానికి వీలుండదు. అందుచేత సాయంత్రమే కాస్త తీరుబడి. అప్పుడే కొంప మునిగిపోయినట్టు తాతయ్య రావాలా!

అవునులే పాపం. మా ఊళ్ళో వాళ్ళకు పొలం దున్నుకోవడం, కూలి చేసుకోవడం తప్ప ఏమితెలుసు. అందుకే నాన్న వచ్చినప్పుడల్లా అందరూ చేరి యుద్ధవిషయాలు తెలుసుకుంటారు నేనూ భోజనం చేస్తూ అమ్మతో చెప్పే విశేషాలు విని, అవన్నీ బడిలో రామూ వాళ్ళకు చెబుతే వాళ్ళు ఆశ్చర్యపోతారు. అసలు నమ్మరు. అప్పుడు మా నాన్నకన్నా తెలుసునేంటి అంటే తప్పు.

నాన్న మధ్యాహ్నంభోజనం మేమువచ్చేవరకూ చేయరు మాతో తినాలని. నాన్నకు అటు నేనూ, ఇటు చెల్లెలు ఎదురుగా కూర్చొని అమ్మవడ్డిస్తూ వుంటుంది.

లక్ష్మీ! ఎన్నాళ్ళ తరువాత ఇంత కమ్మటి వంట తింటున్నాను. అదైనా ఈ నెల రోజులు. ఆ తరువాత మళ్ళీ మార్పొచ్చాలు, మా తుపాకులు, మా గొడవాలు అంటారు. అంతవరకూ అంత సంతోషంగా ఉన్న అమ్మ ముఖం అశోలా అయిపోతుంది. ఇంతలో మాట మార్చేసి వైనాతో జరిగిన యుద్ధ విశేషాలు వర్ణించి చెపుతాడు. ఇలా పదిరోజులు గడిచిపోయాయి.

ఆ రోజు సాయంత్రం నాన్న వడిరోజే పడుకుని ఉన్నాను. చెల్లెలు బుజ్జి నాన్న నడ్డి మీదనుక్కి ఉయ్యాల ఊగుతోంది. మేమువుండరం నాన్న తెచ్చిన చిన్న రేడియో దగ్గర కూర్చున్నాము. ఆ రేడియో కరెంటు అక్కరలేదట, చిన్న చిన్న బేటరీలు అయితే చాలుట. ఇంతలో వార్తలు మొదలయ్యాయి. నేను వినడంలేదు. నాన్నలో ఒక్కసారిగా మార్పువచ్చింది. లక్ష్మీ అంటూ పిలిచాడు. పిలుపు కోపంగా ఉంది. అమ్మవచ్చింది.

"చూచావాలక్ష్మీ! వాళ్ళకి ఎంతపొగరో!" అన్నారు నాన్న కోపంగా!

"ఎవరికండీ!"

"ఇంకెవరికి! ఆ పాకిస్తాన్‌వారికి, కాశ్మీర్‌లోకి దుండగులను పంపారట. అక్కడ శాంతి భద్రతలు భంగం చేయాలని."

"పాపం! పాకిస్తాన్ వారికి తెలియదు. మన శుభబలం. ఒకసారి చవిచూపిస్తేనే గాని బుద్ధిరాదు. కోపంతోనన్న మాటలాగిపోయాయి. ముఖం భీకరమయిపోయింది.

"దుండగులంటే ఎవరునాన్నా!" అని అడిగింది చెల్లెలు. మాకు ఆ విషయాలన్నీ అర్థమయ్యేటట్టు చెప్పారు.

అంతే. అప్పటినుంచి ఎప్పటికప్పుడు రేడియో వింటూండేవారు. ఆ విషయాలన్నీ ఊళ్ళోవాళ్ళకు చెబుతూ వుండేవారు. ఇలా నాలుగైదు రోజులు గడిచిపోయింది. ఆ మరునాడు భోజనంచేస్తూ అన్నారు అమ్మతో "లక్ష్మీ! పాకిస్తాన్‌వాళ్ళు మనమీదకు యుద్ధానికే దిగారట. అసలు నేనీపాటికి యుద్ధరంగంలో వుండవలసింది. కాని ఇలా వచ్చేశాను. మా హెడ్ క్వార్టర్స్ నేడో రేపో నాకు కబురుపంపవచ్చు."

"అదికాదండీ! మీరు సెలవుమీద వచ్చారుగా!"

"అయినా అత్యవసర పరిస్థితిలో ఏ పరిస్థితిలోవున్నా శత్రువును ఎదుర్కోవాలిగా! అందుచేత వెంటనే వీలువవచ్చు."

నాన్న అప్పుడే వెళ్ళిపోతారనగానే భయం పట్టుకుంది. నాన్న వుండే మిగిలిన రోజులకు ఎన్నో ప్రోగ్రాములు వేసుకున్నాం. వచ్చే ఆదివారం మాకు బడికి సెలవు కాబట్టి ఆరోజు పిక్నిక్‌కు వెళ్ళాలని. ఆ పైనవచ్చే నాపుట్టిన రోజుకు నాన్న ఉంటారని, ఇలా ఎన్నో! ఏ రోజు కారోజు ఆ వచ్చే ప్రోగ్రాముల కోసం ఎదురుచూడడం, అందుచేత నాన్న వెళ్ళిపోతారంటే భలే ఏడుపొచ్చింది ఇంతలో ఒకరోజు రేడియో వార్తలలో చెప్పారు. ప్రస్తుతం సెలవులోవున్న సైనిక సిబ్బంది యావత్తూ తమ సెలవు రద్దుచేసుకొని వెంటనే డ్యూటీకి రావాలని. ఇదే ఉత్తరువుగా పరిగణించాలని. అంతే. నాన్న వెంటనే తన సామానులు సర్దేసుకోవడం మొదలుపెట్టారు. అమ్మ ఏమీ అనలేదు.

కానీ కళ్లమ్మట నీరు ఏకధారగా వస్తూనే ఉంది. చెల్లెలు అడిగింది ముద్దుగా "నాన్నా వెళ్ళిపోతావా" అని.

"అవును తల్లీ! మరి ఇప్పుడు యుద్ధం వస్తోందిగా! మరినేను వెళ్ళకపోతే ఎవరు యుద్ధం చేస్తారు. యుద్ధం అయిపోతే మళ్ళీ వచ్చేస్తాగా! సరేనా! నీవు వెళ్ళమంటే వెడతాను అన్నారు. అది నవ్వుతూ సరేనని తల ఊపింది. ఆ రాత్రి నాన్న చాలా సేపు నన్నూ, చెల్లెల్ని దగ్గరగా కూర్చోపెట్టుకుని కబుర్లు చెప్పారు. అమ్మతో అన్నారు. "లక్ష్మీ! మళ్ళీ ఒక పరీక్ష. నేను నేరుగా రంగంలోకి వెళ్ళ వలసి ఉంటుంది. మరి దేవుని దయ. ఒకవేళ ఏమైనా అవుతే...బాబుని, బుజ్జిని జాగ్రత్తగా చూచుకో! బాబుని పెద్దవాణ్ణిచేసి బాగా చదువు చెప్పించు. బుజ్జికి మంచి సంబంధం చూచి పెళ్ళిచెయ్యి. కాని బాబు ఎప్పుడూ ఏ పరిస్థితులలోనూ అవసరమైతే దేశంకోసం ఏమైనా చెయ్యాలి. బుజ్జి వీలాగే తనభర్తకు చేదోడువాదోడుగా మంచి గృహిణి కావాలి ఇదే నీ బాధ్యత!

నాన్న ఈ మాటలు అంటూంటే అమ్మ కొంగు నోటికి అడ్డం పెట్టుకు వెక్కి వెక్కి ఏడ్చింది. అంతకన్నా ఒక్కమాట అనలేదు. అమ్మ తల నిమురుతూ కన్నీరు తుడిచాడు నాన్న.

ఉదయం నే లేచేసరికి నాన్న ప్రయాణానికిసిద్ధంగా ఉన్నారు. అప్పటికప్పుడే తాతయ్య వాళ్ళ గిత్తలబండి సిద్ధంగా ఉంది. ఊళ్ళో ఉన్న జనమంతా మాఇంటిముందువున్నారు. నాకు చాలా ఆశ్చర్యమేసింది. నాన్న సామానుబండిలో పెట్టారు. ఇంతలో తాతయ్య వచ్చి నాన్నను కౌగలించుకున్నాడు, తరువాత అందరూ పూలమాలలువేశారు. అని తీసి నాన్న ఒకటి నా మెడలోను, ఇంకొకటి బుజ్జి మెడలోను వేశారు. ఇంతలో అమ్మ హారతి తెచ్చి నాన్నకు ఇచ్చి నొసటకుంకుమ పెట్టింది. ఆ తరువాత అమ్మా, నేను, చెల్లెలు బండి ఎక్కాం. నాన్న మిగిలిన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ మాబండి వెనకాల నడచివస్తున్నారు. నాన్నకు ఎంతో సంతోషంగావుంది. మొత్తంమీద స్టేషన్‌కు చేరుకున్నాం. వెంటనే రైలుబండి వచ్చింది నాన్న బండి ఎక్కి ముందర చెల్లెల్ని ఎత్తుకు ముద్దుపెట్టుకున్నారు. నన్ను దగ్గరకు తీసుకుని తలనిమిరి అమ్మ చెప్పినట్టూ బుద్ధిగా ఉండమని చెప్పారు. తాతయ్యను ఏలిచి అమ్మ చేతిని తాతయ్యచేతిలో పెడుతూ "తాతయ్యా! నేను మళ్ళీ వచ్చేంతవరకూ, అసలు రాకపోయినా లక్ష్మీ, పిల్లల భాధ్యత నీది."

అమ్మ వెక్కి వెక్కి ఏడ్చింది మళ్ళీ. తాతయ్య ఒకసారి నాన్నను కౌగలించుకున్నాడు. ఆయన ముసలి కండ్లలో రెండు నీటి బిందువులురాలి నాన్నపీపుమీద పడ్డాయి.

రైలు కూతకూసి కదిలింది. మెల్లగా మెల్లగా దూరమైపోయింది. కండ్లకు కనబడేంత వరకూ చూస్తూ నుంచున్నాము.

"అమ్మా! వెడదామా?" తాతయ్య అడగడంతో అమ్మ కదిలింది.

ఆరోజు మేం ఇటికి వెళ్ళలేదు. అంతవరకు నాన్న ఉండడంవల్ల. ఇప్పుడు ఇల్లు చిన్నబోయింది. అసలు ఏమీ తోచడంలేదు, ఇలా నాలుగు రోజులు గడిచాయి. మేం మళ్ళీ మామూలుగా ఆటపాటల్లో పడిపోయాం. అమ్మ మాత్రం దిగులుగా ఉండేది.

"అమ్మా! వంట్లో బాగుండలేదా!" అని బుజ్జి అడుగితే "లేదమ్మా" అంటూ దాన్ని దగ్గరకు తీసుకునేది. కాని అమ్మ కండ్లలో దన్నీరు మాత్రం కనిపించేది. సాధారణంగా రాత్రి భోజనం చేసేదికాదు. రోజూ భక్తిగా పూజలు చేసేది. ప్రొద్దున్నే లేచి నేను, బుజ్జి అమ్మకు పూజకు పువ్వులూ అవీ సమకూర్చేవాళ్ళం. సాయంత్రం పోస్టుమాన్ వస్తేవరకూ దారి చూస్తుండేవాళ్ళం నాన్న ఉత్తరంకోసం. కాని ఒక్కరోజూ రాలేదు. రాను రాను అమ్మ మరీ చిక్కిపోయింది. అప్పుడప్పుడు తాతయ్య వచ్చి కబుర్లు చెబుతూండేవాడు. అమ్మను చూస్తే జాలివేసేది. ఒక్కొక్కసారి ఏడుపు వచ్చేది. అలా పదిహేను రోజులు గడిచిపోయాయి. ఒక రోజు సాయంత్రం మేం అరుకుంటున్నాం. తాతయ్య వచ్చాడు రొందరగా! అమ్మ ఏదిరా!"

"ఎందుకు తాతయ్య"

ముందు అమ్మను పిలు. మీ నాన్న ఫొటో చూపిస్తా."

ఇంతలో అమ్మే వచ్చింది.

"కూర్చోమ్మా! అంటూ చేతుకిచ్చాడు. అందులో నాన్న యుద్ధం దుస్తులలో ఫొటో ఉంది. అబ్బ! ఎంత బాగున్నారు. "చూడమ్మా! మనకూ మన కుటుంబానికీ ఎంత గ



"భీమాంజనేయ యుద్ధం"లో సత్యనారాయణ, దండమూడి రాజగోపాలరావు

వర్ధమాన ఆంధ్ర నర్తకి

కుమారి రమ

మంజులము, మధురము అయిన లలిత కళలకు అనాదినుంచి భారతావని పట్టిళ్లు. అలంకృతమైన ఈ కళల జగన్నయ్యలలో పవిత్రమైన ఈ క్షేత్రాలు జన్మించాయి. అ పేరు పొందిన ... ఈ లలితకళలకు ఆస్థానాలే, అడుగు అనురాగం లభిస్తున్నాయి. మనకు ఇంతకు మించిన గర్వకారణం ఇంకేమి కావాలి.

కళాకారుడు కుంచె తోటట్టి, మనస్సు తానుగీచిన బొమ్మలోకల వ్యక్తిత్వాన్ని, దేశాన్ని చూసుకొని మురిసిపోతాడు. సమోహించిన, తన మనోపథంలో చిరస్మరణీయంగా నిలచిపోయిన వ్యక్తి రామణీయకతకు తన అనేకాన్ని జోడించి, దాన్ని అక్షరాలలో చూచుకున్న కవికుమారుడు నికి అదొక మధురభావన: కనిపించని సుందరిని కనుపించేలా చేసే శిల్పికి అదొక నవలోకం! సప్తస్వరాలతో మరొక ప్రపంచాన్నే సృష్టించి తనచుట్టూ వుండే మానవతను తనతోపాటు పడుగులుతీయించగల వాగ్గేయకారునికి అదొక ఆనందానుభూతి!

కాలికి గజ్జెకట్టి తమ విజ్ఞతను ప్రదర్శించుకునే కన్నియలకు కూడా మిగిలేశక్తి ఇలాంటిదే. విశేషమైన పైవిద్యాన్ని, ఏనాడో

కుమారి యడవల్లి రమ

కూచిపూడి నృత్య సంప్రదాయంలోని విభాగాలు, రంగపూర, స్వరజతి, కృష్ణశబ్దం, కీర్తన, తరంగం, శ్రీరామపట్టాభిషేకం, తిల్లాన, దశావతారాలు, కృతి, సత్యభామా సాంత్వనం (భామకలాపం) మొదలైనవి ప్రదర్శించడంలో ఈమె విశేషమైన నేర్పు గడించింది. ప్రత్యేకించి తరంగ నృత్యం మరపురానిది. కంచు పళ్ళెరం అంచులపై నిలబడి రమ ప్రదర్శించిన నృత్యం చూపరులను ఆకర్షించింది.

'కూచిపూడి' ప్రత్యేకతఏమిటి?

"దేశంలో ఇన్నిరకాల నృత్యాలుండగా మీరు కూచిపూడినే ఎందుకు ఎన్నుకున్నారన్న దానికి సమాధానంగా ఆమె చెప్పింది: "తెలుగుగడ్డపై పుట్టిన తెలుగుసంప్రదాయపు నృత్యం "కూచిపూడి" అంటే నాకు ఎంతో ఇష్టం. పైగా, మరుగునపడ్డ ఈ నృత్యరీతిని వెలుగులోకి తెచ్చేందుకు నా శక్తికొద్దీ కృషిచేయాలని నా అభిమతం."

"నృత్యంలో మీరు అలంకరణకు ప్రాధాన్యమిస్తారా? లేక అభినయానికి ప్రాధాన్యత నిస్తారా?" అన్న ప్రశ్నకు, "అభినయం చక్కగావుంటే, అలంకరణలో వున్నచిన్న చిన్న లోపాలు కూడా వదుకుపోవచ్చు" నని ఆమె అన్నారు.

"ప్రజల అభిరుచుల కనుగుణంగా ఈ నృత్యశాస్త్రంలో చిన్నచిన్న మార్పులు చేయడానికి మీరు సుముఖులేనా?" అన్న ప్రశ్నకు—"ప్రజల మనోరంజనమే కళ ఆశయం. అందువల్ల మారుతున్న అభిరుచుల ననుసరించి చిన్న చిన్న మార్పులు చేసుకోవచ్చు. అయితే ఈ మార్పులు నృత్యశాస్త్ర సిద్ధాంతాలకే విఘాతంగా పరిణమించకూడదు" అన్నారు.

కూచిపూడి నృత్యరీతులలో తాను నేర్చినది చాలా స్వల్పమని, నేర్చుకోవలసింది ఎంతో వుందని ఆమె అన్నారు. ఏనాటికైనా ప్రఖ్యాత నర్తకి కావడమే తన జీవితాశయమన్నారు.

కుమారి రమ నృత్యాలకు మరొక ప్రత్యేకతవుంది. ఈమె కార్యక్రమాలన్నింటికి సంగీత సారథ్యం వహించేది. స్వరాన్ని ఎరువు యిచ్చేది రమ సోదరి, కుమారి స్వర్ణకుమారి. మధురమైన స్వరంతో ఈమె పాడుతూవుంటే అటు నృత్యంమీద దృష్టిని కేంద్రీకరించాలో, లేక ఇటు సంగీతానికి చెవులు అప్పగించాలో తెలియక సతమతమవుతారు ప్రేక్షకులు.

కూచిపూడి కృష్ణాజిల్లాలో ఒక కుగ్రామం, లలితకళల ప్రసంపంలో ఇంతటి స్థానాన్ని ఆక్రమించడం ముదావహం. దీనికితోడు రమ వంటి నర్తకీమణులు ఈ నృత్యరీతిని ప్రచారం చేస్తూ కూచిపూడిని కళాగ్రామానికి తీసుకువెడుతున్నారంటే, లలిత కళాప్రియులైన తెలుగువారికి గర్వకారణమే.

—శ్రీ డి. ఎస్. రావు

"శకుంతల"లో నాగయ్య

వంతరించుకున్న ఆకర్షణీయమైన నృత్యరీతులను ఆసేవ ప్రజలకు విన్నవించుకోవడం మహద్భాగ్యమే!

విజంగా వళ్లు జలదరిస్తుంది. అపలైన, నిపలైన తెలుగువారి నృత్యం "కూచిపూడి". అడుగడుగునా తెలుగుదనాన్ని కురిపిస్తూ తెలుగు రాగాలను ఒలికిస్తూ ప్రదర్శించే ఈ తెలుగువారి నృత్యం చూస్తుంటే, ఇంత కాలంనుంచి ఇంత చక్కటి విద్య ఎక్కడ దాగివున్నదా? అనే సందేహం వస్తుంది.

కాని, ఇది విజంగా విచిత్రమే! దాదాపు దశాబ్దం క్రితమే తెలుగువారిని దూరంచేసుకున్నమద్రాసులో ఈనాడు "కూచిపూడి"అగ్రతాంబూలాలను, మన్ననలను అందుకుంటున్నది. గత రెండు, మూడు మాసాలలో ఒకే నర్తకి, ప్రతిభను విరజిమ్ముతూ కనీసం నాలుగైదుచోట్ల ఇచ్చిన ప్రదర్శనలను ఈ రచయిత కళ్ళారా చూచి ఆనందించాడు. (అందుకే ఈ వ్యాసం).

కుమారి యడవల్లి రమ యువ నర్తకి అయినా వయసుకు మించిన పేరుప్రఖ్యాతులను ఆర్జించుకున్నది. ఇటీవల హైదరాబాద్, విశాఖపట్నం, బరంపురం, కలకత్తా, మంచిర్యాల, గుంటూరు మొదలైన పట్టణాలలో జరిగిన ప్రదర్శనలతో కుమారి రమ తెలుగునాట వున్న కళాప్రియులకు, ప్రత్యేకించి నృత్యప్రియులకు బాగాపరిచితమయింది.

సరిగా 19 సంవత్సరాల క్రితం విజయనగరంలో స్వర్గీయ యడవల్లి ప్రభాకరావుగారింట జన్మించిన ఈమె ఇంతటితెలుగునుడెదుజల్లుతుందని ఎవరూ అనుకోలేదు. ఆనాటి మొన్న మొన్నటివరకు ఈ మె నర్తకి అవుతుందో, మరేమవుతుందో తెలియని పరిస్థితిలో అమె జీవితం గడిచింది. 1959 లో శ్రీ వెంపటి చినసత్యంతో పరిచయం ఏర్పడింది. అప్పటినుంచే కూచిపూడి నృత్యమంటే ఈమెలో ఆసక్తి జన్మించింది. అది మొదలు వారివద్దనే నృత్యకళ అభ్యసించింది. శ్రీ సత్యంకూడా కుమారి రమలో వున్న అభిరుచిని, శ్రద్ధను గుర్తించి, ఎంతో శ్రద్ధతో కూచిపూడి నృత్యశాస్త్రాన్ని నూరిపోశారు. ఈనాడు కుమారి రమ అందుకుంటున్న ఉన్నత స్థానాలకు సోపానాలు వేసినవారు శ్రీ సత్యం అని చెప్పకతప్పదు. వీరివద్దనే తగినంత శిక్షణపొందిన తరువాత 1964 లో మద్రాసులోని రాజా అన్నామలై మందిరంలో ఈ మె "అరంగేట్రం" జరిగింది.

కుమారి రమ ఇప్పటికి దాదాపు 30 ప్రదర్శన లిచ్చారు. కూచిపూడి నృత్య సంప్రదాయంలోని విభాగాలు, రంగపూర, స్వరజతి, కృష్ణశబ్దం, కీర్తన, తరంగం, శ్రీరామపట్టాభిషేకం, తిల్లాన, దశావతారాలు, కృతి, సత్యభామా సాంత్వనం (భామకలాపం) మొదలైనవి ప్రదర్శించడంలో ఈమె విశేషమైన నేర్పు గడించింది. ప్రత్యేకించి తరంగ నృత్యం మరపురానిది. కంచు పళ్ళెరం అంచులపై నిలబడి రమ ప్రదర్శించిన నృత్యం చూపరులను ఆకర్షించింది.

చిత్ర జ్యోతి

తెలుగు చిత్ర వార్తలు

"లోగుట్టు పెరుమాళ్లకెరుక" నిర్మించిన రాల మున్నగువారు శ్రీ ఎన్. టి. రామారావుకు, శ్రీ నాగిరెడ్డికి స్వాగతంచెప్పి పుష్పహారాలు సమర్పించారు. శ్రీయుతులు రామారావు, నాగిరెడ్డి తక్కిన ప్రముఖులు, నటీనటులను ఆశీర్వదించి దర్శక, నిర్మాతను అభినందించారు.

ఈ మొదటి సెట్టు "నాగభూషణం" ఇల్లు. మొదటిరోజు షూటింగ్‌లో వల్లభజోస్యుల శివరామ్ (నాగభూషణం) నీరజ, రాధాకుమారి, వి. నాగరాజారావు పాల్గొన్నారు. 24 వ తేదీ వరకు జరిగే ఈ సెట్టుమీద, అంజలీదేవి, రమణారెడ్డి కూడా పాల్గొంటారు. నీరజ మీద ఒక పాటను చిత్రీకరిస్తారు. చిత్ర తారాగణం ఇది:

"శకుంతల"లో రామారావు

అంజలీదేవి, రమణారెడ్డి, కాకరాల, రామ్మోహన్, వి. నాగరాజారావు, చంద్రమోహన్, పువ్వలి, నుకన్య, రాధాకుమారి, వి. హెచ్. కృష్ణమూర్తి, వాణిశ్రీ,



సురేష్ ప్రొడక్షన్స్‌వారి "శ్రీకృష్ణతులాభారం" ప్రారంభోత్సవంలో శ్రీ బి. నాగిరెడ్డి, శ్రీ ఎన్. టి. రామారావు

ఉదయంనుంచి "వాహినీ" స్టూడియోలో "షూటింగ్"లో పడింది. నిరాడంబరంగా జరిగిన ప్రారంభోత్సవంలో పడువురు నిర్మాతలు, దర్శకులు, నటీనటులు పాల్గొన్నారు. ఎన్. టి. రామారావు "మొదటి షాటు"కు "క్లాప్ బాయ్"గా వ్యవహరించారు. శ్రీ నాగిరెడ్డి కెమెరా "స్విచ్ ఆన్" చేశారు. "రంగులరాట్నం" నటీనటులు నీరజ, (విజయ నిర్మల పేరు మార్పు) రాధాకుమారి, రామ్మోహన్, చంద్రమోహన్ (కొత్తనటుడు శేఖర్ పేరు మార్పు), నాగరాజారావు, కాకరాల, అంజలీదేవి, రమణారెడ్డి, కాకరాల; రామ్మోహన్, వి. నాగరాజారావు, చంద్రమోహన్, పువ్వలి, నుకన్య, రాధాకుమారి, వి. హెచ్. కృష్ణమూర్తి, వాణిశ్రీ, విజయశ్రీ, వల్లభజోస్యుల శివరామ్, మాస్టర్ వంజీవి, మాస్టర్ నరసింహారావు మున్నగువారు. చిత్రకథ: పాలగుమ్మి పద్మరాజు. మాటలు: డి. వి. నరసరాజు, సంగీతం: రాజేశ్వరరావు, బి. గోపాలం, ఛాయ: రాజగోపాల్, కళ: శేఖర్, పాటలు: దేవులపల్లి కృష్ణశాస్త్రి, నారాయణరెడ్డి, దాశరథి, కొసరాజు, స్టూడియో: విజయా, దర్శకత్వం: వాహిని. దర్శక నిర్మాత: బి. ఎన్. రెడ్డి.

దాశరథి వ్రాస్తున్న మరొక పాటకు ప్రస్తుతం స్వరకల్పన జరుగుతున్నది. 25 వ తేదీన ఈ పాటను రికార్డుచేస్తారు. సుశీల పాడుతుంది.

"ఆంధ్రజ్యోతి" మద్రాసు సినిమా విలేకరి

నికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కపిల కాశీపతి, మాగాపు రామన్ మున్నగువారు శ్రీమతి భానుమతి బహుముఖ ప్రజ్ఞను ప్రశంసిస్తూ ప్రసంగించిన అనంతరం, శ్రీమతి భానుమతి తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలియపరుస్తూ చక్కగా మాట్లాడారు.

"రంగులరాట్నం" ప్రారంభం

దర్శక, నిర్మాత బి.ఎన్. రెడ్డిగారి(వాహినీవారి) "రంగులరాట్నం" మొన్న 18 వ తేదీ

విజయవాడ రేడియోలో ఉగాది ప్రత్యేక కార్యక్రమాలు

విజయవాడ, మార్చి 19 —ఉగాది పండగ సందర్భంగా విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో 23 వ తేదీన కొన్ని ప్రత్యేక ప్రసారాలు జరుగుతాయి.

ఉదయం జరిగే కవి సమ్మేళనానికు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అధ్యక్షులు డాక్టర్ విజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, రాయప్రోలు సుబ్బారావు, గుర్రం జాషువా, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, ఆరుద్ర మల్లవరపు విశ్వేశ్వరరావు, డి.వి. తిలక్, సి. వి. సుబ్బన్న శతావధాని, శ్రీమతి నాయని కృష్ణకుమారి, దేవులపల్లి అంజనేయులు, విద్వాన్ విశ్వం పాల్గొంటారు.

మధ్యాహ్నం రెండు గంటలకు ప్రత్యేక పిల్లల కార్యక్రమం జరుగుతుంది. రాత్రి 9.30 కు విశ్వనాథ సత్యనారాయణ "జగన్మాత" నాటకం ప్రసారమవుతుంది.

తెలుగు చిత్రంలో పద్మిని నృత్యం

భారత్ ఫిలిమ్స్‌వారు తీస్తున్న తెలుగు చిత్రం పోతనలో సుప్రసిద్ధ నాట్యతార పద్మిని నృత్యం చేయబోతున్నది. ప్రవేద దేవరాయల ఆస్థానంలో ఆమె నృత్యం చేసే సెట్టింగ్‌ను కళా దర్శకుడు రాజేంద్రకుమార్ తయారుచేయగా, నృత్యాన్ని సమకూర్చింది పసుమర్తి కృష్ణమూర్తి. వచ్చే నెలలో విడుదల అయ్యే ఈ చిత్రదర్శకుడు శ్రీ బి. రామిరెడ్డి.

(3 వ పేజీ తరువాయి)

వల్లనే కేరళలో వ్యవసాయకూలీ ఉద్యమం బలంగా ప్రజ్వరిల్లుతున్నది.

మరొకవైపు చూస్తే దేశానికి స్వాతంత్ర్యం వచ్చేవరకూ కూడా కేరళలో నదులకు అనకట్టలు కట్టి నీటిపారుదల సౌకర్యాలు కలిగించుటకు పెద్దగా ప్రయత్నాలు జరగలేదు. గత రెండుదశాబ్దాలలోను చాలకుడి, పీచీ, వడకంచేరి, పెరియార్, పలంపూజ, నెయ్యార్, కుట్టనాడ్ ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ఇప్పుడు ఈ స్కీములన్నవల్ల దాపులతల్ల అయిదులక్షల ఎకరాలకు పైగా నీటిపారుదల సౌకర్యం కలిగించింది. ఈ సందర్భంలో ఇంకా ఎంతో అభివృద్ధి జరగవలసి వుంది. బాక్‌వాటర్స్ మంచి కొంత భూమిని "రిక్లెయిం" చెయ్యాలని కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. వెంబనాడ్ సరస్సులో చుట్టూ ఎత్తుగా రాతిగోడ కట్టి మధ్యలో నీరు బయటకు పంపుల ద్వారా తోడి వరిసేద్యం చేస్తున్నారు. "నెదర్లాండ్స్ స్కీము" అనే పేరుతో అమలుపరచబడుతున్న ఈ ప్రాజెక్టు చాలా ఖర్చుతో కూడుకున్నది. చుట్టూ వుండే సరస్సులో నీటి లెవెల్‌కంటె పొలాలు చాలా పల్లంగా వుంటాయి. అందుచేత రాతిగోడను జాగ్రత్తగా కాపాడుకోవలసి వుంటుంది.

"మద్రాసు చిత్రాలలో నటించనని చెప్పలేదు"

—శ్రీ అక్కినేని నాగేశ్వరరావు

"మద్రాసు చిత్రాలలో నటించనని, మద్రాసు షూటింగ్‌లలో పాల్గొనని నేనెనాడూ అనలేదు మద్రాసుమీద ద్వేషంతో నేను హైదరాబాద్ వెళ్ళిపోయానని, ఇరిగి నేను మద్రాసు రానని—ఏనాడూ చెప్పలేదు. అయితే, నా పదుపాయాలకోసం, నా పిల్లల చదువులకోసం మాత్రమే నేను మద్రాసు విడిచిపెట్టాను" అని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మొన్న బుధవారం సాయంకాలం హోటల్ "స్వాగత్"లో ఫిల్మ్ జర్నలిస్టులఏర్పాటుచేసిన సమావేశంలో చెప్పారు. ఆంగ్ల, తమిళ పత్రికలవారుకూడా సమావేశంలోపాల్గొన్నందువల్ల ఆంగ్లంలో ఆయన ప్రసంగించారు.

"మిత్రులైన ఫిలింపత్రికా రచయితలు కొందరు, నాదగ్గరకొచ్చి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేద్దామనుకుంటున్నట్టుగా నాతో చెప్పారు. పత్రికల మిత్రులందరిని కలవనుకోవచ్చునని వెంటనే నేను అంగీకరించాను. ఆహ్వాన పత్రాన్ని చూసిన తర్వాత కొద్దిగా బాధపడ్డాను. ఎందేరంటే, మద్రాసు చిత్రాలలో పాల్గొనడానికి తిరిగి నేను మద్రాసు వస్తున్నందుకు గాను నన్ను అభినందిస్తూ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసినట్టు ఆహ్వానంలో వున్నది. మద్రాసులో నేను అడుగుపెట్టనని వెళ్ళిపోయినట్టే, ఈ మాట నేను ఒప్పుకోవచ్చు. కాని, నేను అలా అని వెళ్ళిపోలేదు. నా వ్యాపార వృద్ధికోసం, పిల్లల చదువులకోసం నేను హైదరాబాద్ వెడుతున్నానే చెప్పాను. అంతేగాని, మద్రాసుమీద ద్వేషంచేత, తమిళ సోదరులమీద ద్వేషభావంచేత నేను వెళ్ళిపోలేదు. తమిళులకు నాకు పడదని, వారికి నేను నాకు వారు శత్రుత్వాలమని కొంతమంది దుష్ప్రచారం చేశారు. ఇది ఎలాఎందుకు ప్రారంభమైందోనాకుతెలియదు. అది నా దురదృష్టం!

"నిందలు, అపవాదులు"

నేను అమెరికానుంచి తిరిగివస్తూ మద్రాసులో విమానం దిగగానే, విమానాశ్రయానికి వచ్చిన వందలాది అభిమానులలో, తమిళ

"నవరాత్రి"లో రమణారెడ్డి

మిత్రులే ఎక్కువ సంఖ్యలో వున్నారు. మద్రాసులో కొన్ని తెలుగు సంస్థలు ఆ సందర్భంలో నన్ను సన్మానించినప్పటికీ — తమిళులు ఎక్కువగావున్న పెక్కు సంస్థలు కూడా నన్ను సన్మానించాయి. నా మీద వారికిగాని, వారిమీద నాకుగాని ద్వేషభావాలు వున్నప్పుడు ఈ సన్మానాలు ఎందుకు జరుగుతాయి? నా మీద మోపబడినదంతా వట్టి కల్పన — నిందలు, అపవాదులు!

నేను సంవత్సరానికి నాలుగు చిత్రాలలోనే నటించాలని కొద్ది సంవత్సరాలలో సినిమా పరిశ్రమను చీలమించాలని ఉద్దేశించి హైదరాబాద్ వెళ్ళాను. అందుకనే నేను పేరే పరిశ్రమలను కూడా స్థాపించాను. అయితే నేను సమస్యకున్న కొందరు నిర్మాతలు, మిత్రులు నా నిర్ణయాన్ని మార్చివేశారు. "మరిపైర్" అయిపోదామనుకుంటున్న ఉద్దేశాన్ని ఆంధ్రప్రభుత్వం కూడా మార్చివేసింది. "హైదరాబాద్‌లో ఫిలింపరిశ్రమ అభివృద్ధికోసమనుకుంటూ వుండగా మీ లోటివాళ్ళు రిపైర్ కావడం ఏమిటి? మీ సలహాలు సహాయాలు మాకు చాలా అవసరం" అన్నది ఆంధ్ర ప్రభుత్వం. అందుచేత, చలనచిత్ర కళామతల్లి బిడ్డగా నాకు చాలా బాధ్యత వున్నదని గుర్తించుకొని నా నిర్ణయాన్ని మార్చుకొని, ఎక్కువ చిత్రాలలో నటించడానికి అంగీకరించాను. సినిమా పరిశ్రమతో ఎక్కువ సాన్నిహిత్యాన్ని పెంపుజేసుకోవాలనే ఉద్దేశంతో.

హైదరాబాద్ వెళ్ళినతర్వాత, నేనుఅవుట్‌డోర్ షూటింగుల కయితేనేం, ఇన్‌డోర్‌ల కయితేనేం, హైదరాబాద్ ప్రతినెలా మద్రాసు



"పొట్టిప్లీడర్"లో పద్మనాభం, శోభన్‌బాబు

చిత్రాలలో "గ్లామర్"

—శ్రీ బి. ఆర్. పంతులు అభిప్రాయం

చలనచిత్ర మనేది ప్రేక్షకులకు విజ్ఞానాన్ని కలిగించేది; విజ్ఞానాన్ని కలిగించడం ఆశయంపెట్టుకొని చలనచిత్ర నిర్మాణానికి పూనుకున్ననే గ్లేమర్ లేనిదే ప్రేక్షకులను రంజింపజేయడం కష్టం. చలనచిత్రం పాఠ్యగ్రంథంవలె వుండకూడదు; మరి నవలగానే వుండాలి.

తమిళ చిత్రాలలో "గ్లామర్"మ అతిగా వాడడం జరుగుతున్నదన్న విమర్శకు ప్రముఖ దర్శక, నిర్మాత శ్రీ బి. ఆర్. పంతులు సమాధానమిస్తూ "ప్రేక్షకులెవ్వరూ ఇంతవరకు అలాంటి విమర్శ చేయలేదు. అంటేవారు అనందిస్తున్నారనే మనం అనుకోవాలిగదా!" అన్నారు. గ్లేమర్ అనే పేరుతో చిత్రాలను కాపీచేయడానికి పంతులు పసేమిరా అంగీకరించడు.

ఈ విషయంలో వర్ధమాన తార కుమారి పుష్పలత దర్శక, నిర్మాత శ్రీ పంతులుతో ఏకీభవిస్తున్నది. అయితే పటన విషయంలో ఇతర చిత్రాలలోని మంచిని అనుకరించడంలో తప్పేం లేదంటుంది.

భారతదేశంలో టెలివిజన్ ప్రవేశించడం వలన, సినిమారంగానికి ఏమైనా నష్టం వాటిల్లుతుందా? అన్న ప్రశ్నకు, "అబ్బే, ఇప్పుడప్పుడే అదిగుడు పెట్టుకోవలసిన అవసరంలేదు. భారతదేశంలో హఠాత్తుగా టెలివిజన్ కాలుపెట్టే అవకాశం లేదు, మెల్లమెల్లగా పాకిపోవాలిసిందే. అయినా, టెలివిజన్‌ను ఎంతమంది భరించగలరు. అది సామాన్య ప్రేక్షకునికి అందుబాటులో లేదన్నమాటలో అసత్యం లేదు. ఒకవేళ టెలివిజన్ దేశమంతటికి విస్తృతమైనా మన దేశంలో సినిమావచ్చిన భయమేమి ఉండదు" అన్నారు శ్రీ పంతులు.

చలనచిత్ర రంగంలో తిరిగి పౌరాణిక యుగం ప్రారంభమైందని ఇటీవల శతదినోత్సవంచేసుకొన్న "తిరువెల యట్టం"పౌరాణికాలకు మంచి భవిష్యత్తు వుందని ఋజువు చేసిందని, తత్కారణంగా ఎన్నో పౌరాణిక చిత్రాలు నిర్మాణంలో వున్నాయని, అవి విజయవంతమైతే మళ్ళా పాతకాలం తిరిగి వచ్చినట్టేభావించవచ్చునని శ్రీ పంతులు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఎం. జి. ఆర్., వరలక్ష్మీదేవి, ఇతర ప్రముఖ తారాగణంతో తమిళ చిత్రం నిర్మిస్తున్నారు. అది పూర్తికాగానే, అదే బృందంతో మరొక తమిళ చిత్రం నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈమధ్య ఆయన నిర్మించిన "దుడ్డే పొడ్డప్పు" కన్నడ చిత్రం పిడుదలై విజయవంతంగా నడుస్తున్నది.

త్వరలో విడుదలకానున్న "నాగజ్యోతి" తెలుగు చిత్రంలో అనితా గుహ

విశేషాలు

* "పొట్టిప్లీడర్"లో - సురేష్ సంస్థ అధినేత డి. రామానాయుడు కోర్టులో ఒక "జడ్జి" పాత్ర దరించాడు.
* సంగీత దర్శకుడు సాలూరు హనుమంతరావు "శివప్రసాద్" అని పేరు మార్చుకున్నారట!
* వాహినీవారి "రంగుల రాట్నం"లో ఉదయకుమార్ కూడా ఒక ముఖ్యటూమిక దరించవచ్చునని తెలుస్తున్నది.
* యన్. ఏ. టి. వారు "కొడుకు కుడుకోడళ్లు" చిత్రాన్ని నిర్మించనున్నారట!
* వద్దశ్రీ (పి. పుల్లయ్య) వారు "లంకాదహనం" నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు వార్త!
* విజయవారు వారి ప్రథమ హిందీ చిత్రం "రామ్‌బాబ్ ఖ్యామ్"ను ఈ మధ్య ప్రారంభించారు. వాణుక్య దర్శకుడు.
* విజయలక్ష్మీ ఎక్సర్స్ పేరిట నిర్మాతలు సుందర్‌లాల్‌నహాతా, దూండీలు ఇంకో చిత్రాన్ని ప్రారంభించబోతున్నారు.

విజయవాడలోని సినిమాలు

విజయటాకీస్	"శ్రీమాన్ పంటూష్"
వినోదా	"లోగుట్టు పెరుమాళ్ళకెరుక"
లక్ష్మీటాకీస్	"అరబ్రతుకు"
జైహింద్	"పల్నాటియుద్ధం"
దుర్గాకళామందిరం	"శ్రీకృష్ణపాండవీయం"
అలంకార్	"ఆత్మగౌరవం"
లీలామహల్	"ది హైజాక్ట్ మన్"
శేషమహల్	"మూగమనసులు"
సరస్వతి	"ఏరాత్ ఏర్ న ఆయేగీ"
మాడుతి	"శభాష్ రాముడు"
శ్రీనివాస్	"లవకుశ"
రాజకుమారి	"వీగిరాత్"
రామటాకీస్	"వదిన"
నవరంగ్	"కాన్స్ ది మైత్రి"
ఈశ్వరమహల్	"మొనగాళ్ళకు మొనగాడు"
దుర్గామహల్ (పటమట)	"భార్యా భర్తలు"

కాకినాడలో జిల్లా పాటల, నాటక పోటీలు

కాకినాడ, మార్చి 19—తూర్పు గోదావరి జిల్లా నాటక, పాటల పోటీలు కాకినాడలో ఈ నెల 12, 13 తేదీలలో సూర్య కళామందిరంలో జరిగాయి.

12 వ తేదీన జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. అనదుల్లా సయీద్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ రిటైర్డ్ చైర్మన్ శ్రీ పి. వినీకానందమూర్తి పోటీలకు ప్రారంభోత్సవం జేశారు.

మరుసటి రోజు కార్యక్రమానికి జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ రామ్‌లాల్‌కిషన్ అధ్యక్షత వహించారు.

కాకినాడ మల్టీ పర్పస్ స్కూల్ "రక్త తర్పణం" నాటకానికి ప్రథమ బహుమతి లభించింది.

పెద్దాపురప్పాడు జిల్లా పరిషత్ "ఆంధ్ర వీర" బుర్రకథకు ప్రథమ బహుమతి లభించింది.

జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీ పి. రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

"శ్రీమాన్ పంటూస్"లో జీవనకళ, కుంకుం

"శ్రీమాన్ పంటూష్"

అతనిపేరు కిశోర్. అసలే చిలిపివాడు. అందులో ప్రేమలోపడ్డాడు. దానికితోడు ప్రమాదవశాత్తు, "ఇనుప కిరణాలు"సోకడం వల్ల శరీరమంతా "ఉక్కు" అయిపోయింది. అ తరువాత అ కిరణాల ప్రభావంవల్ల మరు గుజ్జు అయిపోతాడు. ప్రేమించిన పిల్లను పెండ్లిచేసుకొనడానికి, మరుగుజ్జు తనాన్ని వదిలించుకొనడానికి అతడుపడే తిప్పలు ఇన్నన్నికావు.

ఇక ఈ పాత్రను కిశోర్‌కుమార్ దరించి నప్పుడు హాస్యానికి లోటేదున్నది? అడుగడుగునా ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వవలసిందే. అందులో ఉక్కుమనిషి విపరీతపు పనులు హాస్య రసంతోపాటు సంభ్రమాన్ని కూడా కలిగిస్తాయి.

ఎస్. బి. ప్రొడక్షన్స్ వారి "శ్రీమాన్ పంటూష్"లో ఇదే ప్రత్యేకత. మంచి దరువు పదే పాటలు కూడా కొన్ని వున్నాయి. కథానాయిక మీనాక్షి కుంకుం, ఆమె తండ్రి (సైంటిస్ట్)గా హరీంద్ర నాథ్‌చటోపాధ్యాయ చక్కగా నటించారు.

శ్రీ రామకృష్ణ ఫిలిమ్స్‌వారు విడుదల చేసిన ఈ చిత్రం ప్రస్తుతం విజయవాడ విజయటాకీస్‌లో నడుస్తున్నది.

—తుర్లపాటి

* "అందాన్" అనే తమిళ చిత్రంలో రామకృష్ణ, వాణిశ్రీలు హీరో, హీరోయిన్‌లుగా నటిస్తున్నారు.
* "రక్త పోతన" చిత్రంలో సరస్వతిగా సావిత్రి (గెస్టు) నటించింది:
* రాజ్యలక్ష్మీవారి తాజా చిత్రంలో గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి "గెస్టు"లుగా పాల్గొన వచ్చునట!



సీతారామాంజనేయవారి "సంగీతలక్ష్మి"లో ఒక సన్నివేశం

కల్పనాలోక్‌వారి భారీ రంగుల చిత్రం "కాజల్"లో మీనాకుమారి

పాకిస్తాన్ నాయకుల ప్రకటనలపట్ల ప్రధాని ఇందిర ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 18—

పాకిస్తాన్ నాయకులు ఇటీవలచేసిన కొన్ని ప్రకటనల పట్ల ప్రధాని ఇందిరా గాంధి నేడు ఆందోళన వెలిబుచ్చారు

జాతీయ రక్షణ మండలి సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ తాష్కెంట్ ఒప్పందానికి అనుగుణంగా ఇటీవల రావల్పిండిలో జరిగిన ఇండో-పాకిస్తాన్ మంత్రుల సమావేశం పట్ల కూడా ఆమె అసంతృప్తి వెలిబుచ్చారు.

ఆ సమావేశంలో ఆశ్చర్యకర పరిణామం చేయరానదని ఆమె అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి తర్వాలో జరపనున్న అమెరికా పర్యటనను గురించి యుగోస్లావియా ప్రధానితో తాను ఇటీవల జరిపిన సంభాషణలను గురించికూడా ప్రస్తావించారు.

ఇటీవల కాలంలో దేశంలో పెచ్చరిల్లిన దౌర్జన్య దర్యలపట్ల ప్రధాని ఇందిరా, హోం మంత్రి శ్రీ నందాలు తమ ఆందోళన వెలిబుచ్చారు.

విర్పాధ సైనిక శిక్షణ విషయానికి సంబంధించిన ప్రతిపాదనను గురించి జాతీయ రక్షణమండలి సైనిక వ్యవహారాల సంఘం మరొకసారి ఆలోచించాలని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ చెప్పారు.

పంజాబ్ పునర్విభజన

కమిటీ నివేదిక వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 18— పంజాబీ సుబా సమస్య పరిశీలనకై నియమితమైన పార్లమెంటరీ కమిటీ సేకరించిన సహకారం వివరాలివి:

ప్రస్తుత పంజాబ్ రాష్ట్రాన్ని భాషా ప్రాతిపదికపై పునర్వ్యవస్థీకరించడం అవసరమని, పంజాబ్ ప్రజల, మొత్తం దేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఈ పని సముచితమని కమిటీ అభిప్రాయపడింది. అదుపేత అన్ని విషయాలను సౌకర్యంగా పరిశీలించి చివరి కమిటీ పై విధానం చేసినదని నివేదికలో పేర్కొన్నారు.

పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా రాష్ట్రాలమధ్య పరిహరించు సర్దుబాట్లు అవసరమని భావించే, సర్దుబాట్లు సూచించడానికి వెంటనే కేంద్రం ఏర్పాటు ఏర్పాటు నియమించవచ్చునని నివేదికలో తెలిపారు.

అందరికీ ఆమోదయోగ్యమైన సహకార పూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనడం సాధ్యపడనందున, అధిక సంఖ్యాక ప్రజల అభిప్రాయాన్ని పొందగలిగే విధంగా పంజాబీ సుబాన సమస్య పరిష్కరించాలని కమిటీ తలపెట్టింది.

తాముచూచించిన పరిష్కారాన్ని దేశంలో వివిధ రాజకీయ వర్గాలవారు, ముఖ్యంగా పంజాబ్‌లోని రాజకీయ వర్గాలవారు ఆమోదించగలరని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

"విశాల హర్యానా" రాష్ట్ర నిర్మాణం లేదా ఆ ప్రాంతాన్ని ఢిల్లీతో విలీనం చేసే విషయంలోగాని ఈ సమస్యలను పరిష్కరించడం కమిటీ శక్తికిమించిన భారంగా అభిప్రాయ పడింది.

23 మంది పార్లమెంటు సభ్యులతో కూడిన ఈ కమిటీకి లోకసభ స్పీకర్ శ్రీ హుకమ్ సింగ్ అధ్యక్షుడుగా వున్నారు.

సభ్యులు: శ్రీయుతులు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, ఎమ్. ఎస్. అనే, పిలిరామ్ బాగ్రి, చౌధరి బ్రహ్మప్రకాష్, నరేంద్రనాథ్ ద్వివేది, డి ఎస్. గిల్‌షాన్, హెమ్మాత్, మహారాజ కిర్తిసింగ్‌జీ (బికానీర్), లాహరి సింగ్. ఎస్. ఎస్. పిజీయా, కె. డి. మాలవీయ, కె. పి. వంత్, సాధురామ్, ఎ. ఎస్. విద్యాలంకార్ రాజ్యసభ: బన్సీలాల్, ఉత్తమసింగ్ దుగాల్, జోగేందర్ సింగ్, దయాభాయ్ పటేల్. సాదిక్ అలీ, మిస్ కాంతాసిన్హ, ఎ. బి వాజ్‌పాయ్.

ఈ కమిటీ నివేదికకు ఎనిమిది నోట్‌లు జత చేర్చబడినవి వీటిని శ్రీయుతులు డాక్టర్ ఎమ్. ఎస్. అనే, ఎస్ ఎస్ ద్వివేది, బన్సీలాల్, కిర్తిసింగ్, మహీయా వాజ్‌పాయ్, బ్రహ్మప్రకాష్, మిస్. పసిన్ద దయాభాయ్ పటేల్‌లు సమర్పించారు.

కమిటీ సిఫారసులను ఒక్క శ్రీ వాజ్‌పాయ్ మినహా మిగతా ఏడుగురు తమ నోట్‌లలో బలపరచారు.

శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ నిరసన

పంజాబీ సుబా పై నియమించిన పార్లమెంటరీ కమిటీకి వ నోట్‌లోని పెద్ద ప్రజా సంఘాల నుంచి సహకారం లభించలేదని. అందుచే ఈ కమిటీ సిఫారసులు అందరి అభిప్రాయాన్ని పొందలేదని జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయ్ తన డిసెంట్ పత్రంలో పేర్కొన్నారు.

పంజాబ్ రాష్ట్రంలోని పంజాబీ హిందీ భాషలు మాట్లాడే ప్రజల అవసరాలు సంతృప్తికరంగా తీర్చే పద్ధతిలో, సహకార పూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనాలన్న లక్ష్యాన్ని సాధించడంలో విఫలమైనట్లు కమిటీ స్వయంగా అంగీకరించినందున ఈ కమిటీ అందజేసిన నివేదికలో తాను భాగస్వామి కాలేకపోయానని అయన తెలిపారు.

అసలు ఈ కమిటీ నిర్మాణమే పంజాబ్‌లోని అధిక సంఖ్యాక ప్రజలలో ఆగ్రహాన్ని సృష్టించినదని, దీనిలో ఎక్కువ మంది సభ్యులు పుండడంవల్ల సమస్యను వారు సరియైన దృష్టితో పరిశీలించలేదని అధిక సంఖ్యాక ప్రజలు అభిప్రాయపడ్డారని శ్రీ వాజపాయ్ అన్నారు.

ఈ కారణంగానే, పంజాబ్ జనసంఘం, హిందీపక్ష, సనాతన ధర్మ ప్రతినిధిపక్ష, పంజాబ్ హైకోర్టు న్యాయవాదుల సంఘంలో కొందరు సభ్యులు, రైతుసర్దార్ల సంఘం, పంజాబ్ సిక్కు సమితులకు చెందిన ప్రతినిధులు కమిటీముందు సాక్ష్యం చెప్పనిరాకరించారని అయన తన డిసెంట్ పత్రంలో తెలిపారు.

దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలు భాషా ప్రాతిపదికపై ఏర్పాటు చేయబడినప్పుడు కమిటీ నివేదికలో పేర్కొన్నదం నిజం కాదు, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రం, గోవాలు భాషా రాష్ట్రాలుగా లేవని వాజపాయ్ అన్నారు. రాష్ట్రాలను ఏర్పాటుచేయడానికి కొలమానం ప్రధాన ప్రాతిపదికగా తీసుకొనాలని దేశం అంగీకరించలేదన్నారు.

పోలీసు గస్తీకేంద్రంపై నాగవిద్రోహుల దాడి

ఇంఫాల్, మార్చి 18— మణిపూర్ సబ్ డివిజన్ జిరిబాయ్‌లోని జిరిఘాట్‌కు 20 మైళ్ళ దూరంలోగల జొనో చెల్పా పోలీసు కేంద్రంపై మార్చి 16 వ తేదీన దాదాపు వందమంది సాయుధ నాగ విద్రోహులు తేలికపాటు మరణపాకులతో దాడి చేసినట్లు నేడిక్కడకు సమాచారం చేరింది

ఈ సందర్భంలో పోలీసులు ఎదురు కాల్పు జరిపి విద్రోహులను త్రిప్పికొట్టారు. ఆ తర్వాత విద్రోహులు ఆ సమీపంలో దట్టంగావున్న అడవులలోకి పారిపోయారు. పోలీసులకు ఎట్టినష్టాలు కలుగలేదు.

అసెంబ్లీలో కోరంలేని స్థితి

డిప్యూటీ స్పీకర్ హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 18— రాష్ట్ర శాసనసభలో నేడు కూడా కోరంలేదని డిప్యూటీ స్పీకర్ శ్రీ వానుదేవనాయక్, చీఫ్ విప్ శ్రీ ఎం. వి ఎస్. సుబ్బారావును హెచ్చరించారు. నేటి ఉదయం 10.30 గంటలకే కోరం బెల్లు మ్రోగించవలసి వచ్చింది

డిప్యూటీ స్పీకర్ ఇలా వ్యాఖ్యానించారు: "సభ వచ్చే యేడు ఎన్నికలను ఎదుర్కొన్న తీరుతున్నాము ఉదయం 10.30 గంటలకే కోరం లేకపోతే సభలను గురించి ప్రజలు ఏమని భావిస్తారు?"

మంత్రులు స్వయంగా వచ్చి సభలో ఆర్నాలని, అంతే తప్ప వారికోసం సభ్యులు వెళ్ళడానికి సభను వదలి వెళ్ళనవసరంలేదని శ్రీ వాగ్లాల్ చేసిన సూచనను డిప్యూటీ స్పీకర్ ఆమోదించారు.

జయంతి షిప్పింగ్ కంపెనీపై ఆరోపణలు

దర్యాప్తు సంఘాన్ని నియమిస్తున్నట్టు రాజ్యసభలో మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18—

జయంతి షిప్పింగ్ కంపెనీపై వచ్చిన కొన్ని ఆరోపణలను గురించి దర్యాప్తు జరపడానికి ఒక కమిటీని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు రవాణా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు రాజ్యసభలో ప్రకటించారు

శ్రీ దయాభాయివఘేలా లేవనెత్తిన సమస్యపై అరగంటసేపు జరిగిన చర్చలో శ్రీ సంజీవరెడ్డి జోక్యం చేసుకొని ఈ కమిటీలో శ్రీ వై. ఎస్. సుబ్బారావు, జయంతి షిప్పింగ్ కంపెనీ డైరెక్టర్ బోర్డులో ప్రభుత్వ ప్రతినిధి, భారత ఆడిటర్ జనరల్ నామినేట్‌చేసే వ్యక్తి వుంటారని తెలియజేశారు.

ఆడిటర్-జనరల్ నామినేట్‌చేసే వ్యక్తి విషయంలో ఇంకా తుది నిర్ణయం జరగలేదని ఆయన అన్నారు.

జయంతి షిప్పింగ్ కంపెనీపైన, దాని చైర్మన్ డాక్టర్ దర్శనేపైన కొన్ని ఆరోపణలు కలవని మంత్రి చెప్పారు.

"అందులో ఏదైన తప్పు వున్నపక్షంలో దాన్ని ఎవరూ కప్పి బుచ్చలేరు" అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా చెప్పారు:

"ఎవరికీ రక్షణ కల్పించాలన్న ఆసక్తి నాకులేదు. అయితే కమిటీనుంచి నివేదిక అందడానికి ముందు ఆయనను (డాక్టర్ దేశ) ను విమర్శించరం నాకు ఇష్టంలేదు"

ఆరుగురు జనసంఘ్ కార్యకర్తల అరెస్ట్

పాటియాలా, మార్చి 18—ఇక్కడికి 18 మైళ్ల దూరంలో ఉన్న రాజపురాలో రక్షణ నిబంధనల క్రింద ఆరుగురు జనసంఘ్ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. వారిలో స్థానిక జనసంఘ్ కార్యదర్శి దివాన్‌చాంద్ కూడ ఉన్నారు.

నిన్న పాటియాలా, రాజపురాలో హిందూ వర్తకులు పాక్షిక హర్తాల్ పాటించారు. పాటియాలా జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి అదుపులోనే ఉంది.

మిజో జిల్లాలో దేమగిరి గస్తీ స్థావరం

భారత సేనల పునర్ఆక్రమణ

షిల్లాంగ్, మార్చి 18— మిజో కొండ జిల్లాలో భారత సేనలు భారత, పాకిస్తాన్ సరిహద్దులపైన ఉన్న దేమగిరి స్థావరాన్ని స్వాధీనం చేసుకొన్నట్టు నేటి రాత్రి అధికార వర్గాలవారు తెలియ జేశారు.

లుంగ్లేకు 37 మైళ్ళు దక్షిణంగా ఉన్న దేమగిరివైపుకు భారత సేనలు కన్న పురోగమించాయి.

దేమగిరి స్థావరాన్ని ఆక్రమించుకొనడంతో మిజో జిల్లాలో గస్తీ ప్రాంతాలన్నిటికైన భారత సేనలు పూర్తి ఆధిపత్యాన్ని సంపాదించాయి. మిజో విద్రోహుల పరిమిత దర్యజులుకూడా దాదాపు ముగిసినట్టు కాగలదు.

వణుకూరులో 550 క్వింటాల్స్ ధాన్యం పట్టివేత

రైసుమిల్లుపై సి. ఐ. డి. అధికారుల దాడిలో

విజయవాడ, మార్చి 18—ఈ నెల 18 వ తేదీన నేరుపటోవన జాతాకారులు వణుకూరులోని శ్రీ జయలక్ష్మి రైసు మిల్లుపైన, ఆ మిల్లుకు చెందిన రహస్య గోదాంలపైన దాడిచేసి ప్రభుత్వానికి ప్రకటించిన 550 క్వింటాల్స్ ధాన్యాన్ని కనుగొన్నారు.

ఈ ధాన్యాన్ని రహస్య గిడ్డంగులలో మిల్లు యజమానులు దాచిపెట్టారు.

మిల్లు మేనేజింగు పార్టనర్ డాక్టర్ దివి లక్ష్మణరావు, మరొక పార్టనర్ మేకా సత్యనారాయణలను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యాల కంట్రోలు ఉత్తర్వు, డి. ఒ. ఐ నిబంధనలక్రింద కేసు రిజిస్టరు చేశారు. కేసుపై కంకిపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ దర్యాప్తు జరుపుతున్నారు.

ప్రత్యేక నేర పరిశోధన శాఖ (విజయవాడ) పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి పూర్ణచంద్రరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఎం సింగరావు తోడ్పాటులో ఈ దాడి జరిపారు.

దేశంలో ఆయుధాల ఉత్పత్తి

ప్రయివేటు రంగానికి పూర్తిగా అప్పగించడోమని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18— మందుగుండు సామగ్రి, ఆయుధాల ఉత్పత్తిని ప్రయివేటు రంగానికి పూర్తిగాఅప్పగించడం ప్రభుత్వం ఉద్దేశం కాదని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ లోకసభలో నిన్న చెప్పారు.

అయితే విదిధాగాలు, కొన్ని పదార్థాలు ప్రయివేటు రంగంలో ఉత్పత్తిచేయడం జరుగుతుందన్నారు. ఆయుధాలు, మందుగుండు సామగ్రికి సంబంధించినంతవరకు పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదని అయనన్నారు.

"నిరాహార దీక్షను విరమించండి"

శ్రీ యజ్ఞదత్ శర్మకు ప్రధాని విజ్ఞప్తి

పంజాబ్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి తోడ్పడవలసిందిగా సందేశం

న్యూఢిల్లీ, మార్చి 18—

నిరాహారదీక్షను విరమించి, పంజాబ్‌లో ప్రస్తుతం నెలకొనివున్న "భీతావహ వాతావరణాన్ని నిర్మూలించడంలో" తోడ్పడవలసిందిగా పంజాబ్ జనసంఘ్ నాయకుడు శ్రీ యజ్ఞదత్ శర్మకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు విజ్ఞప్తి చేశారు.

నేటి సాయంత్రం వంపిన సందేశంలో శ్రీమతి గాంధి ఇలా పేర్కొన్నారు.

"మీ ఆరోగ్యాన్ని గురించి తీవ్రంగా ఆందోళన చెందుతున్నాము. దౌర్జన్య చర్యలను ఖండిస్తూ మీరుచేసిన పత్రికా ప్రకటన ప్రశంసనీయంగావుంది. హింసాత్మకచర్యల పరిణామం పంజాబ్ ప్రజల కష్టాల విషయంలో మానవిచారంలో మీరు పాలుపంచుకొంటున్నందుకు సంతోషంగా వుంది.

"నిరాహార దీక్షను విరమించి, ప్రస్తుతం నెలకొనివున్న భీతావహ, హింసా పూరిత వాతావరణాన్ని పారద్రోలడానికి నిర్మాణాత్మక కృషి చేయవలసిందిగా నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను."

యజ్ఞదత్ శర్మకు ప్రమాదకర స్థితి

అమృతసర్, మార్చి 18— పంజాబ్ శాసనసభ్యుడు వ్యతిరేకంగా ఆమరణ నిరాహారదీక్ష జరుపుతున్న రాష్ట్ర జనసంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ యజ్ఞదత్ శర్మ ఆరోగ్యపరిస్థితి నేడు మరింతగా దిగజారినట్టు వైద్య ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ శర్మకు ఇప్పుడే ప్రాణహాని లేకపోయినా, పరిస్థితి ప్రమాదకరంగానే వున్నదని పేర్కొన్నారు. ఆయన గత రాత్రి నిద్రలేకనే గడిపారు. వణుకు, పొడికగ్గులతో బాధ పడ్డారు. నేడు మరొక పూట ఆకలు తగ్గిపోయాడ.

సుబా నిర్ణయం పట్ల ఫార్వర్డ్ బ్లాక్ కార్యదర్శి హర్షం

విజయవాడ, (సత్యనారాయణ)మార్చి 18— అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. హర్దేకర్ భాషా సూత్రప్రాతిపదికపై పంజాబీ ప్రాంతాలకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన సూచనకు హర్షం వెలిబుచ్చారు.

హిందీ ఇతరరాష్ట్రాలకే జాతీయ భాష కావడం వల్ల, గురుముఖీలిపిలో పంజాబీ రాష్ట్రానికి చెందిన భాష ఆవుతున్నందున హిందూవులు, సిక్కులు ఈ నిర్ణయానికి సంతృప్తి చెందాలని అయన అన్నారు.

పంజాబ్ రాష్ట్రంలో పరిస్థితి

అదుపులోనే కలదని శ్రీ రామ్‌కిషన్ ప్రకటన

లూధియానా, మార్చి 18— రాష్ట్రంలో శాంతిభద్రతల చర్యలను ప్రభుత్వం తన శక్తిశాత్యం అణచివేయగలదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ నేడిక్కడ ప్రకటించారు.

జాతీయభద్రత మండలి సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఢిల్లీ వెడుతూ నేటి ఉదయం ఇక్కడ అగిన సందర్భంలో పత్రికల వారితో మాట్లాడుతూ పంజాబ్‌లో పరిస్థితి అదుపులో వున్నదని, అయితే మామూలు పరిస్థితి నెలకొన్నట్టు చెప్పలేమని అయన అన్నారు.

పానిపట్‌లో శాంతి, భద్రతల పరిస్థితిని గురించి అక్కడ అధికారులతో తాను చర్చించగలనని శ్రీ రామ్‌కిషన్ చెప్పారు.

రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడంలో ప్రజలు సహకరించవలసిందిగా అయన పంజాబ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మృతుల సంఖ్య 14 వరకు పెరుగుతుంది

అంబాలా, మార్చి 18— నిన్న సాయంత్రం జరిగిన పోలీసు కాల్పులలో గాయపడి లూధియానా సివిల్ ఆసుపత్రిలో చేరిన వారిలో ఒకరు నేడు మరణించినందువల్ల నుంచి వ్యక్తిగా దోపిడిలో రాష్ట్రంలో మరణించినవారి సంఖ్య 14 వరకు చేరింది.

ఘనా ప్రభుత్వానికి ఇండియా గుర్తింపు

న్యూఢిల్లీ, మార్చి 18— ఘనా కొత్త ప్రభుత్వాన్ని ఇండియా లాంఛనంగా గుర్తించింది

మద్రాసు రాష్ట్రంలో నెలకొల్పనున్న పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య విద్యాకేంద్రం ఖర్చులో కేంద్రం తన వాటా భరించాలని మద్రాసు ప్రభుత్వం కోరింది.

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కార్యదర్శి పాదిలి వేదాద్రి హత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18— ఖమ్మం జిల్లా అన్నాప్రదం గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు భూస్వామి అయిన శ్రీ పాదిలి వేదాద్రి ఆయన పడకగదిలో గత గురువారం రాత్రి ఎవరో కాల్చి చంపివేసినట్టు నేడిక్కడ అధికార రీత్యా సమాచారం చేరింది.

ఆయన మంచానికి ప్రక్కనేగల కిటికీలో నుంచి గురిచూసి కాల్చి చంపారు. శ్రీ వేదాద్రి భార్యకూడా అదేచోట పేరే మంచంపై వున్నది.

స్థానిక పోలీసుల అభ్యర్థనపై మ్యాజిస్ట్రేట్ సోదాచేయడానికి నిమిత్తం రాష్ట్ర క్రైమ్‌బ్రాంచి వారు పోలీసు కుక్కలను ఆ గ్రామానికి పంపారు.

అయిదు ప్రక్కలగల నాలుగు గ్రామాలపై ఆధిపత్యం విషయంలో చాలాకాలంగా రాజకీయస్పర్థకలదని, ఈహత్యకుఅదేకారణమని పోలీసులు చెబుతున్నారు.

తెలంగాణాలో గత 30 రోజులలో జరిగిన దారుణహత్యలలో ఇది రెండవది.

నల్గొండ జిల్లాలో ఒక భూస్వామి భార్యను, అతని పిల్లలను ఇటీవల గొడ్డలితో నరికి చంపారు.

కల్వకుర్తి తాలూకాకు విద్యుచ్ఛక్తి సరఫరాలో లోపాలు

పంటలకు నష్టం వాటిల్లినట్టు ముఖ్యమంత్రికి రైతుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 18— మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకాకు చెందిన గ్రామం అప్పనపల్లి సుమారు 20 రోజులనుంచి విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా లేకపోవడంవల్ల రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లినట్టు ముఖ్యమంత్రికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారని తెలియవస్తున్నది.

రాష్ట్రీయసమితి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. జయిపాల్‌రెడ్డి నాయకత్వాన ఈ తాలూకా రైతులు కొందరు మొన్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలసుకొని తమ సాకలబాధలను తెలిపే వినతిపత్రాన్ని సమర్పించారు.

పంట నష్టాన్ని, విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేతల వలన రైతులకు కలిగిన ఇతర నష్టాన్ని అంచనావేసి పరిహారం నిర్ణయించాలని ఉన్నత అధికారిని ఒకరిని నియమించాలని కూడా వారు ముఖ్యమంత్రికోరారు.

ముఖ్యమంత్రి తగుచర్యలు గైకొనగలమని హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఆలమూరు గ్రామంలో దేవస్థానం భూముల అన్యాక్రాంతం

నిర్వహణాధికారి తగుచర్యలు తీసుకోగలడని మంత్రి వివరణ.

హైదరాబాద్, మార్చి 18— తిరుపతి తాలూకా ఆలమూరు గ్రామంలో శ్రీ నీరాజాంబ్రాయి, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాలకు సంబంధించి సుమారు 5 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినదని మంత్రి శ్రీ సి. బి. నరసింహారావు శాసనసభలో నిన్న చెప్పారు.

దేవస్థానం భూములను అన్యాక్రాంతం చేసిన వారిపై ఇప్పటికే కేసులు నమోదు అయినట్లు ఆలమూరు గ్రామపంచాయతీ అధ్యక్షుడు ఇచ్చిన ఫిర్యాదులో అన్నట్లు చూస్తున్నారని శ్రీ వాగ్లాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. అవసరమైన చర్యలు తగ్గుతున్నట్లయితే అధికారులకు ఆదేశాలు ఇస్తామని అయన చెప్పారు.

ఏ ఎకరాల భూమి అన్యాక్రాంతం అయ్యిందో అడిగినదని శ్రీ వాగ్లాల గోపాలకృష్ణయ్య పేర్కొనగా, ప్రభుత్వం అనుమతి లేనిదే అమ్మకం జరుగుతుందని అడగదని మంత్రి చెప్పారు.

ఈ వ్యవహారంలో రెవిన్యూలోపాలకు చెందిన ఉన్నతాధికారులకు ప్రమేయం ఉందని శ్రీ వాగ్లాల అన్నారు.

పంజాబ్ లో పెద్దఎత్తున జనసంఘ్ కార్యకర్తల అరెస్టు

దేశరక్షణ నిబంధనల క్రింద శుక్రవారం నాడు 600 మంది నిర్బంధం

అంబాలా, మార్చి 18 —

పంజాబ్ రాష్ట్రం వ్యాప్తంగా నేటి ఉదయం ఆరు వందల మందిని అరెస్టు చేసినట్టు నేటి రాత్రివరకు ఇక్కడ అందిన వార్తలు తెలియజేస్తున్నవి. వీరిలో అధిక సంఖ్యాకులు జనసంఘ్, ఆర్య సమాజ్‌కు చెందినవారు.

ఈ అరెస్టులు భారత రక్షణ నిబంధనల 30వ సెక్షన్ క్రింద జరిగినవి.

వీటితో ప్రస్తుతం జరుగుతున్న పంజాబ్ సుబా వ్యతిరేక ఆందోళనలో అరెస్టు అయిన వారి సంఖ్య 1550కు పెరిగింది.

ఇదివరకే అరెస్టుఅయిన వారిలో "మిలాప్" పత్రిక మేనేజింగ్ ప్రొప్రయిటర్ శ్రీ యశ్ (ఎం. ఎల్. ఎ) మరొక దినపత్రిక "ప్రకాశ్" మేనేజింగ్ ప్రొప్రయిటర్ శ్రీ వీరేంద్ర ప్రభృతులు వున్నారు.

అరెస్టు అయిన జనసంఘ్ నాయకులలో ఎక్కువమంది వివిధ జిల్లా, పంచాయతీ సమితి అధ్యక్షులు, కార్యకర్తలు. జిల్లా సంఘాల కార్యవర్గ సభ్యులలో చాలామంది అజ్ఞాతవాసానికి వెళ్ళినట్లు తెలుస్తున్నది.

ఈక్రింది పట్టణాలలో అరెస్టులు జరిగినవి: జలంధర్, లూధియానా, పటోడ్‌పూర్ భటిండా, అబోహర్, పిక్కల్కా, కర్నాల్, హోషియార్‌పూర్, అంబాలా, గురుదాస్‌పూర్, బాటిలా, పఠాన్‌కోట, పాటియాలా.

అరెస్టు అయిన వారిలో సంఘ విద్రోహులు, మాస్టర్ తారాసింగ్ వర్గానికి చెందిన అకాలీలుకూడా వున్నారు.

ప్రధాని ఇందిరతో కాంగ్రెస్ ఎం.పి.ల చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 18— పంజాబ్‌లో ప్రస్తుత పరిస్థితిని గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో పంజాబ్‌కు చెందిన కాంగ్రెసు ఎం. పి. లు కలసుకొని 45 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

రాష్ట్రంలో శాంతి వాతావరణాన్ని నెలకొల్పవలసిన అవసరతను గురించి వారు శ్రీమతి ఇందిరా గాంధితో చెప్పినట్టు తెలుస్తున్నది

ఈ సమావేశానికి హాజరైన వారిలో పంజాబ్ మంత్రి శ్రీ సర్దార్ సింగ్, ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్, ఉపమంత్రి జ్ఞాని సింగ్, పంజాబ్ మంత్రి శ్రీ రణబీర్ సింగ్‌లు వున్నారు.

త్రిపుర మంత్రి రాజీనామా

అగర్తలా, మార్చి 18— త్రిపుర దేశపమెంటు మంత్రి శ్రీ సుకుమార్ దేబ్ తన పదవికి రాజీనామా సమర్పించినట్టు తెలుస్తున్నది.

సంతోఖ్‌సింగ్ హర్షం

అమృతసర్, మార్చి 18— పంజాబీ సుబాపై పార్లమెంటరీ సబ్-కమిటీ నివేదికపై సంతోఖ్‌సింగ్ వ్యాఖ్యానిస్తూ "అది సముచిత చర్య" అని అన్నారు.

పంజాబీల మనోభావాలను కేంద్రప్రభుత్వం గుర్తించినదని అయన అన్నారు

పార్లమెంట్ సబ్-కమిటీ సభ్యులకు అయన కృతజ్ఞత తెలిపారు.

ప్రతిపక్ష నాయకులతో ముఖ్యమంత్రి సమావేశం

హైదరాబాద్, మార్చి 18— రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకులను కలుసుకొని దర్శకేశ ఒప్పందాలకు సంబంధించిన వాస్తవ విషయాలను గురించి, ఆంధ్ర పేపర్‌మిల్స్ వ్యవహారాలను గురించి వివరించినట్టు తెలుస్తున్నది.

"అంతస్తులు"

1965 లో ఉత్తమ తెలుగు చిత్రం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18— జగపతి పిక్చర్స్ "అంతస్తులు" చిత్రాన్ని 1965 లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎన్నిక చేశారు. రాష్ట్రప్రభుత్వం అవార్డుల పథకం క్రింద ఈ చిత్రానికి గవర్నర్ అవార్డు బంగారు నంది బహూకరించబడుతుంది.

రామకృష్ణ, ఎన్. ఏ. టి. కంబైన్స్‌వారి చిత్రం "శ్రీకృష్ణ పాండవీయం" ద్వితీయ బహుమతి అన్ని పార్టీ పిక్చర్స్ "ఆత్మగౌరవం" తృతీయ బహుమతి ఎన్నిక చేశారు. "శ్రీకృష్ణ పాండవీయం" చిత్రానికి ముఖ్యమంత్రి అవార్డు రజత నంది, "ఆత్మగౌరవం" చిత్రానికి కాంస్య నంది బహూకరిస్తారు.

ఈ మూడు చిత్రాల నిర్మాతలకు, దర్శకులకు నగదు బహుమతి లిస్తారు.

చిత్రాలను ఎన్నిక చేసిన కమిటీలో జస్టిస్ శ్రీ నోలాలరావుపంతులు (చైర్మన్), శ్రీ దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, శ్రీ కె. వి. గోపాలస్వామి (సెక్రటరీలు), శ్రీ వి. వి మాణిక్యాలరావు (మెంబర్-సెక్రటరీ)

అవార్డుల బహూకరణకు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖవారు ఉగాది వండుగనాడు లిబర్టీ గ్రౌండ్స్‌లో ప్రత్యేక సభను ఏర్పాటు చేస్తున్నారు. సభకు గవర్నర్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి అవార్డులను బహూకరిస్తారు.

షోలాపూర్‌లో కార్మికులపై బాష్పవాయు ప్రయోగం

షోలాపూర్, మార్చి18 — గిర్నీకామ్‌గార్ యూనియన్ విజ్ఞప్తిని పురస్కరించుకొనినే దిక్కడ సమ్మెచేస్తున్న ఉద్రేకులైన కర్మాగార్లపీద పోలీసులులాఠీచార్జీ బాష్పవాయువును ప్రయోగించారు.

తమ ఎనిమిది సూత్రాల కోర్కెలను పురస్కరించుకొని గిర్నీకామ్‌గార్ యూనియన్ "షోలాపూర్ బంద్"కు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ప్రస్తుతం సమ్మె జరుగుతున్నది.

ఈ కొద్దిమంది సూత్రాలలో బోనసులు పెంచాలని, కనీస వేతనాలు పెంచడంతో జరిగిన కోతను పునరుద్ధరించాలని, చెల్లించవలసిన వేతనాల బకాయిలను చెల్లించాలని ఉన్నాయి.

హెచ్. ఎస్. సి., టి. ఎస్. ఎల్. సి. పరీక్షలు

నిర్వహణ తేదీల మార్పు

హైదరాబాద్, మార్చి 18— రాష్ట్రప్రభుత్వోద్యోగులు మార్చి 28 వ తేదీన జరిగిన పురుల దినం జరపడానికి నిర్ణయించినందున స్వస్థ్యా హెచ్.ఎస్.సి.పరీక్షలు (తెలంగాణా) హెచ్. ఎస్. సి (మల్టిపర్పస్ తెలంగాణా) టి. ఎస్. ఎల్. సి. పరీక్షల కార్యక్రమాన్ని మార్చుచేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది.

హెచ్. ఎస్. సి. కి చెందిన ఒకటవ, రెండవ ఇంగ్లీషు పేపర్ల పరీక్షలు కార్యక్రమంలో మార్పు సవరించి ఏప్రిల్ 11వ తేదీన నిర్వహిస్తారు.

మార్చి 21 నుంచి ఏప్రిల్ తొమ్మిదివరకు పరీక్షల టైమ్‌టేబిల్‌లో మార్పులేదు.

హెచ్. ఎస్. సి. మల్టిపర్పస్ ఇంగ్లీషు ఒకటవ, రెండవ పేపర్ల పరీక్షలు ఏప్రిల్ 18 వ తేదీన జరుగుతాయి. మార్చి 29 నుంచి ఏప్రిల్ 15 వరకుగల టైమ్‌టేబిల్‌లో

ఆత్యయిక పరిస్థితి కొనసాగే సూచన

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం తెలియజేసిన అభిప్రాయాలపెల్లడికి ముఖ్యమంత్రి నిరాకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

దేశంలో ఆత్యయిక పరిస్థితిని కొనసాగించడమూ లేక రద్దుచేయడమా అన్న అంశంపై కేంద్ర ప్రభుత్వానికి పంపించిన రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను వెల్లడించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో నిరాకరించారు.

కేంద్రానికి తాము పంపిన అభిప్రాయం రహస్యమైనది కనుక దీనిని వెల్లడించజాలనని ముఖ్యమంత్రి పేర్కొని, "అయితే ఉత్తర సరిహద్దులలో ఉద్రిక్తత కొనసాగుతున్న దృష్ట్యా ఆత్యయిక పరిస్థితిని మరికొంతకాలం కొనసాగించడం అవసరం కావచ్చు" అని అన్నారు.

"తాష్కెంటు ఒప్పందం దృష్ట్యా ఆత్యయిక పరిస్థితి ఉపసంహరణ, రక్షణ నిబంధనల ఉపసంహరణ, డిటెన్యూల విడుదల" అన్న అంశంపై ఏడుగురు ప్రతిపక్షసభ్యులు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానంపై ఒక ప్రకటనచేస్తూ ఆయన పై విధంగా అన్నాడు. పౌరుల ప్రాథమిక హక్కులను దోచుకొనడానికి రక్షణ నిబంధనలను విస్తృతంగా వినియోగించడం జరుగుతున్నదని ఈ సభ్యులు తమ తీర్మానంలో ఆరోపించారు.

ముఖ్యమంత్రి తీర్మానంపై మాట్లాడుతూ ఆత్యయిక పరిస్థితిని ఎత్తివేయడం, రక్షణ నిబంధనలను రద్దుచేయడం అన్నవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయాలని అన్నారు. 1962లో విధించబడిన ఆత్యయిక పరిస్థితిని కొనసాగించడమా, ఎత్తివేయడమా అన్న సమస్యపై కేంద్ర ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నట్టు పత్రికలలో వచ్చిన వార్తలను సభ్యుల దృష్టికి తెచ్చారు.

అతివాద కమ్యూనిస్టులను నిర్బంధించవలసిరావడానికి గల కారణాలను ముఖ్యమంత్రి వివరించి, ఏ కారణాలపై ఒక వ్యక్తిని నిర్బంధించడం జరిగిందో ఆ కారణాలు తొలగిపోయినవని, డిటెన్యూలను విడుదలచేయడం వల్ల దేశరక్షణకు, సైనిక కార్యకలాపాల నిర్వహణకు భంగం కలుగదని ప్రభుత్వం సంతృప్తి చెందిన పక్షంలో ఆయాడిటెన్యూలను విడుదల చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అనారోగ్యం, కమ్యూనిస్టుపార్టీకి రాజీనామాలు చేసుకోవడం వంటి వాటిని పురస్కరించుకొని ఇంతవరకు మన రాష్ట్రంలో 26 మందిని విడుదలచేయడం జరిగిందని వీరుకాక మరి 26మంది కేసులను ప్రభుత్వం పరిశీలించి వారివిడుదలకై మార్చి 11వ తేదీన ఉత్తర్వులు చేసిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

డిటెన్యూలను విడుదల చేయవలసిందిగా శ్రీ వావిలాల, శ్రీ డి. సీతారామయ్యగారలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విజయవాడ బృహత్ప్రణాళిక

తయారీకి గడువును పొడిగించాలని అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 19— బృహత్ప్రణాళికను సిద్ధంచేయడానికి ఈ సంవత్సరం డిసెంబర్ ఆఖరువరకు గడువును పొడిగించాలని విజయవాడ మునిసిపాలిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఆ విషయం పరిశీలనలో కలదని మొన్న అసెంబ్లీలో శ్రీ ఎం. లక్ష్మణస్వామి అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ ఎన్. వెంచురామానాయుడు తెలియజేశారు.

దేవాలయాల అర్చకుల సమస్యలు

మంత్రి శ్రీ నరసింహారావుకు మెమొరాండం సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19— దేవాదాయ కమిషనర్‌కు అర్చకులు పంపిన వందల కొలది రాజీ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించే నిమిత్తం ప్రత్యేక అసిస్టెంట్ కమిషనర్‌ను నియమించాలని కోరుతూ అర్చకుల ప్రతినిధివర్గం నిన్న ఇక్కడ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఎన్. నరసింహారావుకు మెమొరాండం సమర్పించింది.

రాష్ట్రంలోని అనేక జీర్ణ దేవాలయాల పునర్నిర్మాణ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ నిమగ్నులై వున్నందున తమ దరఖాస్తులను సాకల్యంగా పరిశీలించే వ్యవధి ఆయనకు లేదని అందుకే స్పెషల్ డిప్యూటీ కమిషనర్‌ను నియమించాలని మెమొరాండంలో కోరారు.

గ్రూపు ఎగ్జిక్యూటివ్ అధికారులను నియమించాలన్న ప్రభుత్వ పథకం క్రింద తగు అర్హతలు గల అర్చకులను ఎగ్జిక్యూటివ్ అధికారులుగా నియమించాలని ఈ ప్రతినిధి వర్గం విజ్ఞప్తి చేసింది.

దేవాలయాలకు అప్పులు లేకుండా, లేదా అర్చకులనుంచి అప్పులను స్వాధీన పరచుకున్న చోట్ల గల అర్చకులందరికి క్రమబద్ధమైన వేతన స్కేల్సు నిర్ణయించాలని ఈ ప్రతినిధి వర్గం కోరింది. ఈ వేతన స్కేల్సు విజయనగరం దేవాలయాలలో అర్చకులకున్న స్కేల్సు వలె నిర్ణయించబడాలన్నారు.

మంత్రి శ్రీ నరసింహారావుతో చర్చించిన అర్చక నాయకులలో శ్రీ డి. రంగనాథాచారి, డాక్టర్ జి. రాఘవాచారి, శ్రీ పి. లక్ష్మణ శర్మలు వున్నారు.

మహేంద్రగెడ్డ వరద నిరోధక పథకం పరిశీలన సంపూర్తి

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సమస్యపై నిర్ణయం జరిగిన తర్వాత మహేంద్రగడ్డ వరదల కంట్రోలు పథకాన్ని చేపట్టే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

శ్రీ, భట్టం శ్రీరామమూర్తి ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి పై విషయాన్ని వెల్లడించారు. ఈ పథకం పరిశీలనపూర్తయినదని. దీనిని అమలుచేయడంవల్ల రోజుకు 110 లక్షల గాలన్ల మంచినీరు లభ్యంకాగలదని 180 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

చంపావతిపై ఆనకట్ట నిర్మాణం

ప్రభుత్వంచే 1085 వేల ఎస్టిమేట్ల మంజూరు

హైదరాబాద్, మార్చి 19— శ్రీకాకుళం జిల్లా, లింగాలవలస సమీపాన చంపావతి నదిపై ఆనకట్ట నిర్మిస్తున్న సందర్భంలో 10,85 0 0 రూపాయల ఖర్చుతో కూడిన పనుల ఎస్టిమేట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.

గోదావరిలో పూడికలు నిర్మూలించే సమస్య

డ్రెడ్జర్లను ఉపయోగించాలని ధవళేశ్వరం ఇంజనీర్‌ను కోరినట్టు అసెంబ్లీలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

గోదావరి నదీ గర్భంలో పూడికలు తీయడానికి డ్రెడ్జర్లను ఉపయోగించవలసిందిగా ధవళేశ్వరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను కోరినట్టు తెలియవచ్చింది.

ఈ విషయాన్ని నేడు అసెంబ్లీలో శ్రీ ఎ. సర్వేశ్వరరావు, శ్రీ వంకా సత్యనారాయణ ప్రతిపాదించిన కాల్‌అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా ఇరిగేషన్‌మంత్రి తరపున విద్యామంత్రి శ్రీ బలరామరెడ్డి తెలియజేశారు.

నెల్లూరు కంపెనీలో రిట్రెంచ్‌మెంట్ సమస్య

శ్రీ ఎన్. వేమయ్య ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సమాధానమిస్తూ, నెల్లూరు జిల్లాలోని కృష్ణా మైనింగ్ కంపెనీలోని 300మంది గనికార్మికులను తగ్గించి వేశారని, కేంద్ర కార్మికమంత్రిత్వశాఖ ఈ విషయాన్ని పరిశీలిస్తున్నదని తెలిపారు.

శ్రీ విల్లిలమ్మరి వెంకటేశ్వర్లు ప్రతిపాదించిన మరొక కాల్ అటెన్షన్ తీర్మానానికి మంత్రి బదులు చెబుతూ పర్యారాయఆటోస్పైన్ మిల్లు వర్కర్స్ యూనియన్ వారి పదకొండుమంది కార్మికులను మేనేజిమెంటువారు రిట్రెంచ్ చేసినట్టు ఆరోపించారని, ఈ విషయాన్ని రీజియనల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పరిశీలిస్తున్నారని, ఆయన నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు.

తాడేపల్లిగూడెం నీటి సప్లయి పథకం

శ్రీ ఎన్. మోహన్‌రావు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి శ్రీ ఎన్. వెంచురామానాయుడు సమాధానమిస్తూ, తాడేపల్లిగూడెం నీటిసప్లయి పథకం సమగ్రమైన ప్లానులను, ఎస్టిమేట్లను సిద్ధం చేస్తున్నట్టు తెలియజేశారు.

డ్రెయినేజ్ స్కీమును ప్రస్తుతం జరపవలసిందిగా ఉత్తరువు చేసినట్టు కూడా ఆయన తెలిపారు.

నాన్-డెల్టాలో శిస్తు రెమిషన్‌లు

ప్రభుత్వం ఉత్తరువు

హైదరాబాద్, మార్చి 19— నాన్-డెల్టా ప్రాంతాలలో కొంత మేరసాగుకోసి, మిగిలినది పీడుగా విడిచిపెట్టిన మాగాణి భూముల విషయంలో రెమిషన్ నిబంధనలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూశాఖ ఉత్తరువు పంపింది.

ఈ ఉత్తరువు ప్రకారం పీడుగా విడిచిపెట్టిన భూమికి రెమిషన్‌ను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. రైతుల నిర్లక్ష్యంవల్ల కాక ఇతర కారణాలవల్ల భూమివిసాగుచేయనప్పుడు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది.

రైతు అశ్రద్ధవల్లకాక నీటి సరఫరాలేని కారణంగా ఒకే సర్వేభూమిలో కొంతభాగాన్ని సాగుచేసి, మిగిలినది పీడుగా వదిలినప్పుడు ఆ రైతుకు రెమిషన్ సౌకర్యం లభిస్తుంది.

శ్రీ ఎన్. ఆర్. వి. వి. కృష్ణంరాజు బహదూర్ (ఎం. ఎల్. సీ.) చేసిన విజ్ఞప్తిపై ప్రభుత్వం ఈ ఉత్తరువును జారీ చేసింది.

ధరవరలు

విజయవాడ, మార్చి 19—

బియ్యం ధరలు

సంబర్లు (కిలిది) 100 కిగ్రా	76.32
అక్కుల్లు	63.45

ధాన్యం ధరలు

అక్కుల్లు 75 కిగ్రా	29.28
కంబర్లు (కిలిది)	35.27

అపరాలు

కందులు కొత్తవి 100 కిగ్రా	74 50
మినుములు కొత్తవి	75.10
పెసలు కొత్తవి	87.00
పెసలు పాతవి	86 00
శనగలు	122 22
వేరుశనగకాయ	126.08
వేరుశనగమానె	368.90
వేరుశెనగపప్పు	131.25

బియ్యం మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	351.00
,, 10 గ్రాములు	3.55

గంగన్నగూడెంలో వంద గొట్టపు బావులు

ఏలూరు సహకార భూమితనఖా బ్యాంకిచే ఋణాల మంజూరు

ఏలూరు, మార్చి 19— బావుల త్రవ్వకం గొట్టం బావులు, ఆయిల్ ఇంజన్లు, మోటార్లు, ట్రాక్టర్లు, వంపునెట్ల కొనుగోలు మున్నగు వ్యవసాయాభివృద్ధి పనులకు హైదరాబాద్‌లోని రాష్ట్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకి ఋణాలను మంజూరు చేస్తున్నది.

రాష్ట్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకికి చెందిన ఇరువురు అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఇటీవల ఏలూరులోని సహకార భూమి తనఖా బ్యాంకిని సందర్శించారు. తర్వాత ఆ బ్యాంకి ఏలూరు తాలూకా గంగన్నగూడెం గ్రామానికి మంజూరుచేసిన ఋణాల వినియోగాన్ని పరిశీలించారు. శ్రీయుతులు బి. రాజమోహనరావు, ముదికొండ సత్యనారాయణ, ఇ. సుబ్బారావు, బి. లక్ష్మణదాసుల పొలాలను వీరు పరిశీలించారు. ఆ పొలాలలో బ్యాంకి ఇచ్చిన ఋణాల సహాయంతో ఏర్పాటు చేసిన గొట్టం బావులు సక్రమంగా పనిచేస్తున్నందుకు వీరు సంతృప్తి ప్రకటించారు.

ఆ ప్రాంతంలో వంద గొట్టపు బావుల త్రవ్వకానికి ఏలూరు సహకార భూమి తనఖా బ్యాంకి ఋణాలను మంజూరు చేసినది.

ఆ గొట్టపు బావులకు సత్వరమే విద్యుత్ సరఫరా జరిగేట్లు తగిన చర్యలు తీసికొనవ సిందిగా రైతులు పొలాల పరిశీలనకు వచ్చిన బ్యాంకి అసిస్టెంట్ డెవలప్ మెంట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై రాయబారం వచ్చిన రైతుల బృందంలో శ్రీయుతులు ఎన్. సుబ్రహ్మణ్యాచారి, ఎమ్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జె. ఎస్. శాస్త్రి, ఎమ్. శ్రీరామమూర్తి, సి. హెచ్. ఎ. పి. సూరి, ఎ. సి. చారి, కె. కృష్ణమోహన్, జె. కృష్ణంరాజు ప్రభృతులు వున్నారు.

ఇరవైలక్షలు ఖర్చుకాగల హోస్పేట నీటి సరఫరా పథకానికి మార్చి 20వ తేదీన మైసూరు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ప్రారంభోత్సవం చేస్తారు.

రాజమండ్రిలో రోడ్ల నిర్వహణకు 1.70 లక్షలు

1966-67 బడ్జెట్‌లో కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, మార్చి 19—

రాజమండ్రి మునిసిపాలిటీ 1966-67 సంవత్సర బడ్జెట్ ఎస్టిమేట్‌లో రోడ్ల నిర్వహణకు రు 1.70 లక్షలను మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు మంజూరు చేశారు.

రాజమండ్రి మునిసిపాలిటీ మునిసిపల్ కౌన్సిల్ అధికారంలో లేకపోవడం మునిసిపల్ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎన్. నరసింహారావు మునిసిపల్ బడ్జెట్‌ను రూపొందించి మంజూరుచేసి ప్రభుత్వానుమతికి పంపారు.

1966-67 బడ్జెటు ఎస్టిమేట్ సారాంశం ఎక్కౌంటు క్రింద ప్రారంభ నిల్వ రు. 22,53,770/- లియితే అన్ని పద్దులలో కలిపి ప్రారంభ నిల్వ రు. 49,650/- లుగా అంచనా వేశారు.

1966-67 సంవత్సరంలో మొత్తం వసూళ్ళు రు 41,75,631/- అయితే ఖర్చు రు. 57,26,985/-లుగా అంచనాలవల్ల తెలుస్తున్నది.

నూతన సంవత్సర బడ్జెట్‌లో కమ్యూనికేషన్లకు రు 4,96,900 లను కేటాయించారు. రోడ్లను నిర్వహణకు మరి రు 1.70 లక్షలను కేటాయించారు. ఈ కేటాయింపులో గోదావరికట్టను పెటల్పుచేయడానికి మంజూరుచేసిన రు 2 23,000 లు మొత్తాన్నికూడా చేర్చారు.

ఎలిమెంటరీ నిర్బంధకాకుండా విద్యానిర్బంధనకు 2 38 000 లను మంజూరు చేశారు. దీనిలో డి.ఎం.హెచ్ స్కూలుకు అదనంగా భవనాలను నిర్మించడానికి కేటాయించిన రు 1 52 లక్షల మొత్తాన్నికూడా చేర్చారు. వైద్యసహాయానికి అరువేల రూపాయలు, ప్రివెంటివ్ మెడిసిన్ పద్దుకు రు 40,100 లను కేటాయించారు. పట్టణ సరిహద్దులలో దోబీఘాటాను నిర్మించడానికి రు 20,500/- లను అప్పు పెట్టారు. పట్టణంలో మార్కెట్టు నిర్మించడానికి రు. 3 41,000/-లను కూడా నూతన బడ్జెట్‌లో మంజూరుచేశారు. పారుకుల నిర్మాణానికి రు 11 000/-, కడేరా నిర్మాణానికి రు. 2.00/- లను కేటాయించారు.

పట్టణ నీటి సరఫరా పథకం మొదటిది. నిర్మాణం అయిదు సంవత్సరాలలో పూర్తి అవుతుంది. రు 20.47 లక్షలు వ్యయమవుతుంది. ఈ పథకానికి ప్రభుత్వం నాలుగు లక్షలను అప్పుచేయాలని నిర్ణయించారు. ముంగుళాల్లల నిర్మాణానికి రు 51 200/- కేటాయించారు.

జలాలపురంలో అగ్నిప్రమాదం

నాలుగు పశువుల మరణం

పెదకూరపాడు, మార్చి 19— ఇక్కడకు మూడు మైళ్ళ దూరంలో వున్న జలాలపురంలో 10 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించగా రెండు ఇళ్ళు పూర్తగా, పదిగ్రాసం పగ్గయాయి. నాలుగు పశువులు మరణించాయి. వీటి ఖరీదు సుమారు నాలుగు వేల వరకు వుండవచ్చునని భావిస్తున్నారు.

పండుగల సమయంలో నాజూకైన పాదరక్షలు



PHONE No. 1131

క్రాంకుషాఫ్టు గ్రైండింగు; సిలిండరు హోన్డు; సర్వెస్ గ్రైండింగు పనులకు, మా పరిశ్రమకు లోన్డ్రీ. వుత్సాహ పరచుచున్న మోటారు ఓనర్లకు; మెకానికులకు; మాయొక్క అభివందనములు.

IMPORTED FROM WEST GERMANY 'MATRA' MAKE.

ఇట్లు శ్రీ దుర్గా ఫౌండరీ, లాలాపేట-గుంటూరు.

ఆకాశవాణి

సోమవారం, మార్చి 21

[శక 1887 ఫాల్గుణ 30]

విజయవాడ

(357.1 మీ 840 కిలో సై)

ఉ॥ 6.30 వందేమాతరం, సుప్రభాతం, 7.00 తెలుగులో వార్తలు, 7.45 ఎస్. సూర్యనారాయణమూర్తి: క్లారినెట్, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 ఎస్. సూర్యనారాయణమూర్తి: క్లారినెట్, సా॥ 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 8.00 విశ్వవిద్యాలయాలకు, 8.40 చిత్ర తరంగిణి - ఫిల్మ్ సంగీతం, 9.30 "సింహగిరి"-నాటిక.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6.30 వందేమాతరం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 లలితసంగీతం, 7.30 పి. వరలక్ష్మి, 8.30 అబ్దుల్ హలీం జాఫర్ ఖాన్: సితార్, నందకుమార్: తబ్లా, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 ఉస్తాద్ విలాయత్‌ఖాన్: సితార్, 2.20 సితార్, వయొలిన్, సా॥ 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.30 విశాఖతరంగిణి-రూపకం, 8.00 విశ్వవిద్యాలయాలకు, 9.30 "సింహగిరి"-నాటిక.

హైదరాబాద్ - బి

39.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 పి. వరలక్ష్మి, 2.01 వి. ఎస్. లక్ష్మీనారాయణన్, సా॥ 7.00 తెలుగులో వార్తలు, 7.45 వాద్యగోష్ఠి, 8.30 ఫిల్మ్ సంగీతం.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 7.00 వాద్యసంగీతం, 7.30 సంగీతామృతం, 8.15 సీతామణి శ్రీనివాసన్, 9.30 చిత్రగానం, 10.00 వి. ఎస్. శ్యామారావు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 12.30 మీనాక్షి రామకృష్ణన్, సా॥ 5.30 డి. వి. వాసుదేవన్, 6.20 సంగీతమంజరి, 7.00 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలో సై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళగానం, 7.00 తెలుగులో వార్తలు, మ॥ 1.00 పాశ్చాత్యసంగీతం, సా॥ 6.20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 6.40 డి. వి. వాసుదేవన్, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చిత్రగానం, 7.30 గీతమాలిక, 9.30 "సింహగిరి"-నాటిక.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-2.
Editor: Narla Venkateswara Rao.